8730

శ్రీరస్తు.

శ్రీమన్మహామండలేశ్వర, మహీమండలరాయ, మన్నెసుల్తాన్

శ్రీ పూసపాటి తమ్మ భూపాల ప్రణీతంబగు

శ్రీకృష్ణవిజయము.

ఇది

శ్రీ విజయనగర సింహాసనస్థులగు హిజ్. హైనెస్. ది మహారాజా

శ్రీ పూసపాటి మీర్జా ఆనందగజపతిరాజు పాద్షా కళింగ, మన్నెసుల్తాన్

జి. సి. ఐ. ఇ. మహారాజులుంగారి అనుజ్ఞనుపొందిన

గురుజాడ - శ్రీరామమూర్తి వలన

తన్మహారాజ వంశసంభవ ప్రసిద్ధరాజ చారిత్రాంశాదికములతో

ప్రచురింపంబడినది.

MADRAS:

PRINTED AT THE SCOTTISH PRESS, BY GRAVES COOKSON AND CO.

1893.

శ్రీగురవేనమః.

శ్రీకృష్ణవిజయ గ్రంథోపోద్ఘాతము.

శ్రీకృష్ణవిజయమను నీ గ్రంథము శ్రీపూసపాటి తమ్మభూపకృతమగు నొక ప్రబంధము. ఇందు పూసపాటి వారని ఆంధ్రదేశమునఁ బ్రసిద్ధిం జెందిన శ్రీవిజయనగర మహారాజావారి వంశావళి వివరింపఁబడినట్లు విశాఖపట్టణపు జిల్లా మ్యాన్యూయలు గ్రంథములో (Mr. Carmichael) కార్మైకిల్ దొరవారివలనఁ జిరకాలము క్రిందట వివరింపఁబడియున్నది. తెనుగు దేశములోని ప్రసిద్ధములగు రాజవంశములంగూర్చిన చరిత్రములు వ్రాయుటకుగా నేను యత్నించుచుంటిని గావున ఆ విషయమునకుఁ గాను ప్రాచీనములగునట్టి శాసనములును, ప్రబంధములు, నింక నితరములగు వ్రాతమూలములను సంపాదించుచు నుత్తర సర్కారులను నామముతో నొప్పు తెనుగు దేశభాగములోని ప్రధాన ఖండములో నాంగ్లేయులు దక్షిణమునకు వచ్చి స్థిరపడునాటికే మిక్కిలి ప్రసిద్ధినొంది నేటివరకు నట్టి గౌరవము ననుస్యూతముగఁ గాపాడుకొనుచున్నట్టియు నాంధ్రదేశములోని క్షత్రియశాఖ వారిలోని చతుర్గోత్రవంశ దీపములగునట్టి పూసపాటివారి వంశవిస్తారముం గూర్చిన గ్రంథము లెవ్వికలవని విచారించుచోఁ బై నాయా చరిత్రకారునివలన వక్కాణింపఁబడిన శ్రీకృష్ణవిజయమను గ్రంథమున్నట్లుగఁ దెలియంబడినది. పిమ్మట నట్టి గ్రంథము లభియించుట యెట్లు గల్గునని యూహించి యథాప్రకారమా సంవత్సరము చెన్నపట్టణములో నుండెడు నముద్రిత ప్రాగ్దేశ ప్రాచీన పుస్తక భండార (Oriental Mannsript Library) గ్రంథపఙ్క్తుల నార్థము చెన్నపట్టణమునకుం బోయి యచ్చో నీ గ్రంథ సంపాదనకుఁ గాను కొన్ని దినములు శోధించితిని. అట్లు చేసినను లభ్యముగాకుండుటకు విచారించుచుండ నంతలో శ్రీవిజయనగర భద్ర సింహాసనస్థులగు శ్రీయానంద గజపతి మహారాజావారు నూ చెన్నపట్టణమునకు వచ్చియుండిరను వర్తమానంబు తెలియవచ్చెను. అట్టి సందర్భము వారసిపై విషయము నా చరిత్ర ప్రకటనలో సహాయభూతులై యుండిన నా మిత్రులగు నెలుంగింప వారు నన్ను పై మహారాజా సమీపమునకుం దోడ్కొనిపోయి నేనావరలోఁ జారిత్ర విషయమై చేయుచున్న యుద్యమము శ్రీవారితో విన్నవింప వారును ఆంధ్రభాషాభివృద్ధి విషయములగు సర్వప్రయత్నములలో సహాయులగుట కావలసి బద్ధకంకణులై యుండిరిగావున నా దేశచారిత్రోద్యమ్మునకుగూడ నింతయుఁ గటాక్షంబునఁ దిలకించి తత్సాధనీభూతములగు గ్రంథములను, శాసనములను, యింక నితరములైన వ్రాతమూలములను,తమ సంస్థానములోనుండు వానిఁ దెప్పించి దయచేయించెదమనియు తాము విజయనగరమునకు తిరుగవచ్చేసిన యనంతరమప్పటికి నన్ను రమ్మనియును సెలవొసంగిరి. అందుకు నేను మహాభాగ్యమని అప్పటికి సెలవు గైకొని స్వదేశంబునకుఁ బోయి మరికొన్ని దినంబులకు శ్రీవారి యాజ్ఞానుసారముగ విజయనగరమునకుం బోయి యుంటిని. అప్పుడు శ్రీమహారాజావారు తమ సంస్థానములోని మంత్రి,పురోహిత, సామంత, బంధువర్గములతో మదీయాశయంబు వ్యక్తీకరించి దేశచారిత్రమునకుంగల సామగ్రి నన్వేషించి తెండని యాజ్ఞ నొసంగిరి. అప్పుడువారలు మహారాజాజ్ఞానుసారముగ రాజమందిరస్థములగు పుస్తక భాండారములను, రాజకీయశాసన శాలానిక్షిప్త లిఖితపత్రముల నన్వేషించివచ్చి శ్రీవారివంశ విస్తారముం దెల్పు నీ క్రింది సాధనములు వారికి సమర్పించిరి. అట్టి వానిలో నియుప యుక్తాంశములు గైకొనదగునని శ్రీమహారాజావా

దు వ్రాసిన నాటకముగ వ్రాయుచేసియుండిరి. కావున వానిలోని విశేషములను ముందు వక్కాణించి అందలి ప్రధాన గ్రంథ మగు శ్రీకృష్ణవిజయము నిపుడు ముద్రింపించి ప్రకటించుచున్నాడను. అవియెవ్వియనగా :—

1. శ్రీకృష్ణవిజయము.

2. ఉషాభ్యుదయము.

3. విష్ణుభక్తిసుధాకరము.

4. శ్రీమహారాజావారి పెద్దతాతగారు శ్రీనారాయణ గజపతి మహారాజావారి పేరట సుదయపురపు శ్రీమహారాజావారు A. D. 1836 - 1840 సంవత్సరములలో వ్రాయించిన లేఖికలు కొన్నియును, వంశావళియును.

5. వాసవదత్తా పరిణయము.

6. మహారాజవంశములో ప్రసిద్ధులుగా నుండిన కొందఱు మహారాజుల జన్మపత్రికలును వారివలన నీయబడిన కొన్ని పట్టాలును.

7. సంస్థానములో స్థాపకార్థ ముంచబడిన మఱికొన్ని వ్రాతమూలములును.

8. పారసీక భాషలో నీ వంశస్థులంగూర్చి వ్రాయంబడిన కొన్ని గాథలును.

ఇట్లుగా పైని పటాహరింపబడిన గ్రంథములలో నొక్కొక్కదానింగుఱించిన విషయమిట్లు వ్రాయుచేసియుండును. అందు మొదటిగ్రంథమగు శ్రీకృష్ణవిజయమనునది క్రీస్తుశకము 1640 వ సంవత్సర సమీపకాలములో తిమ్మభూపాలుచను గ్రంథకర్తవలన రచింపబడినదని అనుటయు, దాని పీఠికలో నిట్లు ఉదాహరింపబడెననియు పైకి శాశితమువలనం గన్పించు. ఇది సంస్థానమునకు స్థాపకస్థానముగా నుంచబడిన యొక శాశితము. అయితే ప్రస్తుతపు కాళపత్ర గ్రంథములో నా శాశితములో చెప్పబడిన యూపోద్ఘాతము కనుగాని దాని చరమ భాగంబున నా గ్రంథము రచియింపబడిన కాలముగాన్పింపదయ్యెను. ఇపుడు మనము పరిశీలించుచున్న కాళపత్ర గ్రంథ ప్రతికంటెను ప్రాచీనమైన ప్రతి యొక్కటి సంస్థానములో నుండినట్లు తెలుపంబడియున్నది. కాని ఆ ప్రతి ప్రస్తుతములో లభించలేదు. ఏ ప్రతింజూచియోగాని కాప్టేన్ బోర తన్న[illegible] రచనా కాలము క్రీ. శ. 1640 సమీపకాలమని చెప్పియుండెను. కాని అది పైనుదహరించిన పత్రికకే కాక గ్రంథకర్త రాజ్యకాలముం దెల్పు హేతుభూతములను మఱికొన్నిటికిం గూడ వ్యతిరేకించియుండుంగావున నీ గ్రంథోత్పత్తి క్రీ. శ. 1640 యని నిర్ణయించుటనే యుక్తమని యూహించుచున్నాడను.

ఇక రెండవ గ్రంథమగు నుషాభ్యుదయమును, మూడవదియగు విష్ణుభక్తిసుధాకరమును కృష్ణవిజయము రచియించిన తిమ్మభూపునకు నొకటి రెండు పురుషాంతరములైన పిమ్మట తిమ్మభూపాలుని వంశ్యులగు పూసపాటివారి వలననే క్రమముగ రచియింపంబడినవి. వానిలోని కథ యింగ్లీషువారిని మన ఆంధ్రదేశమున స్థిరపరచిన శ్రీఆనంద గజపతి మహారాజా వృత్తాంతము [illegible]నున్నది.

నాల్గవ [illegible]గు నుత్తరములును, వంశవృక్షములును. ఇవి శ్రీనారాయణ గజపతి మహారాజావారి పుత్రులగు శ్రీవిజయరామ గజపతిమహారాజా K. C. S. I. వారికి వివాహముచేయు నవసరములో కామెవ్వరితో సంబంధ బాంధవ్యము

లు చేయవచ్చునని ఈ [illegible] పురాణావాది [illegible] గా వారు [illegible] శంకాస్పదము [illegible] వారు [illegible] ము [illegible] [illegible] పుత్రుడను [illegible] [illegible] వారి [illegible] [illegible] తమ [illegible] [illegible] [illegible] వచ్చునని చెప్పిన యుక్తులు. [illegible] నుండి [illegible] యున్నవి. [illegible] [illegible] మూలములోని [illegible] [illegible] చేసియున్నవి.

5. నా [illegible] [illegible] వచ్చిన [illegible]. ఇందు నా వ్రాసిన వంశావళి [illegible]. ఆ వంశావళిలో తమ పూర్వులలో [illegible] [illegible] నుండి వచ్చియున్న [illegible] [illegible] వ్రాసియున్నది.

6. [illegible] చాలియుండును.

7. [illegible]

8. [illegible] మును [illegible].

[illegible] గ్రంథము [illegible] గ్రంథముగ [illegible] [illegible] గ్రంథములలోని [illegible] ప్రత్యేకము ప్రకటించెదను. మిగిలిన [illegible] [illegible].

[illegible]
[illegible] శాస్త్రి కుమారుడు,
గురుజాడ శ్రీరామమూర్తి.

చెన్నపట్టణము.
శ్రీ॥ శ॥ 18[illegible] వ సం॥ శా॥ శ॥ 1814.

Memorandum No. I.

పూసపాటివారి వంశస్థులవలన (శ్రీ కృష్ణవిజయాది గ్రంథములలో వివరింపఁబడిన విధమునఁ) జేయంబడిన విశేష కార్యములు, వారు పొందిన బిరుదులు మొదలగువానిని సంగ్రహముగాఁ దెల్పు పట్టిక.

౧. మాధవవర్మ.—ఇతడు బెజవాడలో కనకదుర్గంగూర్చి తపంబుచేసి కనకవర్షము గురియించెను. ఇది శా॥ శ॥ ౫౧౪-౫౮ సమయమున. ఇతనికొఱకు దుర్గా మహాదేవి యెనిమిదివేలు (౮౦౦౦) గజములును, పదిలక్షల (౧౦,౦౦,౦౦౦) గుఱ్ఱంబులును లెక్కింప శక్యముగాని రథములును, కాల్బలమును నొక గుహలోనుండి పుట్టించియిచ్చె. అట్టి బలములను దోడ్కొని మాధవవర్మ యుద్ధభూమికిం బోయి తన పూర్వ వైరులనందఱ జయించి తిరిగి యేకాతపత్రముగ ధరణికోటలో రాజ్యమునేలెను. ఇతనినాడు బెజవాడ ముఖ్యపట్టణమాయెను. ఇతడు నిడుదవోలు అను గోదావరి పశ్చిమతీర స్థలంబున నొక గొప్పకోట కట్టెను. ఉషాభ్యుదయమను గ్రంథములో బెజవాడయను పట్టణము నీ మాధవవర్మవలననే కట్టబడినట్లున్నది.

౨. చిక్కభీముడు.—మాధవవర్మ యనంతరము చిక్కభీముడను నతడు ప్రసిద్ధుడు - ఇతనికి బంధులు చిక్కభీముడని ముద్దుగాఁ బిల్చుటచేత చిక్కభీముడనియు, నితనితల్లి మైలమాంబ యగుటచేత మైలమభీముడనియు, అనేక ఖండనములలో ప్రధానుఁడై యుండుటంబట్టి ఖండనభీముడనియు, ఏరువ అను దుర్గము నేలుటంబట్టి యేరువభీముడనియు నాల్గు నామములుగల్గెను. పిడుగునడుకుటచేత నితనికి బిడుగుభీముడను మరియొకనామము కల్గెను ఇతడు భల్లాణుడను రాజును జయించి తిరుగ నతడు తనపై యుద్ధమునకు వచ్చినాండనను కారణమున తన శరీరము తానే మూడు తునకలుగా ఛేదించుకొనియెను. దానంజేసి యితనికి నితనివంశస్థులకుఁ బరిచ్ఛేదులను పౌరుష నామంబుగల్గెను ఇతని కాలముం దెల్పు శాసనము నమరావతీపట్టణములో నున్నట్లు "Elliot Marbles" అను గ్రంథములో వ్రాయబడినది. అది శా॥శ॥ (925 A. D. 1001). గల కాలమైయున్నది. ఇతడు పిడుగునువదిలిన కత్తిని వేములవాడ భీమకవి ఇప్పించెను. ఆకత్తి నేటివరకును పూసపాటివారి సంస్థానములో నుంచియుండిరి.

౩. పై భీమరాజవంశమున కొందఱు పురుషులుకాగా నపులరాజను నొక ప్రభుడుద్భవించెను. ఇతడు పూసపాడను పట్టణమును సంరక్షించుటంబట్టి ఇతనికి ననంతర మితని వంశమువారికిని పూసపాటివారను గృహనామము పౌరుష నామముగ వచ్చెను.

౪. రాచమహీపాలుడనునతడు చాళుక్య వీరరాజ్యస్థాపనాచార్య బిరుదందినవాడు. ప్రౌఢదేవరాయనివలన స్థానమునంది రాజ్యపట్టముఁ బొందెను. దామెరవంశ ప్రభుఁడగు తిమ్మనాయని నతనింజయించి అతనివలన యశస్సుఁ గైకొనియెను. మ్లేచ్ఛరాజులంజయించి విశేష దుర్గముల నాక్రమించెను ఇతనికి మన్నెసుల్తాన్, మాళవాధిపతిశిరఃశూలుఁడు, పరోపకారబాంధవుడు అను బిరుదులుగలవు. ఇతని కాలము శా॥ శ॥ (౧౩౬౮ మొదలు ౧౪౪౫), A. D. 1446 or 1523

౫. రాచభూపాలుని కొడుకులలోనఁ దిప్పరాజను నతఁడును మన్నెసుల్తాన్ బిరుదుఁ బడసెను.

౬. రాచభూపాలుని రెండవకొడుకు తిమ్మిరాజు.—ఇతఁడు సందపురివద్ద శత్రుసేనలఁ గొట్టి జయపటహరవముల సంపాదించెను గజసేనలఁగొట్టుటచేత గజపతిబిరుదు కలిగినట్లు ఉషాభ్యుదయములో నున్నది. సంబెట్లు మొదలగు కటకము రాజవంశస్థులలోనివారవుటచేత వారిని జయించి యీ బిరుదు సంపాదించెనని చెప్పిన కృష్ణవిజయములోని వృత్తాంతమె యంగీకరించతగినది. ఈ తమ్మిరాజు అనేకసేనలం గూర్చుకొనిపోయి బెల్లముకొండను సాధించెను. ఇంకొకసారి శ్రీరంగరాజు కొండకు ఎగ్గులువట్టి ఆ కొండను పట్టుకొనియెను. ఓడపల్లియను స్థలములో జరిగిన యుద్ధములో శత్రుసేనలు కటకానికి చల్లై పారునట్లుగా నొనరించె. ఆ పట్టణమును వశపర్చుకొనియె. త్రిభువనీరాయ బిరుదుగల రాచసింగనృపునితో నుఱ్ఱు అను పట్టణమువద్ద యుద్ధముచేసి అతనిం జయించె. ఈ విషయమగు వృత్తాంత విశేషములు రాఘవారెడ్డి యను కవి వ్రాసిన ప్రద్యుమ్నపరిణయమను గ్రంథమునఁ జూడదగును. ఆ గ్రంథములో నీ తమ్మిరాజునే ఉదయపురిప్రభువుల కూఁడివచ్చిన పూసపాటి మాధవవర్మయని పిల్చెను. ఈ తమ్మిరాజునకు మాధవవర్మయను నామాంకరముండిన నుండవచ్చును. ఈ తమ్మిరాజు తనతో యుద్ధముచేసిన బాహాదిఖానుడు తుది నోడిపోయి శరణువేడగా నతని రక్షించెననియున్నది. బాహాదిఖానుఁ డెవ్వఁడో యింకను తెలియరాలేదు.

౭. తమ్మిరాజు పుత్రుడు రాచిరాజు.—ఇతఁడు నవభారతమను గ్రంథమును కృతినందెను. ఇతఁడు కృష్ణానదీతీరమందున్న కేతవరమను పట్టణమునేలుకొని దానిని తనకు రాజధానిగాఁ జేసుకొనియెను ఇదియును కృష్ణానదీతీరమున నున్నది. కేతవరము వదిలి మఱియొకపట్టణ మీపూసపాటివారికీ సమయములోనే రాజధాని అయినట్లు గానిపించును. దీనిని పెద్దవారు వీరమల్లపురి రాజు మొదలగువారు చేసియుండెను. ఇతఁడు వీరప్రతాపరుద్రుని కాలీనుడు. కావున శా॥ శ॥ ౧౪౪౯ మొదలు ౧౫౨౬ గల కాలమువాఁడై యుండును. (A. D. 1527 to 1604.)

౮. రాచిరాజు కుమారుడు కృష్ణరాయలను నతఁడును మిక్కిలి ప్రసిద్ధుఁడైయున్నట్లు కానుపించును. ఇతనిని గూర్చి చరిత్రమునకు వలసిన పనులెవ్వియు జరిగియుండలేదుగాని బ్రాహ్మణుల కనేక అగ్రహారములు చేసెనని మాత్రము చెప్పఁబడియెను. ఇతడు కటకేశ్వరుడగు ముకుంద గజపతివలన గౌరవింపబడిన సోమనాథ విద్యాధరుని తమ్ముఁడగు లింగయ్యనాయకుఁ నతని కూతుం బరిణయమయ్యెను.

౯. కృష్ణమరాజు కుమారులలో గోపాలరాజు మనమడు కృష్ణవిజయ గ్రంథమును రచియించిన తమ్మిరాజు.—ఇతడును అన్నమరాజు అను నితని నవలియన్నయును రాజ్యముచేసినట్లుగా కానుపించును. ఇందు అన్నమరాజును చక్రవర్తియని కృష్ణవిజయ గ్రంథకర్తయును ఉషాభ్యుదయ గ్రంథకారుడునుగూడ వ్రాసియుండిరి, కావున నీతఁడే ప్రధాన శాఖలోనివాడుగాఁ గానిపించును. మాకీఖత్తులలో పూసపాటి శీతారామచంద్రులనునతడు తమ్మిరాజును పెంచుకొనినట్లుగాను అందుచేతను ఆ శీతారామచంద్రుని వృత్తాంతము కటకమువారి పిల్లను వివాహముచేసుకొనిన బసవరాజు చారిత్రములోఁ గానుపించుటచేతను తూర్పున కళింగదేశములో స్థిరపడియున్న శీతారామచంద్రులు ప్రస్తుతపు విజయనగరరాష్ట్రములోఁ జేరియున్న కుమిలి భోగాపురము మొదలగు పర్గణాల నేలుచున్నట్లును అన్నమరాజను నతడు కృష్ణాతీరమందున్న కేతవరపట్టణ సమీపములోనుండు పశ్చిమరాజ్య మేలుచున్నట్లును కానుపించును. అయితే అన్నమరాజునకు పుత్రుడు కలి

పోవుటచేతను అతని పాలనలోనుండు ప్రాచీనమగు పితురార్జితమునగు రాష్ట్రముగూడ తమ్మిరాజు స్వాధీనములోనికి వచ్చి నట్లును, అయితే తమ్మిరాజు కళింగదేశమువదిలి తిరిగి కృష్ణానదీతీరమునకు బోయియుండని కారణమున నారాష్ట్రమన్యా క్రాంతమైనట్లు నూహింపనైయున్నది. ఇతని గ్రంథమగు కృష్ణవిజయపు కాలము క్రీ॥ శ॥ 1640 సమీపము.

౧౦. తమ్మిరాజునకు దత్తపుత్రుడు అనందరాజు.—ఈ అనందరాజు తన అన్నయగు వెంకటపతిరాజుం దెచ్చి సర్కారు లతనిపేరిట నిర్ణయించి తాను దివానుగానుండి కొన్ని సంవత్సరములు వ్యవహరించినాడు. A. D. 1699 మొదలు ఇతని రాజ్యకాలమైయున్నది. ఇతడే ఉషాభ్యుదయ గ్రంథకర్త.

౧౧. అనందరాజునకు మన్యములం జయించుటచేత హైద్రాబాదు నవాబు వలన "రాజా పూసపాటి అనందరాజు మన్నె సుల్తాను" అను బిరుదు గల్గెను. అనందరాజు అనంతరము వెంకటపతిరాజు కుమారుడు శీతారామరాజు రాజ్యమునకు వచ్చెను. అనందరాజు కుమారుడు విజయరామరాజు బాల్యమున నుండుటచేత నతడు రాజ్యము నడుపజాలడని అనందరాజు శీతారామరాజునే రాజుగాఁ జేసెనుగాని విజయరామరాజు పెద్ద అయినపిమ్మట నీ యిర్వురును నవాబుల కడ పట్టాను పొంది అధికారము చేయుచుండిరి. అపుడు వారిలోఁ గలతలుగల్గుటచేత విజయరామరాజువలన నీ శీతారామరాజు రహస్యప్రాయంబున సంహరింపఁబడెను. ఇది A. D. 1732 (శా॥ స॥ ౧౬౫౩) ఈ శీతారామరాజునకొక కుమారుడు గల్గెను.—అతనిపేరు అనందగజపతి. శీతారామరాజు తన స్నానోదకమిచ్చి పుత్త్రశోకముం బోగొట్టెనని వినుదుం డెను.

౧౨. విజయరామరాజు శీతారామరాజు గలించిన పిమ్మట అధికారమునకువచ్చి శీతారామరాజుయొక్క పుత్రుడగు నానందగజపతిని కండేంజ్లజాలుని మిక్కిలి ప్రేమముతో కాపాడుచుండెను. ఈ విజయరామరాజు కాలములో జరిగిన విశేషములు పెక్కుగలవు. అవి అతని చారిత్రము వ్రాయుచో వివరింపఁబడును. ఇపుడు విష్ణుభక్తి సుధాకరమను గ్రంథములో వివరింపఁబడిన సంగతులుమాత్రము సంగ్రహముగా వివరించెదను. అందు ౧. సువర్ణఛత్రము సెత్తించుకొనుట, ౨. విజయనగరమున రాతికోట కట్టించుట తనపేరిట విజయనగరమను పట్టణముంగట్టు కుమిలికోటవదిలి విజయనగరమును రాజధానిగాఁజేయుట, 3. యవనులను జయించి కృష్ణానదీపర్యంతములైన ఖిలములగు రాజసంస్థానములను నిల్పుట. ౪. విజయరామభూషణమను సంస్కృత కావ్యమును కృతినందుట, ౫. అనేకులగు బ్రాహ్మణుల కగ్రహారము లొసంగుట, ౬. అనేకులగు రాజులవలన పన్నుగైకొని మహారాష్ట్రసేనల నుక్కడగించుట, ౭. మణికిరీటధారణము, ౮. వీరకాహళాదులంది అనేక బిరుదులను సంపాదనచేయుట, ఈ ప్రభుడే పరాసుల సైన్యమున్తర సర్కారులలోనికి వచ్చుతరిని వారికతిని విశేష గౌరవములంది బొబ్బిలికోటఁగొట్టి ఆ జమీందారీ తన రాష్ట్రములోఁ గలుపుకొనియెను. ఇతని మృతి A. D. 1756. శా॥ శ॥ 1678 గల కాలము.

౧౩. శీతారామరాజు కుమారుడు ఆనందగజపతి.—ఇతడీ వంశమువారిలో మహా శూరుడును అల్పాయుష్కుడునైనవాడు. ఇతడు చేసిన విశేషములు చరిత్రములోఁ జూడదగును. ఇతడే ఇంగ్లీషువారికి ఉత్తరసర్కారులలోని సముద్రతీర పట్టణముల నిచ్చినవాడు. ఇతనింగూర్చియు విష్ణుభక్తి సుధాకరములో వివరింపఁబడియున్నవి. కావున నిచ్చటనట్టుకే వ్రాసి ముగించెదను, అందులో ౧. బహుదేశములకు ప్రభుండగు బూసీని యుత్తరసర్కారులలో నిలువకుండగఁ దరిమి

కొట్టెను. ౨. తన భుజశక్తిచేత యవనులను ఫరాసులనుగూడ పరాజయమునందించెను. ౩. ఇంగ్లీషువారితో స్నేహము చేసి వారికి బందరురేవు పట్టన్నియు నిచ్చివైచెను. ౪. తన్ను బ్రాపుగోరిన రాజులనందర గారవించి సేనానాయకులకు సంస్థానము లొసంగెను. ౫. జగన్నాథము మొదలు బెజవాడవరకును, సముద్రము మొదలు వింధ్యమువరకున్ను దేశమంతయు నేక ఛత్రాధిపత్యమున నేలెను." అని యున్నది. ఇతని మరణము A. D. 1760 శా॥ స॥ 1682.

౧౪. ఆనందగజపతి యనంతరము చిన విజయరామరాజు.—ఈ ప్రభుని వృత్తాంతము హాకీఖత్తులలో విశేషించి యున్నది. అది చారిత్రములోఁ జేర్పఁబడియున్నది. పై చారిత్రములన్నిటికిని వంశావళులందెల్ల పద్యకావ్యములంబట్టియే వ్రాయుచుంటిని గావున నీ ప్రభుడు మొదలుగా ప్రస్తుత ప్రభునివరకుఁగల నల్గురుపురుషుల కథా సంగ్రహములనుగూడ పద్యకావ్య గ్రంథములంబట్టియే వ్రాయుట యుక్తమనియెంచి ప్రస్తుత ప్రభుని ఆ స్థానములోని పండితులగు బ్ర॥ శ్రీ నంద చిట్టికామశాస్త్రి కవివలన కృతిగా రచియింపఁబడిన కూర్మపురాణ గ్రంథములోని వంశావళిలోనుండి వ్రాయుచున్నాడను. ఎట్లన్నను! ఆనందగజపతికి సంతానములేకుండుటంబట్టి తద్వంశజుఁడగు నొక చిన్నవానిం దెచ్చి పెంచుకొని విజయరామరాజను నామంబుంచిరి. అతని సవతియన్న సీతారామరాజను నతఁడట్టి దత్తతకు సమ్మతింపక తానే రాజుగానై తమ్ముని అనేక శ్రమలనందించి తుదిని తమ్ముని సింహాసనమెక్కించి తాను మంత్రిగానుండె. ఈ విజయరామరాజునకు కావే జారులుగానుండు రాజులును జమీదారులును :—

౧. జయపురపు లాలా కృష్ణదేవు.
౨. శృంగవరపుకోట ముఖీ కాశీపతిరాజు.
౩. మాడుగుల లింగభూపతి.
౪. సాలూరు సన్యాసిరాజు.
౫. కోటపాలెపు ముత్తావారు.
౬. కురుపాం శివరామరాజు.
౭. అనకాపల్లి రామభద్ర పాయకరావు.
౮. గొలుగొండ వీరభూపతి.
౯. పాలకొండ విజయరామరాజు.
౧౦. ఆంధ్ర రామన్నదొర.
౧౧. శేగులవలన పూసపాటి విజయరామరాజు.
౧౨. పాయకరాయుడు.
౧౩. పాచిపెంట వీరపరాయుడు.
౧౪. సంగమవలన విశ్వంభరభూపతి.
౧౫. బెముడు లక్ష్మిరాజు.
౧౬. రాజాపు వెంగలరావు.

౧౭. నవర మేడిపిరాజు పీరనరసింగరాయుడు.

ఇంకను మరికొందరును గలరు.

ఈ ప్రభునినాడు బస్తరను రాష్ట్రము వీరి రాజ్యములోఁ గొంతకాలము చేరియుండెను రాజమహేంద్రవరము సర్కారును జయించి కొంతకాల మా సర్కారునకు నీప్రభుఁడే అధికారియైయుండెను. అనంతర మీతని సోదరుడగు సీతా రామరాజీతనితోఁ గలహించి చెన్నపట్టణమునకుంబోయి అచ్చట చేసిన దుస్తంత్రమున కంపెనివారి అధికారులు విజయ రామరాజును చెన్నపట్టణమునకు రమ్మని వర్తమానంబు పంపగా నదియొక అగౌరవకార్యముగ భావించి తానట్లు పోవున దిలేదని తెల్పి పద్మనాభమను స్థలమున నింగ్లీషువారి సేనలతో యుద్ధముచేసి ప్రాణంబులఁ దొరగెను.

౧౫. విజయరామరాజ పుత్రుడు నారాయణగజపతి.—ఇతడు తండ్రిగతించునాటికి మిక్కిలి బాల్యంబునఁనుండె. ఇతనిరాజ్య మీతనికి ఇంగ్లీషు ప్రభుత్వమువారివలన నీయంబడియెను, ఇతనికి "మిహారాజా రాజామన్య సుల్తాన్" అను బిరుదు లాంగ్లేయ ప్రభుత్వమువారివలన నీయంబడియెనుకాని యీ ప్రభుని బాల్యంబునఁ గల్గిన చిక్కులంబట్టి ఆంగ్లేయ ప్రభుత్వమువారివలన పైన వివరింపబడిన సంస్థానములన్నియును నీతని రాష్ట్రమునుండి విడదీయఁబడి ప్రస్తుతమీ రాజవంశస్థులవలన పాలింపఁబడుచుండు భాగముమాత్రము వీరి రాజ్యమున నిలుపంబడియెను. ఈ కారణమున విజయనగరరాష్ట్రము తక్కిన ఆంధ్రదేశపు ఖండమండలములకంటె నెక్కుడుగానున్నను పూర్వమునకంటె ననేకాంశములఁ దక్కువయయ్యెను. ఈ ప్రభువు బ్రాహ్మణులకనేకాగ్రహారములను, క్షత్రియులకనేక ముఖాసాలనిచ్చెను. బ్రాహ్మణులకిచ్చిన యగ్రహారము లేడునూఱులు (౭౦౦) అని యొక ప్రతీతికలదుగాని ముఖాసాలు మాన్యములును గూడ గల్పినచో పైసంఖ్యకు రెట్టి రెండు రెట్లుగా నుండునని చెప్పవచ్చును. ఇతడు కాశీనుండగ నిండియా గవర్నరు జెనరల్ లార్డు బెంటిక్కు వీరిని విశేష గౌరవములు చేసెను.

౧౬. నారాయణగజపతి కుమారుడు విజయరామగజపతి మహారాజా.—తండ్రి అనంతరము కాశీపురివదిలి విజయనగరమునకువచ్చి భద్ర సింహాసనాసీనుఁడైయుండి K. C. S. I. మొదలగు గౌరముల నిండియా గౌర్నమెంటువారివలన వడసె. మహారాజాయను బిరుదము Salute అను శతఘ్నిని చయించునంజె.

౧౭. విజయరామగజపతి పుత్రు డానందగజపతి మహారాజా. తండ్రి అనంతరము రాజ్యమువహించి ఆ 1892 వ సంవత్సరమున సింహాసనాధిరోహము చేసి ఇండియా గవర్నమెంటువారివలన G. C. I. E. బిరుదును Salute నందె. ఇంకను మహా గౌరవములఁ జెందనైయున్నాడు.

గురుజాడ శ్రీరామమూర్తి.

Memorandum No. II.

పూసపాటివారి బిరుదులు.



౧. శ్రీమన్మహామండలేశ్వరుడు - ఇది మండలాధిపతియైనందువలనం గల్గె.

౨. మహిమండలరాయండు - ఈ బిరుదు మండలాధిపత్యమున కధికమగు దేశములను సంపాదించఁగలిగియుండుట.

౩. మన్నెసురత్రాణుడు - దీనినే మన్యసుల్తాన్ అని హిందూస్థానీలో చెప్పుదురు. ఇది శాసనములలో మన్నెసుల్తాన్ అని యుండును. అనగా గొప్పప్రభువని యభిప్రాయము.

౪. దర్భజకుల కలశరాకార శౌంకుడను - శ్రీరామచంద్రుని కుమారుడనకు కుశుని నామంబుగలదు. గడ్డి పర్యాయము దర్భయని, దర్భజకులజులనగా కుశవంశసంభూతులని.

౫. పంచ బిరుదాంకుడు అను బిరుదునకు హోసబిరుదుగండడని పాఠాంతరముగలదు.

౬. ధారాపురీ గహనదావ ధనంజయుండు - దీనికి ధారాపురీ కుమ్మారణ్య పావకుడను పాఠాంతరముగలదు. ధారాపురము భోజుని ముఖ్యపట్టణము. ఈ భోజుడు విదర్భదేశాధిపతి, దీనికి Bidar అని యవనాదులవలన నామము కలిగె. ధారాపురిని జయించెనని చెప్పుటచే బీదరిని చెప్పంబడు విదర్భదేశముంగూడ నాక్రమింపంబడెనని చెప్పవలసియున్నది.

౭. గండ ధనంజయుడన్నియున్న బిరుదునకు - గండలకు ధనంజయునివంటివాడని.

౮. మేదినీరాయ మృగవేటకారుడు - దీనికి పాఠాంతరము మేదినీరాయ మృగ సముదయ చండమృగయుడని. సింహాచలమువద్దనున్న పొట్నూరునకుం బూర్వము ప్రభువులు మేదినీరాయవారు. వీరిలో నానెగొండిలో కృష్ణరాయని యెదిరించిన యతనిని కళింగమేదినీవిభుడని పెద్దన కవివలనం జెప్పంబడియె. అట్టి మేదినీరాయ నామముగల రాజుం జయించుటంజేసి యీ బిరుదు గలిగెను.

౯. వీరకేదారుండు - ఇది వీరశ్రేష్ఠుడని తెలుపును.

౧౦. కృష్ణవేణీ జలక్రీడా వినోద నారాయణుడు - తరుచుగా కృష్ణానదిలో స్నానముచేయు కుతూహలము గలవాడు. కొండవీటికాలములో నమరావతియు మరికొండవీటికాలములో కేతవరము, బెజవాడయును ముఖ్యపట్టణములై యుండెను. ఈ మూడుస్థలముల లోపలంగూడ కృష్ణానది ప్రవహించుచుగనుక నీ బిరుదు సర్వత్రా చెల్లును.

౧౧. ఖడ్గ నారాయణుడు.
౧౨. దుర్జయకులకులాచల కంఠీరవుడు.
౧౩. రణరంగ భైరవుడు.
} ఇవి చారిత్రమును దెల్పు బిరుదులుకావు.

౧౪. మాళవరాజ సప్తాంగహరణుండు - దీనివలన మాళవరాజుం దన వశవర్తిగఁ జేసికొనియెనని తేలుచున్నది. ఈ సప్తాంగములలోని రాచిరాజు అనునతఁడు మాళవరాజుం జయించి అతని మన్యములతో బిరుదు లాగుకొనియెను.

౧౫. కర్ణాటరాజ కంద కుద్దాలుఁడు - దీనికి కర్ణాట సంస్థాన కంద కుద్దాలుఁడని పాఠాంతరమున్నది. కర్ణాట రాజులను మొదటికి పెల్లగించి ఆరాజ్య మాక్రమించుకొనెనని భావము.

౧౬. చైద్య రాజోదయ స్థానతేజుండు.
౧౭. శౌచ గాంగేయుండు,
౧౮. వీరసేతు ప్రతాప భానుఁడు.
} చారిత్రోపయోగములు కావు.

౧౯. వామ ఛురికాధరుఁడు - దీనివలన నిప్పటివరకు నీ వంశమువారివలన కత్తి యెడమభాగమందు ధరియింపబడు నను సాంప్రదాయము తేలుచున్నది.

౨౦. నెల్లూరు, యెలమంచిలి, కంచి, దేవగిరి చూరకారుఁడు, యీ నాల్గిటి రాజ్యరమా చూరకారుఁడని పాఠాంతరము. దీనిలో చెప్పంబడిన నాలుగు పట్టణములు, నాలుగు రాజధానులు, అందు నెల్లూరు మనుమ సిద్ధిరాజుది. యెలమంచిలి కళింగాధిపునిది. కంచి చోళ ప్రభునిది. దేవగిరి యాదవవంశ ప్రభునిది. ఇది తురష్కుల స్వాధీనములోనికి వచ్చి నతరువాత దౌలతాబాదను నామాంతరముతో వ్యవహరింపబడెను. ఈ బిరుదు సంపాదించునాటికి పూసపాటివారి రాష్ట్రము ఈ నాల్గురాష్ట్రములం జేర్చికొనునట్లు కాన్పించు.

౨౧. ఆంధ్ర కటకవజ్ర ప్రాకారుఁడు - ఆంధ్రదేశమునకు కటకము వజ్రప్రాకారముగా గలవాఁడు.

౨౨. మాన గోవింద నామధేయుఁడు.
౨౩. కంఠకౌంతేయుండు.
} చారిత్రోపయోగములు కావు.

౨౪. విజయవాటికా సింహాసనాధ్యక్ష మాధవవర్మాన్వయ లలాముండు-విజయ వాటి అనియు బిజయవాటి లేక బెజవాడ అనియు విజయపురమనియు వాడుకొనవచ్చునట్లుగా నుచ్చరింపబడు నీ స్థలమున మొదట సింహాసనము సంపాదించిన యతఁడు మాధవవర్మ. అతని వంశ్యులలో శ్రేష్ఠుఁడని.

౨౫. ఘోరాహవభీముండును కనకదుర్గా వరప్రసాద లబ్ధవైభవుఁడు. ఈ బెజవాడ పట్టణమున వేంచేసియున్న కనకదుర్గా మహాదేవిని పయి మాధవవర్మ యుపాసింపగ నా మహాదేవి కటాక్షమున చతురంగబలములును, అనంతైశ్వర్యమును లభించెను.

౨౬. గరుడభైరవ ధ్వజప్రాభవుఁడు - గరుడధ్వజము, భైరవధ్వజమును గలవాఁడు. ఇది వీరి వంశజాలలో కొందరు వైష్ణవులుగా నున్నట్లును మఱికొందఱు శైవులుగానున్నట్లున సూచించును.

౨౭. కొలిపాక పురీధవుఁడు - కొలిపాకయను పట్టణము అధికారస్థానముగా గలవాఁడు. కొందరి ప్రభువుల కాలములో నిది ముఖ్యపట్టణమాయెను.

౨౮. సమాకారబాంధవుఁడు,

౨౯. దశలక్షహయ, అష్టసహస్ర గజవల్లభుఁడు. ఇట్లు విశేష సేనలు కనకదుర్గా ప్రసాదమువలన మాధవవర్మకుఁగల్గె. అపుడీ బిరుదు కలిగెను.

౩౦. మల్లికావల్లభుఁడు.

౩౧. లాట, భోట, చోళ, గౌళాదిరాజపుర సర్వస్వాపహారుఁడు - దిగ్విజయంబుచేసి పై దేశములలోని ధనమును గొల్లబెట్టి వచ్చినాఁడని.

౩౨. పరిచ్ఛేది వంశాభరణము - మైలమభీముఁడు కారణాంతరమునఁ దనకత్తింగొని తానేనఱకికొని ప్రఖ్యాతుం డయ్యె. కావున నాతనికిఁ బరిచ్ఛేదుఁడను బిరుదుగలిగె.

౩౩. బిరుదరాయ రాహుత్త వేశ్యాభుజంగుఁడు.

౩౪. కళ్యాణరాజ దర్పవిభంగుఁడు - ఇందుఁ జెప్పఁబడిన కళ్యాణపురము పశ్చిమ చాళుక్యులకు ముఖ్యపట్టణము. ఈ ముఖ్యపట్టణముగల దేశమునకుఁ గుంతలదేశమని పేరు. ఈ పట్టణము తురష్కుల స్వాధీనమయినపిమ్మట నాసమీపముననుండు బీజపూరు (Bijapore) ఆ దేశమునకు ముఖ్యపట్టణమాయెను. ఆ సంస్థానమునకుఁగూడ బీజపుర రాజ్యమనే పేరుగలిగెను. అయితే మైలమభీమున కాలమున శా॥ స॥ (౯౭౫ A. D. ౧౦౫౩) నాటికి కళ్యాణపురమను నామమేకలదు. ఒక ఆంగ్లేయచారిత్రములో, (The capital of the Western Chalukyas was Kalyan or Kalyanapura. Someswara I or Trylokyamalla was ruling over it as early as in 975 Saka 1053 A. D.) అనియున్నది. ఈ బిరుదువలన నీ వంశస్థులు కళ్యాణరాజుల జయించి యా రాజ్య మాక్రమించుకొనినట్లు కాన్పించును.

౩౫. సేతు సీతాచలాస్తోదయాద్రి వివిధ శాసన స్తంభ విభ్రాజితుఁడు. వీరి వంశస్థులలో నొక మాధవవర్మయను రాజు దిగ్విజయార్థము కృష్ణదేవరాయల కాలమునాఁడు బయలుదేరి యనేక స్థలములు జయించి సేతువువఱకును దన జయస్తంభములు పాతించినట్లు గ్రంథములలో దృష్టాంతముగలదు.

౩౬. చారువంమన్నెగండ ఖండేర విరాజితుఁడు - దీనికిఁ బాఠాంతరమే యన్వయముగా నుండును. ఎట్లన్నను. చారుహాసన్య రాజన్య కోటీరకోటిహీర చార్యుష కుమాన సమాశ్రిత పాదపంకజుఁడని.

౩౭. కళింగరాయ ప్రళయ కాలానిలుండు - ఇందలి కళింగరాయఁడు రాజకళింగగంగుఁ డైయుండును, లేదా కళింగరాజనియయిన ననవచ్చును. మయిలమభీమనకును, రాజ కళింగగంగునకు సమకాలీనులుకావున మొదటియర్థమే యనుకూలించియుండును.

౩౮. కిమిడిరాయ మానవిభాళుఁడు - దీని పాఠాంతరము కిమిడె రాజమానరి మిరార్యుండని యున్నది.

౩౯. గంగ మంగితలగుండు గండఁడు.

౪౦. మండలీకర గండఁడు.

౪౧. కరవాల రుద్రుండు.

౪౨. విమత వీరభద్రుండు.

౪౩. బల్లాడ గోధూమఘరట్టన ఘరట్టుండు - ఇందలి బల్లాడశబ్దము కటకదేశపు ప్రభుఁడగు భల్లహుఁడను నర్థమునందు వర్తించును. బల్లాళవంశస్థులని పశ్చిమదేశమున నొక సంస్థానముగలదు. వారికిఁ హొయిసళులనియుఁ బేరు. కొంతకాలము క్రిందట వీరి రాజ్యము తూర్పునఁ గటకమువరకును, పడమట దేవగిరివరకును వ్యాపించియుండుటంబట్టి యీ బల్లాడశబ్దమిట్లన్వయించిన నన్వయించవచ్చును. లేదా యిద్దరిలో మొదల వర్తించినదని చెప్పినఁ జెప్పనొప్పును.

౪౪. భోజరాజదిశాపట్టంకుశుఁడు - దీనికిఁ బాఠాంతరము భోజరాజ దిక్ప్రబల కీలికీలాకరాళుఁడని గలదు.

౪౫. చాళుక్య రాజరాజ్యస్థాపనాచార్యుఁడు - చాళుక్యులు పూర్వచాళుక్యులు పశ్చిమచాళుక్యులని రెండు తెగలవారుండిరి. అందు పూర్వచాళుక్యుల ముఖ్యపట్టణము రాజమహేంద్రవరము. పశ్చిమచాళుక్యుల ముఖ్యపట్టణము కళ్యాణపురము. ఇదివరలో ౩౪ వ బిరుదులోఁ గళ్యాణపురములోని చాళుక్యులఁగూర్చి వ్రాసియున్నాఁడుగాన నిక్కడి బిరుదు తూర్పు రాజ్యముండు రాజమహేంద్ర చాళుక్యులకుం జెల్లును. వీరిలో రాజనామము రాజనరేంద్రునకుఁ జెల్లును. ఈ రాజనరేంద్రుని తండ్రియగు విమలాదిత్యుఁడును, శైలమభీమనయును గాలీనులు. శైలమభీమన విమలాదిత్యుని యనంతరము రాజనరేంద్రుని వేంగీ సింహాసనమునం డెక్కించియుండిన నుండవచ్చును. లేదా యీ వంశములో మరియొకరికైన నీ బిరుదు చెల్లునని చెప్ప నొప్పియున్నది.

౪౬. ఒడ్డెరాయ మానజాలికపర్ణుండు - పాఠాంతరము, ఒడ్డె మహీరాయ సముదాయజీవన ఈశ్వరసమున్నత్కార వాలుఁడు. ఒడ్డెయరాయ మస్తకశూలధరుడని యింకొక పాఠాంతరము ఒడ్డెయరాయుఁడనఁగా నోఢ్రరాజు (King of Orissa.)

౪౭. జలదుర్గసీమ మన్నె ఘన నివేశుఁడు - ఇటడీవిసీమలో జలదుర్గము గల్గియుండెనని యభిప్రాయము గానోపు. ఇది కృష్ణానదీతీరములోనిది.

౪౮. స్థలదుర్గ కేతపర పట్టణాధీశ్వరుఁడు - పాఠాంతరము కేతవరపురనాయకుఁడు.

౪౯. వనదుర్గ మొగిలితుర్తి ప్రభుఁడు - పాఠాంతరము మొగలితుర్తి రాజధానీంద్రుండని, దీనింబట్టి మొగలితుర్తి పూర్వము పూపపాటివారిదనియు నంతరకాలములోనిది కలిసిందివారి కియ్యఁబడినట్లూహింపవలయును.

౫౦. నగదుర్గానంతగిరి ప్రభుండును - ఈ అనంతగిరి కృష్ణరాయల కాలమునాటికిఁ జాల ప్రసిద్ధిగల పట్టణముగా నున్నది. ఈ పట్టణముంబయుంచి యీ రాజు బెల్లముకొండ, కొండపేటి సీమయును జయించినట్లుగా నున్నది. కృష్ణరాయల కాలములో నొక మాధవవర్మ యను నాతఁడిచ్చో నధికారము చేయుచుండె. అతఁడు మీసుల ప్రతాపవంతుఁడు.

౫౧. వీరరాయ రక్షాపరాయణుఁడు.

౫౨. వెల్లతుంటురాయఁడు.

ఈ బిరుదములన్నియును క్రీ॥ శ॥ ౧౬౫౦ కాలమున మయిలమభీముని వంశస్థులలో రాజ్యమును వహించియున్న తమ్మభూపాలునివలనఁ గృష్ణవిజయమను నాంధ్రకావ్యములో వివరింపఁబడినవి. ఈ పైపాటిలో వదలిన బిరుదులును తెలిపియుంచెను. తదనంతర కాలమున మొదట ఇంగ్లీషువారు మన దేశములోఁ బ్రవేశించి మచిలీబందరు మొదలగు పట్టణములను దర్శాల ప్రభుండగు నానందగజపతి మహారాజావలన సంపాదించువరకును గల బిరుదంబులును, పై గ్రంథములో వదిలివేసినవియును నీ క్రింద వివరించెదను.

౫౩. రేచర్లగోత్ర సముద్భవ శుష్కకానన దావదహనుండు - అను నీబిరుదు రేచర్ల గోత్రోద్భవులకుఁ బ్రసిద్ధి. వసిరాయ బిరుదుండునగు సింగమనీనికిని నా కాలములోని మాధవవర్మకుం జరిగిన యుద్ధములో మాధవవర్మ దేవపాల పరిపాలింపబడుచున్న పెదవీడను స్థలమున సింగమనీని సంహరించి యతని భార్య గర్భములోనుండు శిశువుంగూడ సంహరింపఁ బ్రయత్నించినపుడుగల్గె, ఈ రేచర్లవారు, వెంకటగిరి, పిఠాపురము, బొబ్బిలి మొదలగు సంస్థానీకులైయున్నారు. పైఁజెప్పఁబడిన గోత్రమువారికి నీ సింగమనీకు మూలపురుషుఁడైయున్నాఁడు. అతని సంహరింప నా బిరుదుగల్గె.

౫౪. యవన సైనికనికాయ మేఘమారుతుఁడు - ఈ బిరుదు తురష్కసేవలను జయించుటచేఁ గలిగెను.

౫౫. దక్షిణ దిగ్దేశాధిపతి వసుంధరాధిప పాంచాలుఁడు అనఁగా వారినిజయించెనని.

౫౬. పశ్చిమ దిగ్రాజ మహేశ్వరుఁడు - దీనింబట్టి వీరిరాజ్యము పశ్చిమదేశమున నుండినట్లు గాన్పించు.

౫౭. ఉత్తరదిశా నృలోకపాలక మదేభ కంఠీరవుఁడు. వారినిజయించెనని.

౫౮. పూర్వ గోత్రాధిప గోత్ర విద్వేషణుఁడు. వారినిజయించెనని.

౫౯. చోళ భల్లాడ గోధూమాసుట్టన ఘరట్టుఁడు.

౬౦. దానకర్ణుండును.

౬౧. మాన దుర్యోధనుండును,

౬౨. బొప్పురాయ కాకోదర నీలకంఠుఁడు - (ఇతఁడు బయ్యపురపు సంస్థానీకుఁడు గానోపును.)

౬౩. కంచి, చెంజీ, యెలమంచెలి, నెల్లూరు ద్వారకాపుర నిర్ఘాతఘాతుఁడు. (Destroyer of Conjeevaram Jinjee, Yelamanchili, Nellore and Dwarakapura in the State of Baroda.)

౬౪. స్థలదుర్గ కుంభిళాపుర నిశేతనుఁడు - ఈ కుంభిళాపురమునే యిప్పుడు కుమిలెయని చెప్పుదురు. ఇది స్థలదుర్గముగ నుండెను.

౬౫. పూసపాటి పురాంతకుఁడు - ఈ బిరుదుగలవారు పూసపాడను గ్రామంబునంగల యొక కోటను సంరక్షణ చేయుటంబట్టి పూసపాటివారని పిలువంబడిరి. మైలమభీముని వంశమున నమలరాజను నొక ప్రభుండుపుట్టె, అతఁడు "గీ॥ పూసపాడనునగరంబుఁబ్రోచుకతన । పూసపాటిపురాంతకుఁడైపొగడుగనియె॥" అనియున్నది.

౬౬. చతుర్గోత్రవందనీయుండును - ఆంధ్రదేశంబున నాలుగు గోత్రముల క్షత్రియులున్నారు. ఆ నాల్గుగోత్రములవారును మొదట మైలమభీముని కూటస్థులగు ముక్కంటిరాజు, బుద్ధవర్మ, మాధవవర్మ మొదలగువారితో నీ దేశములోనికిఁ దత్సహాయార్థమై వచ్చియుండిరి. అది కారణముగా క్షత్రియులందఱు దమకు ప్రభువులుగానుండెడు నీ మైలమ భీముని యన్వయంబులోనివారికి నమస్కరించు నాచారముగలదు కావున నీ బిరుదుగల్గె.

౬౭. రాయసంస్థాన నృప ప్రాణవాయు భుజంగుండు - రాయసంస్థానము కర్ణాటరాజుల సంస్థానము. తత్సంస్థాననృపతుల సంహరించెనని గలదు.

౧౮. నిజస్నానోదక కుష్ఠరుజ నివారకుండును - వీరిలో నొకరు స్నానముచేసి తలబట్ట పిడిచిన నీరు పోసిన నొక కుష్ఠరోగికి వెంటనే గుణమిచ్చెనని గలదు. ఈ రాజుపేరు సీతారామరాజు, ఇతడానందగజపతియను స్వతంత్ర ప్రభుని తండ్రి.

౧౯. స్థలదుర్గ విజయనగర శిలా ప్రాకారవిభుండు - అనంతరకాలములో విజయనగరము స్థలదుర్గముగాఁ జేయఁబడినది. అందు శిలాప్రాకారము గట్టింపఁబడినది. ఇదియు ప్రస్తుతములో పైలమభీముని వంశస్థులకు రాజధాని.

౨౦. జలదుర్గ భీమ పట్టణాధ్యక్షుండు - విజయనగరము సమీపముననుండు భీమునిపట్టణము వీరికి జలదుర్గముగా నుండెను.

౨౧. వనదుర్గ మత్స్యపుర విభుండు - మాడుగులకు మత్స్యపురియని నామాంతరముగలదు. ఇది వనదుర్గముగా నుండెను.

౨౨. గిరిదుర్గ ముఖ్య నందాపురీ ప్రభుండు - ఈ నందాపురమిప్పటి జయపురము సంస్థానమునకుఁ బూర్వపు ముఖ్యపట్టణము. ఆ పట్టణము వీరికి గిరిదుర్గముగఁ గొంతకాలముండెను.

౨౩. విజయభేరీ ప్రముఖవాద్య నవకైరవావన వరబిరుద ధౌరేయుండు - ఇది బొబ్బిలిగొట్టిన విజయరామరాజు వలన సంపాదింపబడినది.

౨౪. నవరత్నమణికిరీట, కనకఛత్ర, మత్స్యధ్వజ, సింహతలాట, వీరకాహళాద్యనేక బిరుదాంక సముజ్జ్వలుండు.

౨౫. నీలగిరినాయక ప్రతిష్ఠాపకుండు-అనగా జగన్నాథస్వామిని ప్రతిష్ఠచేసెనని. పైవిజయరామరాజే దీనింజేసెను.

౨౬. అనేక రాజుల సంస్థాన నిర్వాహక బిరుదు.

౨౭. మహారాష్ట్రాబ్ధి మంథనుండు - వీరి దేశమునకు మహారాష్ట్రసేనలు వచ్చినప్పుడు వారిని జయించి పారదోలుటచేత గలిగెను. ఇవియు పై విజయరామరాజువలన జరిగినవే.

౨౮. దేవబ్రాహ్మణక్షేత్ర పరిపాలన పాండ్యరాజుండు. వీరి సంస్థానమున వేలకొలఁది బ్రాహ్మణాగ్రహారములును, మాన్యములును, దేవబ్రాహ్మణుల కీయంబడినవి. అట్టి వానిని సంరక్షించెనని.

౨౯. గజపతీనామాంక ప్రభుండు. గజపతియును బిరుదు సంపాదించెనని.

౩౦. యవనపరాసుసైనిక భూధరకులిశాయుధుండు. యవనులనఁగా దురష్కులను ఫ్రెంచివారినిగూడ జయించెనని, ఇది ఆనంద గజపతికిం గల్గిన బిరుదు.

ఆంగ్లేయులు మన యాంధ్రదేశములోనికి వచ్చిన పిమ్మట పైరాజ వంశజులచే సంపాదింపఁబడిన బిరుదులు వాటి వాటి యుచితస్థలంబుల వివరింపబడును. ఇవి యన్నియు నవీనములు పై నుదహరింపఁబడినవి ప్రాచీనములు - కావున వాని మాత్రమే వివరించినారము.

చారిత్ర సంగ్రహము.

పై బిరుదాంకము లన్నిటింబట్టి చూడ మైలమభీముని వంశస్థుల కొక్కొక్క కాలములో గొలిపాకయు, కేతవరమును, బెజవాడయు, గుంభిళాపురమును, విజయనగరమును, ముఖ్యపట్టణములయి యుండెననియును, ధారాపురము, నెల్లూరు, యలమంచిలి, కంచి, దేవగిరి, కటకపురి. చెంజి, ద్వారకాపురము మొదలగుపట్టణములపై దండెత్తి వెడలి వానిని స్వాధీనపరుచుకొనినట్లును, మేదినీరాయ, మాళవరాజ, కర్ణాటరాజ, కళ్యాణరాజ, కళింగరాజ, కిడిమిరాజ, ఘల్లాన, ఒడ్డియ రాయ, వీరరాయ, కేచర్లగోత్ర, యవనసైనిక, చోళరాజ, బాపురాయ, రాయసంస్థానస్పృశ, పరాసుసైన్య జయాంకబిరుదులును, చాళుక్యరాజ రాజ్యస్థాపన, అనేక రాజకుల సంస్థాన నిర్వాహక బిరుదులు చెల్లినట్లును గాన్పించును. వీని నన్నిటింబట్టి చూడ నీమయిలమభీమునివంశస్థు లెంత దేశమునకు ప్రభుత్వము చేసిరో యెందఱు రాజులతో సంబంధము గలిగి యుండిరో బోధయగునని తలంచెద.

గురజాడ శ్రీరామమూర్తి.

HADEEKHATUL ALAM.

హదీఖతుల్ ఆలం అను ఫారసీ చరిత్రలో వ్రాయఁబడిన పూసపాటి విజయరామరాజు, ఆయన యనంతరము రాజ్యమునకువచ్చిన ఆనందగజపతిరాజుల వృత్తాంతము.



పై గ్రంథము ఫారసీభాషలో వ్రాయంబడినది. ఇందు దక్కను హైదరాబాదులో ప్రభుత్వముచేసిన మహమ్మదీయ రాజుల చారిత్రముండును. ఈ గ్రంథమును రచియించిన గ్రంథకర్తపేరు మీరు అబ్దుల్ ఖాసిం బిన్ - రజీ. వీరి బిరుదనామము మీర్ ఆలం (ప్రపంచములో శ్రేష్ఠుడు) అని. గ్రంథముయొక్క చివరభాగములోని ఆలం అనునది యీ పేరు లోని మొదటిభాగము అయియున్నది. ఈ మీరు ఆలం అనునతడు నిజాముల్ ముల్క్ ఖాన్ బహాదర్, సికందర్ జా బహాదర్ అనునట్టియు తండ్రి కొడుకులైనట్టి హైదరాబాదు నవాబుల కాలములో వారికి మంత్రి (దివాన్) అయియుండెను. ఇంతియుగాక దక్కను హైదరాబాదు దేశములోనివాడై జగత్ప్రసిద్ధ నందిన ముఖ్తారుల్ ముల్క్ అను బిరుదుగల సర్ సాలార్ జంగు అను నైజామువారియొక్క దివానుకు మూలపురుషుడై యున్నాడు. పై మీరాలంచేసిన ఘన కార్యములు 1. హైదరాబాదు పట్టణములోని యితని పేరట నొప్పునట్టి గొప్ప చెరువును బారాదరీ మొదలగు కార్యములై యున్నవి. ఇందు హైదరాబాదులోని చెరువును, ఆ దేశములోని బారాదరీ మొదలగునవియును నేటివరకున్నవి. కీర్తి పటిమ దేశమంతట వ్యాపించియున్నది.

హదీఖతుల్ ఆలం అను గ్రంథము సన్ 1214 హిజిరీ (A. D. 1796) లో రచియింపఁబడినది. పిమ్మట సన్ 1266 హిజిరీ (A. D. 1848) లో హైదరాబాదు పట్నములోని గతించిన సిరాజుల్ ముల్క్ బహాదరు అనునతని అచ్చుకూటములో లిథోగ్రాఫు (Lothographed) గా నచ్చువేయంబడినది. సిరాజుల్ ముల్క్ బహద్దరు సర్ సాలార్ జంగునకు పిన తండ్రి.

పై హదీఖతుల్ ఆలం అను గ్రంథము రెండు ఖండములుగానున్నది. అందు మొదటిఖండములో కుతుబుషాహీ ప్రభువుల చారిత్రముండును. ఇది 415 పుటల గ్రంథముగనున్నది. ఇక రెండవఖండములో ప్రస్తుతపు హైదరాబాదు ప్రభువులగు నవాబు నిజాముల్ ముల్క్ వంశస్థుల చారిత్రముండును. ఇందు 397 పుటల గ్రంథమున్నది.

పై గ్రంథమునుండి యెత్తివ్రాసిన సంగతులు.

1. రెండవఖండములో సన్ 1169 హిజిరీ (1751 A. D.) సంవత్సరములో జరిగిన వృత్తాంతములు వ్రాయుచు, 231 పుటలో 3-4-5 పంక్తులలో ఫ్రెంచివారి తరపు గవర్నరగు మూసాబూసీయొక్క వృత్తాంతము వ్రాయుచు "విజయరామరాజు యెల్లప్పుడు 1,00,000 "లక్ష" కాల్బలమును, 2000 (రెండువేలు) గుఱ్ఱపు దళమును, అగ్నివర్షము గురియు శతఘ్నినిచయంబును, గలవాడనియును, పర్వత సమానములగు (100) నూరేనుగులు ప్రభుని వెంటనుండు ననియు వ్రాసి అనంతర "యీతనికిని 700 వెలమల కాల్బలముగల వెలమవంశస్థుడగు రంగారావు జమీన్దారునకును, కొన్ని యుద్ధములు

జరిగినని అనియును తరువాతనము రంగారావు జమీన్ దారుతో యుద్ధము చేయుటకుగాను విజయరామరాజు మూసాబూసీని వెంటబెట్టుకొనిపోయి రంగారావుతో యుద్ధముచేసి అతని సర్వమువారినందరిని నరికివేసెను” అనియున్నది.

పై వృత్తాంతమును సూచించుటకు బూర్వము 231 పుటలో 9-9 పంక్తులలో నీ క్రిందివిధంబుగ వ్రాసి. ఎట్లన్నను :—

“వెలమలలో నాలుగు వేలమంది యును యుద్ధసమయములో రాజుయొక్కయును, ఫరంగీయొక్కయు సేనలను గ్రంయుమీదమీ వేసి. అనేకులను జంపి ఆ యుద్ధములో దాముగు హతులైరి.”

Note.—ఇక్కడ ఫరంగీ పాదుషా వ్రాసిన దానికి ఫ్రెంచివారి సేన యనియును, రాజు సేనలనగా విజయనగర సంస్థానాధిపుడగు విజయరామరాజు సేనలని యర్థము.

2. ఇక ఇందుననే గ్రంథములో పుట 242 8-9 పంక్తులలో సన్ 1172 హిజరీ (17:4 A. D.) లో జరిగిన వృత్తాంతము. యిట్లున్నది వ్రాసి :—

“మూసాబూసీ జుల్ఫికార్ జంగును ఆనందరాజుతో యుద్ధము చేయుట కేర్పరచెను. ఆనందరాజు తనవద్దను 1,00,000 కాల్బలమును, 1000 గుఱ్ఱములను నుంచికొనియుండెను. ఇంగ్లీషు సర్దారుల సహాయముచేత స్వతంత్రముగా వ్యవహరించుచుండెను” అని.

Note :—యీ ఆనందరాజు అనునతడు విజయరామరాజునకు కుమారుడును, అతని సింహాసనమును అతని అనంతరమందినవాడునై యున్నాడు.

పై కథయునవిస్మృతి ఆనందరాజు ఫట్టేపూర్ స్థలమున జరిగిన యుద్ధమున జుల్ఫికార్ జంగు అను సర్దారునితో యుద్ధము చేసి అతని నక్కడనుండి రాజమహేంద్రవరమునకుం దరిమి, అతని సంబంధములగు నేమంగలు, ఫిరంగులు, తోషాఖానా, జవాహిర్ ఖానా యింతరములైన అన్ని కార్ఖానాలను తన స్వాధీనము చేసుకొనిరి.” అనియు వ్రాయంబడి యున్నది.


Note :—పై వృత్తాంతమంతయు హదీఖతుల్ ఆలం అను గ్రంథమునుండి విజయనగర సంస్థాన మీర్ మున్షీయగు సయ్యద్ ముస్తఫా హుసేన్ వలన నెత్తి వ్రాయంబడి ఆ 1893 సంవత్సరములో ముద్రించి ప్రకటింపంబడినది. అది ప్రస్తుతములో నావలనం దెనుగింపఁబడినది.

గురుజాడ - శ్రీరామమూర్తి.



నెం ౧౮.

౭౮ రాజా గజపతీ శ్రీ ఉదేభాణజీ పత్రాసి.



శ్రీ రామ జీ.


* ఏకలింగజీ.

స్వస్థి శ్రీ బనారసు పుణ్యస్థానమందు, లోకప్రసిద్ధమగు, సర్వోపమలయారిన, రాజా గజపతి శ్రీ వృకేభాణజీ, వారికి ఉదయపురమునుండి, సవాయిశింగు, వ్రాయుచున్నారు. నమస్కారములు. యిక్కడి సమాచారము. శ్రీ హారికరటాక్ష వీక్షణమునలన కుశలము, తమకు సదా, ఆరోగ్యము పుండవలెను. అందు మా మీద పరిమానంపమప్రగా, తమరు వా స్థలు, సదా దయవుంచుచునే యున్నారు. ఆ ప్రకారమే యెల్లప్పుడు నుంచవలెనును. తరువాత తమరు శ్రీవారికి పంపిన నజరు ఒక ముస్తాబు, నగ, గుర్రము, రూపాయిలు పదివేలలో రెండు వేలు నగదు సప్పించినారు. యెనిమిది వేలకు నగి నిప్పించినారు. వాటికి సాహుకారు వడ్డీ వలన నష్టము తగులుచున్నది. కనుక ఆ రూపాయిలు సాహుకారునకు సం కించి రసీదు పంపవలెను. తమకు తెలిసిన యెడల రూపాయి లిన్ని రోజులవరకుండి పోవు. తమ కొరకును ప్రతిదినమున లేదు కాబోలు. మరియును, తమరు మా వంశము పిల్లలయి యున్నారు. మేము చెప్పిన మాటలలో సందేహమేమియు లేదు. యిక్కడనుంచి బావా అచలదాసజీ వచ్చుచున్నారు. ఆయన యీ యంశమునుగూర్చి మనవి చేయుచున్నారు. మరియు తమరు మాతో సంబంధములను గురించి శ్రీవారికి మనవి చేసియున్నప్పటికి, మేము, తమతో వంశావళి సంబంధపు కాకితములను గురించి మాట్లాడగా ఆ కాకితములు యిక్కడ లేవనియును, దేశములో నున్నవనియును తెప్పించి కాగితము పంపుతామనియును అనిన కాకితములు, యీ రోజువరకు, అంపలేదు. అవి వచ్చినట్లున్న యెడల పంపవలెను. యిక్కడి కాకితములుకూడా చూచి యెక్కడెక్కడ సంబంధములు చేయవచ్చునో తమపేర వ్రాయడమవును. అయితే తమరు మావల్ల యిక్కడి పిల్లలుగా (యిక్కడి వంశస్థులుగా) యెంచబడుచున్నారు. కార్య విశేషములను తెలుపు కాకితములు వ్రాయుచు నుండవలయును. యిక్కడ తమ అధికారమునకు సర్వ స్వేచ్ఛ, సంవతు ౧౮౫౩ భాద్రపద బహుళ ౧౩. శ్రీ॥ శ॥ ౧౭౩౬.

* ఈ నామము ఏకలింగజీకిని ఆ స్వామికి మంత్రులుగా యెన్నబడు రాణావారికినిగూడ ప్రయోగింపబడు వాడుకగలదు.

నెం ౨౭ రు.

౨౮ రాజాశ్రీ శ్రీగజపతి [illegible] నారాయణ [illegible].



శ్రీ రా మ జీ.

* ఏకలింగజీ.

స్వస్తిశ్రీ బనారస్ శుభస్థానమందు. లోక ప్రసిద్ధమగు సద్గుణములతో కూడిన, [illegible] ఉదయపురమునుంచి, [illegible] మున్నారు, నమస్కారములు [illegible] సమాచారము శ్రీ [illegible] [illegible] వ్రాసిన [illegible] అందినది. అందులో సంగతులు బోధ అయినవి [illegible] విజయ [illegible] (౧౯[illegible]) [illegible] జీరావత్ వారి కాలముకంటె ప్రాచీన కాలమునకు సంబంధించినది. [illegible] ముకలిసినది. ఇక వివాహ సంబంధముల విషయమైతే, ఝాలా, చహ్వాణ, [illegible], సోలంకి, [illegible], [illegible] [illegible] సామంతుల [illegible] వివాహసంబంధములు, [illegible] వారితో [illegible], అట్టి సంబంధములు, చేసుకోవచ్చును. ఇందుకు సంశయము, [illegible]. తెలుసు [illegible] [illegible] యున్నారు. అది మా ద్వారా తెలిసినను. తమరును సంతోషించవలెను. తమరు [illegible] చునుండవలెను, తక్కిన సమాచారములన్నిటిని పురోహిత్ సూర్యనారాయణ శాస్త్రి తెలియపరచుచున్నారు, సంవత్ ౧౯౮౪ కార్తిక శుద్ధ 3. శ్రీ ॥ ౧౯[illegible].

శుభమస్తు అవిఘ్నమస్తు

శివాభ్యాం నమః శ్రీగురుభ్యో నమః

శ్రీకృష్ణవిజయము.

శా॥ శ్రీవాణీవనితాదిదేవరమణీ సీమంతసంసక్తము । క్తావారంబుపదారవింద నఖచంద్రశ్రేణిధారా ఘృణీ । టీవృత్తింగడియించనర్చుజయవాటీస్థానదుర్గామహా । దేవిన్ భక్తి భజింతుదన్నుతదయా దృష్టిప్రసారాప్తికిన్ ॥ ౧ ॥

సీ॥ సన్నుతాశ్రితులకుఁ దద్ధర్మమిచ్చుటకేమొ జైవాతృకావతంసత వహించు । శరణాగతులకుదచ్ఛర్య హూర్పుటకేమొ యచలధర్మఖ్యాతినధిగమించు । సేవకశ్రేణికాసిరియొసంగుటకే మొగురుతరానంతసద్గుణమువూను । నాత్మీయజనులయందధిఘటించుటకేమొ యతనుభూతిప్రాప్తినతిశయిల్లు । ననుచుబ్రహ్మాదిదేవతలాశ్రయింతు । రేమహాత్మునినా పార్వతీశ్వరుండు । సరసమత్కృతిలతనయాసారసార । సేచనముచేతఁజిగురెత్తఁజేయుఁగాత ॥ ౨ ॥

చం॥ ముసహరమేలవారిచర మూర్తియుగంబుధరించితన్పునిం । బిరయడుగంగనీవిపుల నేత్రయుగప్రపదాంచితాకృతుల్ । నిరతమునామనోబ్జమున నిల్పఁగనేనిటులైతినంచునా । తరుణికపూర్వమైనప్రమదంబుఘటించు హరిన్భజించెదన్ ॥ 3 ॥

సీ॥ కెంపుగానిర్దంపుకెంపుగుల్కెడుమోవి భవ్యవిద్రుమవిడంబమునుజూప । వదనేందుబింబభాస్వన్మందహాసంబు డిండీరఖండపాండిమమునువూన । నతికృశోదరభాగగతవళీనిచయంబు మృదుపీచికావళిమేలుదెలుప । కబరీభరోన్నతాకారవిశేషంబు జలపానకరఘనచ్ఛాయనెరప । జనసుహాలికధరియించిసకలభాగ్య । సముదయంబులకాశ్రయస్థానమైన । కమలకమలాయతాక్షిమత్కావ్యరచన । యందునొసరించుగాతసాహాయ్యకంబు ॥ ౪ ॥

ఉ॥ మినిసితద్యుతుల్ గదిసి మీదురమైనకరాగ్రకీరమున్ । యాసనురాళమున్ సమత నందివిభేదమెఱుంగరానిచో । నాననబాహుసంఘట ననారయుపల్కువెలందికున్ముఖుం । డైనగుధాతమత్కృతి కుదారచమత్కృతిగూర్చుగావుతన్ ॥ ౫ ॥

సీ॥ తనయానమబ్బెసంబొనరించునదివోలె నంచనాహానవృత్తిననుసరింప । తనవచోరచనకైకొన గోరుపైఖరి చిలుకవాస్తంబుపై చెలువుగులుక । తనకపోలరుచియాచనకుడగ్గురీతి బాలేందు రేఖపాటించెలంగ । తనపదశ్రీవొందదగువాంఛగన్నట్లు తెలిదమ్మిపేరమైకొలువుసేయ । వెల యువాణిప్రవాళసల్లలితపాణి । సైతకశ్రోణిమేచకజలదవేణి । వినతగీర్వాణిముఖ్యాస్యవిరచ నావి । శేషములయందుసస్తశ్రేణిగూర్చు ॥ ౬ ॥

చం॥ శిరసునవేందుజూచుకొని చెల్వుగవత్సరిపూర్తివాంఛచే । హరునిజటాంతరంబుగన నందుసు ధాకరరేఖజాహ్నవీ । ఝషమునడాగదజ్జలము సర్వముపానముసేసితల్లికిన్ । గురుసరసమ్మదం బుసమకూర్చుగణాధిపునాశ్రయించెదన్ ॥ ౭ ॥

సీ॥ ఘనమనోజవసత్త్వకలితుడయ్యువిచిత్ర పరమనోజవసత్త్వకలితుడగుచు । ననుగ్రతేజోజన్మయుక్తి గైకొనియు మహోగ్రతేజోజన్మయుక్తుడగుచు । భావికల్పకమూర్తిబ్రఖ్యాతిగనియుబ్ర భావికల్పకమూర్తిభవ్యుడగుచు । నక్షజయారంభుడయ్యుసహస్రాక్ష జయదక్షవైభవశాలియగు చు । నొక్కచరితంబుగన్నపెక్కొక్కచరిత । మధికవిఖ్యాతికరముగానలరుదేవు । నతికృపాపూర్ణ భావుమహానుభావు । నాశ్రితవిధేయుభజియింతునాంజనేయు ॥ ౮ ॥

ఉ॥ పాదములన్నియుండనదు పాదములై చెలువొందసుందర । శ్రీదళుకొత్తుశృంగములు శృంగ ములై కనుపట్టుచుండగా । మేదురజంగమాకృతిని మీరినకావ్యధరంబువోలె । నామోదముసే యుచున్ శివుని మ్రోలవసించుగవేంద్రుగొల్చెదన్ ॥ ౯ ॥

సీ॥ సద్వంశసీమభారద్వాజమునిగోత్ర కలశపారావారకైరవాప్తు । నార్యసమ్మతవిశిష్టాద్వైతసి ద్ధాంత నవసుధాస్వాదనానందహృదయు । హరిపదాంభోరుహధ్యానైకకార్యస చాతుర్యసింగరా చార్యపౌత్రు । వినమజ్జనవ్రాతవృజినాపహీమత్త కరిసింహానరసింహాగురుకుమారు । సత్యసంకల్పు నిజశిష్యజననికాయ । వరదుతిరుమలపెద్దింటివంశభవుని । నిపుడుసద్భక్తిభజియింతుహృదయని హిత । మారగురుడైవసంపత్కుమారుగురుని ॥ ౧౦ ॥

సీ॥ ఆదిమకావ్యరామాయణవిరచనా ధేయవైభవునివల్మీకభవుని । బహుళవేదవిభాగపరికల్పనాన ల్ప ధీసారుసత్యవతీకుమారు । నుపమాద్యలంకారయుతలోకవిశ్రుత ఘనకవిత్వవిలాసుఁగాళి

దాసు । కవిచకోరానందకరవాక్సుధాసమా । శ్రయచంద్రుభవభూతిసత్కవీంద్రు । భాసవినిమా
ఘుబాణుమయూరుచోరు । దండిశ్రీహర్షునాత్మీయదర్శనకర । వివిధమహాసనికరకవిత్వదాన ।
చణుసుఖాంభోజభోజునిసంస్తుతింతు ॥ ౧౧ ॥

ఉ॥ నన్నయభట్టుసత్కవి జనస్తుతుఁడిక్కనయజ్వఁగీర్తిసం । పన్నుని నెఱ్ఱప్రగ్గడను భాస్కరుసోము
నివీరలాదిగా । మున్నుఁబ్రసిద్ధిగన్నకవి ముఖ్యులనందరవర్తమానులన్ । సన్నుతిజేతుఁదన్మృదు
విశాల దయార్ద్రవిలోకనార్థినై ॥ ౧౨ ॥

సీ॥ పాటచ్చరులరీతిబరసంగృహీతార్థ హరణాభిలాషంబయుండువారు । నయనిషేధులభంగినానాప
దన్యాసముల సంశయాప్తిచేనలయువారు । పతితాగ్రణులయట్లబహుస్పృశ్యసియమముల్ విడి
చియేమియుసిగ్గుబడనివారు । నతిదరిద్రులలీలనాజన్మమును నలంకారవిశేషముల్ గననివారు ।
కుకవులన్నసమాఖ్యగొందరవని । వారినందరప్రార్థింపవలయునిపుడు । సరసమత్కావ్యర
చనాశ్రవణవేళ । మౌనముభజించుకొఅనునాస్థానులందు ॥ ౧౩ ॥

వ॥ అని ఇష్టదేవతా గురుపురాతనాధునాతన కవి నమస్కారంబును కుకవి తిరస్కారంబును
గావించి ॥ ౧౪ ॥

సీ॥ ఏవంశమునకుద్రయీవల్లసీయుడౌ కమలబాంధవుడాదికర్తయయ్యె । నేవంశమునకునభీష్టదేవత
నీలగళురాణిబెజవాడకనకదుర్గ । యేవంశమునవుదయించి మాధవవర్మఖ్యాతిగాఁగురియించెఁగ
నకవృష్టి । యేవంశమునవుదయించువారలు క్షత్రవంశోద్భవులకెల్లవందనీయు । లట్టిశ్రీపూసపా
టిమహాన్వయమున । గలశవారాశిచంద్రునిగతిజనించి । కీర్తిగాంచినగోపాలకృష్ణరాయ । పా
ర్థివేంద్రునితమ్ముభూపాలకుడను ॥ ౧౫ ॥

క॥ బెజవాడకనకదుర్గా । భజనాధికపుణ్యయోగభావితకవితా । నిజచాతుర్యకవీంద్ర । ద్విజవరసం
తోషజనకవిజయోన్నతుడన్ ॥ ౧౬ ॥

గీ॥ ఏనొకచమత్క్రియాభవ్యమైన నవ్య । కావ్యమొనరించిభూవరాగ్రణులుమెచ్చ । నవనినాచంద్ర
తారకఖ్యాతిగనుట । కుల్లమునగాతుకముగాంచియొక్కనాడు ॥ ౧౭ ॥

సీ॥ శ్రోత్రియులందునధికవిశ్రుతులందు సుర్వీసుపర్వవర్గంబులాశీర్వదింప । కృతులందుఘనచమత్కృతులందు కవివరుల్ మృదులకావ్యంబులమేలుదెలుప । సుతులందుసకలసమ్మతులందు మంత్రులువివిధకార్యస్థితుల్విన్నవింప । నతులందుకౌతుకోన్నతులందు పరరాష్ట్రపతులుసేవాకాంక్షబరిచరింప । భటులుబిరుదాంకపరనారభటులువీర । భటులుశాత్రవభంజనోద్భటులుహాస్య । పటులుహితోపకారాదిలంపటులుచటుల । నటులుసురలమ్మహేంద్రుగన్నటులుగొలువ ॥ ౧౮ ॥

సీ॥ సరసగానంబులుచంద్రాననాలాస్య విధిశాపధానముల్ వినుచుగనుచు । శాస్త్రవాదంబులుసంగతబహుళమల్ల విద్యావినోదముల్ వినుచుగనుచు । సత్కావ్యసారముల్ శరణాగతార్తి వినతిప్రకారముల్ వినుచుగనుచు । నీతియోగంబులున్నృపులుపంపిన యుపాయనఘనాభోగముల్ వినుచుగనుచు । కరమువినయపుటాలపునఁగదిసిచరణ । కమలయుగళముపయిదమకరములిడుచు । కరములిడుచునుదరలెడుదొరలనెనరు । దనరుపల్కులననుపుచుదయదనుప్రుచు ॥ ౧౯ ॥

సీ॥ చంద్రాననాకరచామరద్యుతులు దద్దరహాసరుచులుసుడదబడంగ । ప్రణతారిముకుటహారప్రభల్ పదనఖచ్ఛాయలునిర్విశేషతవహింప । ధర్మపాంచాలికాప్రకరంబుసే వకప్రమదాజనంబునైక్యముభజింప । బహుళకర్పూరదీపప్రభల్ జనవస్త్రధాళధళ్యములభేదంబునొంద । కిడిదివేల్పులుభజియించగాసుధర్మ । యందువసియించినట్టిపురందరుండె । యితడనుచుసద్సుకాంభోధినీదు మనుజులెన్న పేరోలగమ్మునన్నున్న వేళ ॥ ౨౦ ॥

సీ॥ శైవవైష్ణవయోగసాంఖ్యాదిమతశాస్త్ర తత్త్వవిచారవాదములగొంత । మనుపరాశరముఖ్యమహామునికృత స్మృతిగ్రంథార్థనిర్ణయాకలనగొంత । యాంధ్రగీర్వాణభాషారూఢనవకావ్య చాతుర్యలీలానుభూతిగొంత । సూర్యచంద్రాన్వయక్షోణీరమణకీర్తిజనకచారిత్రప్రశంసగొంత । తరుతటాకాగ్రహారసంస్థాపనాది । ధర్మసంగ్రహమహిమగీర్తనలగొంత । సమయమరుగుచునుండనాసభ్యలందు । నుచితమైనట్టిప్రస్తావమొకటియైన ॥ ౨౧ ॥

ఉ॥ రాజకులంబునందొదమి రాజ్యవిభూతిఁజెలంగుమర్త్యుఁడీ । భూజనులెల్లసంతసిల పుణ్యయశోధనసంగ్రహంబుచే । రాజిలకున్ననట్టియుడ రంభరికన్నవనాంతరంబులో । భూజములేలమేలుమృగముల్ ఖగముల్ జనులూహచేసినన్ ॥ ౨౨ ॥

చం॥ బలిశిబియున్నృగీరథుడు భార్గవరాముడు రామచంద్రుడు । న్నలుఁడు దిలీపుడున్నృగుడు నాహుషి
యుఁ మొదలైనయట్టిరా । జులుజనియించి ధాత్రిని యశోధనమొక్కడు శాశ్వతంబుగాఁ । దల చి
యొనర్పరేబహు విధంబులదుష్కరపౌరుషోన్నతుల్ ॥ ౨౩ ॥

తే॥గీ॥ ధరణినీదృశమగుయశోధనముసంగ్ర । హించుటకుపాయముల్గలవెన్నియైన । నందులోపలము
ఖ్యంబులౌఁజునొకటి । తరుగణంబులలో దేవతరువులట్లు ॥ ౨౪ ॥

తే॥గీ॥ సుతనిధితటాకధారుణీసురవివాహ । కృతివరోద్యానదేవతాగృహములనని । సప్తసంతతులనగఁ
బ్రశంసగాంచు । కృతియయిన్నిటిలోనవన్నెసరంబు ॥ ౨౫ ॥

ఉ॥ ఒక్కెడనిల్పనక్కడనె యుండును దేవని కేతనాదులౌ । చక్కనియైదుసంతతులు సత్కృతియ
న్నదిధర్మచాతురీ । వాక్కమనీయతన్బుధులు వర్ణనసేయగనంతనంతనల్ । దిక్కులసంచరించు
చును దీర్ఘయశంబొనరించుఁగర్తకున్ ॥ ౨౬ ॥

సీ॥ వాల్మీకిరచితకావ్యమునగీర్తికినెక్కె శ్రీరామచంద్రునిపౌరుషంబు । వ్యాసుకృతభాగవతవర్ణిత
ములయ్యె దైత్యారివివిధావతారకథలు । భారతసంహితాసారోదితములయ్యె కౌరవపాండవ
గౌరవములు । నానాపురాణసంతానసూక్తములయ్యె పూర్వరాజులమహాద్భుతచరితలు । గాన
నాచంద్రతారకంబైనకీర్తి । వైభవముఁబొందగోరెడువారికెల్ల । రసికసంభావ్యనవకావ్యరచనక
న్న । నన్యమైనట్టియొకయుపాయంబుగలదె ॥ ౨౭ ॥

వ॥ అని యన్యోన్యానులాపలీలాపరులైన యాసభ్యులలోన సుధీయహితులు సన్నిహితులునైన
విద్వజ్జనులు మానుకవచనంబాలోకించి యిట్లనిరి ॥ ౨౮ ॥

చం॥ జనవరచిత్తగించితివె సభ్యులపల్కులయర్థమంతయున్ । ఘనతరకీర్తిశాశ్వతముగా భువినిల్పగఁ
గోరువారికిన్ । వినుసుకవీంద్రులందరును విశ్వజనీనమటంచుమెచ్చగాఁ । దనరెడునొక్కస
త్కృతి వతంసముచేయుటయుత్తమయ్యెడిన్ ॥ ౨౯ ॥

వ॥ అదిగావున ॥ 30 ॥

సీ॥ నిలిపితివిలయందు ఫలపుష్పసామగ్రిఁ గన్నయుద్యానంబులెన్నియైనఁ । గావించితివినిత్యపావనామృతతుల్య జలతటాకప్రతిష్ఠాపనంబు । కట్టించితివినవ్యకైలాసగిరితుల్య మహనీయదేవతామందిరంబు । లుర్వీసుపర్వులకుద్వాహములు సేసి తనియించితివిభూమిదానములను । పథికజనములమృష్టాన్నపానదాన । తర్పితులఁజేసిబహుపుణ్యధనమునీవు । సంగ్రహించితివయ్యశాశ్వతముగాఁగ । భాసురౌదార్యతమ్మభూపాలవర్య ॥ ౩౧ ॥

సీ॥ కాకతీయాన్వయకలశాబ్ధిచంద్రుని మహితసద్గుణకోటిమందపాటి । కృష్ణరాయనిపుత్రి కేవలభాగ్యలక్షణ లక్ష్మితక్షమాగుణధరిత్రి । తిమ్మప్పదేవియుధార్మికాగ్రణి మందపాటిశ్రీరఘుపతిపార్థివేంద్రు । తనయజగ్గపదేవియనఁగఁబాతివ్రత్య ధర్మనిర్మలగుణౌదార్యశీల । నాయరుంధతితోననసూయతోడ । సాటియగుదురువీరనిసకలబంధు । వరులువర్ణింపఁగీర్తిగాంచిరిదయాని । ధానమతులైనయట్టినీధర్మసతులు ॥ ౩౨ ॥

తే॥గీ॥ మహితసద్గుణరత్నసామగ్రిచేత । జగతివెలసినయవ్వధూయుగమునందు । కనకదుర్గామహాదేవి కరుణచేత । శౌర్యయుతులైనసుతులఁగాంచంగఁగలవు ॥ ౩౩ ॥

వచనము.

మఱియు శ్రీమన్మహామండలేశ్వరుండును, మహీమండలరాయండును, మన్నెసురత్రాణుండును, దర్భజసకలశరాకాశశాంకుండును, హేసబిరుదగండాంకుండును, ధారాపురీగహనదావధనంజయుండును, గండధనంజయుండును, మేదినీరాయమృగవేటకారుండును, వీరకేదారుండును, కృష్ణవేణీజలక్రీడావినోదపరాయణుండును, ఖడ్గనారాయణుండును, దుర్జనాయకకులకులాచలకంఠీరవుండును, రణరంగభైరవుండును, మాళవరాజమస్తకశూలంబును, కర్ణాటరాజకందకుద్దాలంబును, వైరిరాజోరగవైనతేయుండును, శౌచగాంగేయుండును, వీరసేతుప్రతాపభానుండును, వామఛురీధరుండును, నెల్లూరు యలమంచిలి కంచి దేవగిరి చూరకారుండును, ఆంధ్రకటకవజ్రప్రాకారుండును, మానగోవింద నామధేయుండును, కుంతళాంతేయుండును, విజయవాటికాసింహాసనాధ్యక్షమాధవవర్మాన్వయలలాముండును, ఘోరాహవభీముండును, కనకదుర్గాప్రసాదలబ్ధవైభవుండును, గరుడభైరవధ్వజప్రాభవుండును, కొలిపాకపురీధవుండును, సహకారబాంధవుండును, ద

శలతుహయాష్ట సహస్రగజవల్లభుండును, మల్లికావల్లభుండును, లాటభోటచోళగౌళాదిరాజపుర
సర్వస్వాపహారుండును, పరిచ్ఛేదివంశాభరణంబును, బిరుదరాయరాహుత్త వేశ్యాభుజంగుండు
ను, కల్యాణరాజదుర్మద విభంగుండును, సేతుసీతాచలాస్తోదయాద్రివిరుద శాసనస్తంభవిభ్రా
తుండును, భారుహమన్నెగండ పెండేరవిరాజితుండును, కళింగరాయప్రళయకాలాగ్నిరుద్రుండును,
కిమిడిరాయమానవిభాళుండును, గుంగిమంగితలగుండుగండండును, మండలీకరగండండును. కప
వాలరుద్రుండును, విమతవీరభద్రుండును, బల్లాడగోధూమఘట్టనఘరట్టుండును, భోజరాజమనోబాధ
ట్టుండును, చాళుక్యరాజరాజ్యస్థాపనాచార్యుండును, ఒడ్డియరాయమీనజాలికవర్యుండును,
జలదుర్గదీవిమన్నియనివేశుండును, స్థలదుర్గకేతవరపట్టణాధీశుండును, వనదుర్గమొగలితుర్రప
భుండును, నగదుర్గానంతగిరివిభుండును, యేలరాయరక్కసరాయండును, తెల్లదలాటరాయం
డును, ననంప్రసిద్ధంబులైన భవదీయవంశ్యుల బిరుదంబులన్నియు నీయందయన్వర్థంబులై యను
న్నవదియునుంగాక ॥ ౩౪ ॥

సీ॥ పడగలెత్తెడువారిబడగలెత్తెడువారి భువనంబుగననాసపూనఁజేయు। పగలువాయనిమూకపగ
లువాయనిమూక చెలికానిపురములోఁ జెలఁగఁజేయు। మొరయసేర్చినవారిమొరయసేర్చినవారి
నికటంబునకుఁజేరినిలువఁజేయుఁ। బ్రమదోక్తిగలవారిఁబ్రమదోక్తిగలవారి నిలయాంతరమునం
దునలరఁజేయు। నిత్యధర్మసహాయమానీకరాసి। యాహవమునందునుచితకృత్యంబెపూని। భా
గ్యయుతపూసపాటిగోపాలకృష్ణ। రాయవిభుతమ్మభూపఁయుగ్రప్రతాప ॥ ౩౫ ॥

సీ॥ అనిమేషవృత్తిగైకొనువారినిరసించి యనిమేషవృత్తిగైకొనెడువారు। కౌశికసఖ్యంబుగాదని
నిరసించి కౌశికసఖ్యంబుగాంచువారు। సద్యోవివాసులైచనుటహైన్యంబని సద్యోవిమానులై
చనెడువారు। జీమూతభాగ్యంబుఁజెందుటతగదని జీమూతమార్గంబుఁజెందువారు। నగుదురు
రణాగ్రభూమినీయహితనృపులు। గదిసిభేరీమహారవాకర్ణనమునఁ। జిత్తములమెత్తనై భ్రాంతిఁ
జెందిరేమొ। ప్రకటభుజశౌర్యతమ్మభూపాలవర్య ॥ ౩౬ ॥

సీ॥ అరికదంబంబులత్యానందమునఁజూడ కుచలసత్వంబుగైకొన్నవారు। మీాలనవత్వంబుమెలుగా
గ్రహియించు కన్నులలౌల్యంబుగన్నవారు। నథరాతిరాగమహాశ్చర్యకరవృత్తి ననయంబుత

న్వంగులైనవారు । నతులితంబుగ నబలారూఢిగనన్నట్టి గతులమందత్వంబుగన్నవారు । నైరిస
మరాగ్రభూమినీయహితనృపులు । మగతనముమాని భయమూనిమగువతనము । వారితంబుగఁగై
కొన్నవారలేమొ । ధర్మయుతకృష్ణరాయేంద్రుతమ్మభూప ॥ ౩౭ ॥

చం॥ అరులురుసాహసాప్తిసమరావనినీకెదిరించియంతటన్ । దరులయిపోవనట్టిచరితంబది పండితు
లూహసేయగా । నరుదగుదాదులై తగను దంచితతావకకీర్తికన్యకల్ । జరసమయంబుపోవఁగా
ముసేయు విధంబయితమ్మభూవరా ॥ ౩౮ ॥

సీ॥ జయవాటికాపురీసంశ్రయదుర్గా మహాదేవికరుణనీయందకలదు । సుజనులెన్నఁగఁ గీర్తిసుకృతంబు
లార్జించు నభిలాషమెపుడునీయందకలదు । వంశ్యులనెల్లఁ బావనులఁ జేయుదునన్న యధికయ
త్నంబునీయందకలదు । కావ్యసారాసారగౌరవనిర్ణయో దంచితప్రజ్ఞనీయందకలదు । సత్య
వచనసదాచారసౌమనస్య । సాధుసాంగత్యసౌశీల్యసదయభావ । సరసతాసత్వబాహుళ్యసాహ
సశ్రీ । యాదిసుగుణంబులెల్లనీయందకలవు ॥ ౩౯ ॥

ఉ॥ కావునపూర్వపుణ్యకథ కావ్యముగా నొనరించియిష్టమౌ । దేవతపేరనంకితము దీనిధివై యొనరిం
చితేనియున్ । బావకకీర్తిచంద్ర కలధౌతములౌ దిశలెల్ల వంశ్యులుం । బావనులౌదురందరును
పార్థివశేఖరతమ్మభూవరా ॥ ౪౦ ॥

ఉ॥ సంశయమేలయిచ్చటను సర్వగుణాధికులైన మట్టినీ । వంశమునభూవరుల్ సుకృత వంతులుగావు
ననందునీవుదే । వాంశమునంజనించి చరితార్థులఁజేసెడువారినెల్లతి । గ్మాంశుకులావతంస స
మరార్జనయర్జునకీర్తివైభవా ॥ ౪౧ ॥

చం॥ హరివివిధావతారముల యందుఁబ్రశస్తముకృష్ణమూర్తియు । క్కరివరదుండులోకములు గావ
సురేంద్రుడువిన్నవింపఁగా । నరకునిసంహరించి లలనామణులన్ బదియారువేలమున్ । బరిణయ
మైనయక్కథ ప్రబంధముగా నొనరింపఁగాఁదగున్ ॥ ౪౨ ॥

కం॥ అనుసభ్యులవాక్యంబులు । వినినామదిలోనితలపు విబుధులవచనం । బును నొక్కటయ్యెనగునని ।
యనుమోదాపూరితాంతరాత్ముడనగుచున్ ॥ ౪౩ ॥

వ॥ తదనంతరంబునఁ దాంబూలసుగంధాదిప్రదానంబుల సందరబహూకరించి యథోచితంబుగా నని చి, ననిచిన కౌతుకాంకురంబు పెఱుఁగ, నారాత్రిగడపి, మఱునాఁడు కల్యకరణీయంబులుదీర్చి దేవ పూజాగృహంబుఁ బ్రవేశించి, యిష్టదేవతాభజనానంతరమునఁ, జకోర్ణితకావ్యంబనుమౌక్తికహారం బునకు నే దేవతారత్నంబు నాయకరత్నంబగునో యనుతలంపు సేయుచున్న సమయంబున ॥ ౨౦ ॥

సీ॥ సరసకటాక్షవీక్షణవశీకృతభర్గ, శరణాగతౌఘరక్షణనిసర్గ, । నిజభక్తలోకతృణీకారితస్వర్గ, య ఖిలయోగీంద్రదత్తాపవర్గ, । భ్రూచలనాధీనభువనత్రయీసర్గ, స్వజనసందర్శితజ్ఞానమార్గ, । పరి చరీకృతహరిబ్రహ్మాదిసురవర్గ, సమదదైత్యాననజలజమార్గ, । సహజచాపలకలితవిశాలనయన । వికసితాకారసిజితచకితమార్గ, । శాంభవాచారసారవిస్రంభరహిత । జననిచయదుర్గ, జెజ వాడకనకదుర్గ ॥ ౨౧ ॥

సీ॥ పదివేలబాలార్కు లుదయమందినయట్లు దిశలఁ గ్రమ్మెడు దేహదీప్తితోడ । తొగ రేఁడు తనకందుఁ దొ లఁగి వచ్చినయట్లు మురువుగుల్కెడు నవ్వుమోముతోడ । ముకుళితాంజలులైన సకలదేవతల పై కరుణ చల్లెడు చూపుగములతోడ । శంబరాసురవైరిజయలక్ష్మికొజ్జమై తనరు నిక్షుప్రజక్కఁదన ముతోడ । మున్నరవుఁ గ్రొత్త మెఱుఁగులుఁ గ్రుమ్మరించు । చారుమాణిక్యభూషణచ్ఛటలతోడ । నిశ్చలంబైన మన్మనోనీరజాత । కర్ణికామధ్యసీమ సాక్షాత్కరించె ॥ ౨౨ ॥

వ॥ అయ్యవసరంబున సర్వాంగీణపులకాలంకృతశరీరుండనై యే నమ్మహాదేవి నిట్లని స్తుతియించితి ॥ ౨౩ ॥

సీ॥ జయవాటికాపురస్థానవిరాజితే దేవేంద్రపూజితే తేనమోస్తు । జితసుధామధురిమస్మితపూర్వభా షణే ధృతచంద్రభూషణే తేనమోస్తు । పరిపక్వమృదుబింబతులితాధరాధరే త్రిగుణలీలాధరే తేన మోస్తు । శారదాప్రముఖనిర్జరవధూవందితే త్రిపురారినందితే తేనమోస్తు । దివ్యమౌక్తికహా రిణి తేనమోస్తు । మానిహృదయాబ్జచారిణి తేనమోస్తు । దితిసుతచమూవిదారిణి తేనమోస్తు । దీనదైన్యాపహారిణి తేనమోస్తు ॥ ౨౪ ॥

దండకము.

శ్రీమత్త్రిలోకైకనాథే, మహాదేవి, దేవాంగనానీతకల్యాణకంజాతకల్పప్రసూనావళీపూజితోదా రపాదారవిందే, నమస్తానిబృందే, ఘనశ్యామధమ్మిల్లభారోపరిప్రోల్లసన్మల్లికాగుచ్ఛశంకాకరస్వ

చ్ఛసీతాంశురేఖాధరే, పక్వబింబాధరే, రత్నసంగాంగభూషావిశేషోపరిస్థాపనాయత్న సంపా
దితామూల్యమాహేంద్రనీలోత్కరవ్యక్త భారద్వయీకల్పనోద్యోగతన్మధ్య సీమాసమావేశితా
పక్రవల్లీసమాకారచారుప్రవాళోపమాకాంతసీమంతసింధూరరేఖాభిరామే, సదాపూర్ణమేకా,
ముఖాంభోజగంధోత్థపూస్వాదనాశాసమాయాతనాసాపదేశాసచ్ఛంపకాలోకనత్రస్తఫా
లాగ్రదేశభ్రమన్మత్తరోలంబజాలాయితాలోలనీలాలకే, సన్నతాశేషదిక్పాలకే, శంబరారాతి
కోదండలజ్జాకరామేయఫాలాంతచేతోపహాద్రైర్యలీలాతిరస్కారివిభ్రాజితభ్రూలతాపల్లవీభూత
ఫాలస్థలీకుంకుమాలంకృతే, వేదవేద్యాకృతే, నవ్యముక్తామణిశ్రేణికాకాంతదంతావళీకాంతి ధా
ళధళీసమ్మిళన్మందహాసప్రభాకర్ణతాటంకహీరోపలస్వైరసంచారిశోభానటీయుగ్మరంగాయమా
నేక్షుబాణాసనాదర్శ చారుత్వగర్వాపహాసక్రియాచుంచుచంచత్కపోలే, సకస్తూరిఫాలే, వనో
జాతతూణీరసంస్థానవేళానిజస్వామిశిక్షాకరాభీల ఫాలాంతదేశప్రతీకారచింతాకులోదీర్ణ కర్ణావ
తంసచ్ఛలాయాతనీలోత్పలాత్యంతమైత్రీయుతాలింగనభ్రాంతిహేతుశ్రుతిప్రాంతసంచారనేత్రాం
చలే, కోటిసూర్యోజ్జ్వలే, పద్మరాగప్రవాళోపమానాధరాస్తోకమాధుర్యయాజ్ఞావశాభ్యాసదేశా
గతాంచత్సుధాబిందుగర్వస్ఫురన్నాసికామౌక్తికే, కోకిలాసూక్తికే, కంఠహారోల్లసన్నాయికా
ణ్యాకమాణిక్యబాలార్కసంపర్కనిర్విఘ్న సంయోగవచ్చక్రవాకద్వయీతుల్యవక్షోజభారాన
తే, సిద్ధవారస్తుతే, పాదపంకేరుహాంచన్నఖేందూదయచ్చంద్రికాసార నిర్ధూతయోగీంద్రచేతస్త
మోగారవే, నూపురస్వానధిక్కారితశ్రీసుతజ్యారవే, సన్నమన్నిర్జరీకేశపాశార్పితామందమం
దారమాల్యచ్యుతాంచన్మరందోదక ప్రత్యహక్షాళితాంఘ్రిద్వయన్యాసమాణిక్యపీఠే, ప్రియా
మ్నాయపాఠే, మహామాహిషాకారదైతేయసమ్రాట్ఛిరఃఖండనాఖండపాండిత్యవన్మండలా
గ్రే, రణోగ్రే, త్రిలోకీజనత్రాసకృద్రక్తబీజాదిదుర్వార దేవారిసేనామహాకాననోదగ్రదావా
గ్నికీలే, చిదానందలీలే, సదాజాతపుష్పావళీమత్కదంబాటవీజాతరాజత్కృతాలింగ నానల్పకల్ప
ద్రుమోద్యాన మధ్యస్థమాణిక్య నిర్మాణవత్కృత్రిమక్షోణిభృత్కందరానందరప్రాంతచింతా
మణీ బద్ధధాత్రీతలానేక కోటీశచీశారదాముఖ్యగీర్వాణ నారీపరీవార సంయుక్తలీలావిహార
ప్రియే, యోగిచిత్తాశ్రయే, శైలకన్యే, సదానందధన్యే, స్మరారేరనన్యే, సరోజాతమాన్యే, జ
గత్పుణ్యశీలే, జయశ్రీవిశాలే, జగత్త్రాణశీలే, శతాంగత్రిశూలే, చలత్ఖంజనేత్రే, కటిత్తుల్యగా

త్రే, దయావచ్ఛరిత్రే, త్రయీస్తోత్రపాత్రే, ప్రసాదాభిరామే, భవాక్లేశకామే, భవాంభోధిసీమే, పరిత్రాతకామే, శివే, చిత్కళే, సింధుకన్యాప్రియే, సిద్ధసంసేవ్యమానే, శ్రితాభీష్టదే, యేనవాపాపవిద్రావకం తావకంనామజిహ్వాంచలే స్థాపితంభాతి సజ్ఞాయసాంద్రశ్రేయసాంభాజనం, యేనసబాలార్కబింబాయితశ్రీయుతం తావకందివ్యరూపం హృదాభావితం సత్త్రిలోకీవధూనాం సహస్రైస్సదాసేవ్యతే, భావ్యతే, యేనతేమూర్తిరుద్దామకీర్తిశ్చిరం కార్తికాచంద్రమశ్చంద్రనిస్తంద్రశోభాసితాశోగ్ర గణ్యాశవీనాం భవద్భక్తభాజాంగృహారామభూమాసురక్ష్మాజ రాజసా రాజతే, భ్రాజతే, స్వర్గవీచత్వరే, నిజకాంతికోటికాశ్చేటికాస్సేవమానా, అనాద్యంతయోగా, ప్రకృష్టానురాగా, గిరీశస్యజాయా, జగత్కారణామేయమాయా, స్వాహాదేవి [illegible] ద్రేః కుమారీవివాహేన గౌరాజవాహేన సంగత్య నిత్యంత దీయంత దీయంశరీరార్థ మేవాహరచ్చిత్రసంధాయి నీతిప్రసిద్ధా కథాశ్రూయతే, గౌరితేతత్వమాద్యైనకేనాపి నిర్ణీయతే, కింతు మూకంమహావాగ్మినం, కాణమేకాణుసందర్శినం, ఖంజమప్యంజసాభూధరోల్లంఘనాలసం, భీరుకం సంగరారంభశౌర్యాధికం, దుర్గతం దుర్గమప్రాజ్యసామ్రాజ్య లక్ష్మీవిలాసాఢ్య, మహ్నయకర్తుంప్రవీణాంత్వదీయాం కృపాపూర్ణవీక్షాం కిరంతీ, సదా పాహిమాం పాహిమామింద్రకీలాద్రివాసే శుకీవాణిశర్వాణిదుర్గే నమస్తే నమస్తే ॥ ౪౯ ॥

గీ॥ అనుచునీరీతినుతియించియప్పురారి । నారికరుణావలోకచిహ్నములుగొన్ని । గాంచినేరచియింపమాహించినట్టి । కృతిసమర్పణగోరినకీలెటింగి ॥ ౫౦ ॥

కం॥ హరిచరితంబటకావ్యము । హరురాణికనకదుర్గ కటయంకితమీ । హరిహరసేవాలాభము । పరికింపగనింతకన్న భాగ్యముగలదే ॥ ౫౧ ॥

వ॥ అని సమ్మదపూరితాంతఃకరణుండనై, యీ శ్రీకృష్ణవిజయంబను కావ్యంబు మదీయవంశ్యులకెల్ల నిష్టదేవతయైన జయవాటికాపుర కనకదుర్గపేర నంకితంబుసేయువాడనై, తదాదియందు మదీయవంశవిస్తారంబభివర్ణించెద ॥ ౫౨ ॥

(వంశావళీ ప్రారంభము.)

సీ॥ సకలలోకేశ్వరుండైన చక్రధరుని । నాభిపంకేరుహంబున నలువగలిగె । నతనికిమరీచి నందనుడై జనించె, । కశ్యపుడుగల్గెనతనికిమునయతుండు ॥ ౫౩ ॥

సీ॥ ఆకశ్యపమునీంద్రుడదితిసేరిటఁగల్గు పడతియందరవిందబంధుఁగాంచె, । నావివస్వంతునకై వైవస్వతు మనుఁగల్గె, జనియించెనతనికిక్ష్వాకున్నృపతి, । యతఁడుగాంచెనుకుక్షినక్షీణబలశాలి, నాకుక్షికునకు వికుక్షిగలిగె, । బాణుడాఘనునకుప్రభవించె, ననరణ్యభూసాధుఁడతనికిఁబుత్రుఁడయ్యె, । పృథుఁడుజనియించెనతనికిఁ, బృథుయశునకు । ధర్మనిధియాత్రిశంకుండుతనయుఁడయ్యె, । నందనుండయ్యె నతనికిధుంధుమారుఁ, డతఁడుగాంచెనుమాంధాతయన్నసుతుని, ॥ ౫౪ ॥

తే॥ మాంధాతకుజనియించెను । సంధియనఁగ, నాతఁడుధ్రువసంధిఁగనియె, నా । సింధుకభరుడుఁగాంచెను । బంధురతరకీర్తిమైనభరతనృపాలున్ ॥ ౫౫ ॥

కం॥ భరతునకునసితుఁడా, భూ । వరునకుసగరాఖ్యచక్రవర్తిగలిగె, న । న్నరవరునకంశుమంతుఁడు । గిరిధైర్యుఁడుపుట్టె, నతనికిదిలీపుఁడనన్ ॥ ౫౬ ॥

గీ॥ అతనికిభగీరథుండన్నసుతుఁడుగల్గె, । వానికిఁగకుత్స్థుఁడుదయించె, నానృపాల । రత్నమునకుకుమారుడై రఘువుపుట్టె, నాగుణోన్నత్యనిధియునాభాగుఁగనియె ॥ ౫౭ ॥

సీ॥ ఆరాజునకుసుతుఁడయ్యెనాభాగుఁడా, యచలాధిపతిఁగాంచెనంబరీషు, । నానృపతికినయుతాయువుగల్గె, నాజననేతఋతుపర్ణజనకుఁడయ్యె, । నామహీపతిసత్యకాముఁడన్సుతుఁగాంచె, నావిభుఁడట్టిమధాంశుఁడయ్యె, । నాక్షత్రియాగ్రణికశ్వకుడుదయించె, నారేదుకనెమూలకాభిధాను, । నతనికిని నందనుండయ్యెశతరథుండు. । వానికైలబిలుండన్నసూనుఁడొదవె । నాఘనుడువొందెవృద్ధశర్మడనుకుమారు, । వెలసెనతనికితనయుండై విశ్వసహుఁడు ॥ ౫౮ ॥

సీ॥ అతనికిఖట్వాంగుఁడా, రాజునకుదీర్ఘబాహుఁడ, మ్మేదినీపతికిరఘువు, । నాధన్యునకుపురుషాదుఁడా, సజ్జన మాననీయునకుకల్మాషపాదు, । డాధీరునకుశంఖుఁడా, ధార్మికునకు సుదర్శనుండా, శుభదర్శనునకు । నగ్నివర్ణుండా, దయాపయోనిధికి శీఘ్రకుఁడా, ధరాజనాగ్రణికిమరుడు, । నామహామహునకుశుకుండా. సమగ్ర । తేజునకునంబరీషుఁడా, త్రిభువనైక । వినుతకీర్తికినహుషుఁడా, విబుధలోక । పూజితునకుయయాతి, యనుపుత్రులైరి ॥ ౫౯ ॥

గీ॥ అతనికిజనించెనాభాగుడనుతనూజు, । డజుఁడుసుతుఁడయ్యెవానికి, నవ్విభునకు । దశరథుఁడుగల్గె, నమ్మహౌదార్యనిధికి । నాదిదేవుండుహరిరాముఁడై జనించె ॥ ౬౦ ॥

సీ॥ ప్రభవించియేస్వామిపంకజబాంధవ వంశంబుమిగులబావనమొనర్చె | చరణాబ్జమునఁబ్రోక్క చక్రసేధన్యుండు రాతికెనునరించెనాతిరూపు | విల్లందియేమహావీరచూడామణి సాధ్వోధగుల్లెల్ల బయలుచేసె | చేపట్టియేదయాసింధుండుపగవాని తమ్మునికభయస్థానమిచ్చె | నతఁడువినుతికెక్క దగుమహేంద్రాదినుగని | కాయమానసనిహితభల్లాయితదశ | కంఠకంఠవిఖండనాఖండకాండ| చండకోదండుఁడగురామచంద్రవిభుఁడు ॥ ౬౧ ॥

చం॥ జనకుఁడు ...ప్రియును సౌరకులోద్భవ్రులాటకశ్యపుం | దనుమునిగోత్రమిద్దరికి నాయవి యయ్యెముకౌటియుక్తమా | యనిగురువాశ్మగోత్ర కలనాథ్యునిఁజేసెనునందుచేత | తద్వినుతవశిష్ఠగోత్రులన విశ్రుతిగాంచిరిరాఘవాన్వయుల్ ॥ ౬౨ ॥

కం॥ ఆరఘుపతికిసీతకు | దారుడుకుశుఁడుద్భవించె నతఁడుకులభవుఁడౌ | స్వారమణులుదక్షజులనఁ | గారూఢివహించిరిలఁబ్రకాశితమహిమన్ ॥ ౬౩ ॥

సీ॥ కుటిలశాత్రవగజాంకుశుఁడై నకుశునకు నతిథిభూజాపరుండతిథిగల్గె, | నతిథికినిషధాఖ్యుఁడౌనస మారుఁడుపుట్టె, తనయుఁడయ్యెనునిషధునకునహుఁడు, | పుత్రుఁడై నహునకుపుండరీకుఁడుపుట్టె పుండరీకునకునద్భుతగుణుండు | క్షేమధన్వుఁడుగల్గె, క్షేమధన్వునకును దేవతానీకపార్థివుఁడు వొడమె, | దేవతానీకపార్థివశ్రేష్ఠునకు | నీపుఁడుదయించె,నీపావనీపమణికి | పారియాత్రుండు ప్రభవించె, పారియాత్ర | జనవరోత్తంసునకుజలాచలుఁడుగలిగె ॥ ౬౪ ॥

సీ॥ అచలాచలునకుయజ్ఞనాభుఁడుపుట్టె, విదితుఁడౌఖనివానికుదితుఁడయ్యె, | నతనికిబుషితాశ్వుఁడను సూనుఁడుజనించె, నాభూవరుఁడుహేమనాభుఁగాంచె | పుష్పడావిభునకుపుత్రుఁడై విలసిల్లె, ధ్రువసంధివానికుద్భవమునొందె, | నాఘుననకుసుతుండయ్యెసుదర్శనుండా,గుణాఢ్యుఁడుగాంచెనగ్నివర్ణు, | శీఘ్రుఁడతనికినందనశ్రేష్ఠుఁడయ్యె, | నాయశోనిధికాత్మజుఁడై మరుత్తు, | కలిసమయాలుప్తమగుసూర్యకులమునిలుపు | నూహనుకలాపపురినేఁడునున్నవాఁడు ॥ ౬౫ ॥

కం॥ అతనికిఁబ్రథుశ్రవుండా, | క్షితిపతికినిసంధి,యాప్రసిద్ధునకుమహా | స్నతుఁడై నయమర్షణుఁడ,| పతికిమహస్వంతుఁడ, నగప్రభవించెనిలన్ ॥ ౬౬ ॥

గీ॥ విశ్వసహుఁ డావిభుసుతుఁ డయ్యె, విశ్వవిభుఁడు | వైనవానికిఁ గల్గె బృహద్బలుండు, | వానికిరురుత్ఖుఁడు జనించె, వానికర్కి | సదయుఁడై నప్రతివ్యోముఁడు, దయమందె ॥ ౧౭ ॥

గీ॥ భానుఁ డతనికిఁ గల్గెఁ, నా భానువంశ | యోగ్యవృత్తికి సహదేవుఁడు, ద్భవించె | నతనికి నిమంపనుఁడు బృహదశ్వుఁడయ్యె | భానుమంతుండు వానికిఁ బ్రభవమందె ॥ ౧౮ ॥

కం॥ అతనికిఁ బ్రతికాశ్వుండా, | యతిరథునకును బ్రతీకుఁడా, యతిధర్మ | స్థితమతికి మరుద్దేవుం | డ,తఁడు సునక్షత్రుఁ గాంచె ననఘచరిత్రున్ ॥ ౧౯ ॥

కం॥ ఋతుకుఁడు, గల్గె వానికి | నాక్షితిపతికంతరిక్షుఁ డాత్మజుఁ డయ్యెన్, | దక్షుఁ డగు నతఁడు శాత్రవ | పక్షహరుఁ సుతపుత్రుఁ గాంచె ॥ ౨౦ ॥

గీ॥ శత్రుజిత్తనవానికిఁ బుత్రుఁ డయ్యె | నతఁడుఁ గని యొబృహద్వాజుఁ డన్నరాజు | నానృపోత్తంసునకు సుతుఁ డయ్యె బర్హి, | తత్కుమారుండు వెలసె కృతంజయుండు ॥ ౨౧ ॥

సీ॥ అతనికి నంజనుండా, యర్థిజనమనో రంజనకరుఁ డనకుసంజయుండు,| వానికి శాక్యుఁడా వసుమతీనాధను లోత్తంసమునకు శుద్ధోదనుండు,| అవర్థిపుడనిలాంగుఁడా, సౌందర్య సూనబాణునకుఁ బ్రసేనజిత్తు,| ఆరాజనకుఁ డుద్రుఁడా, కీర్తిశాలికిఁ గుణకుఁడా, యాదార్యగుణికి సురథుఁ | డా, యశోనిధికి సుమిత్రుఁడ, నగవీరు | మిత్రకులవర్ధితై రవమిత్రులగుచు | ధాత్రి కావ్యపురాణసంతతులఁ గీర్తి | వెలసిరంత టంగళీయుగ వేళయందు ॥ ౨౨ ॥

ఉ॥ భానుకులాంబురాశిహిమ భానుఁడనూనవసిష్ఠగోత్రజో | ద్యానమహామహీరుహ సమాజవిరాజితకల్పభూరుహం| బానతలోకరక్షకుఁడ హంకృతినుత్పరభూమిభృత్తమా| భానుఁడు బుద్ధవర్మ యను పార్థివముఖ్యుఁడుఁ గల్గె మేదినిన్ ॥ ౨౩ ॥

గీ॥ భువనప్రథితుఁడై నయా బుద్ధవర్మ | పుత్రుఁ సుచరిత్రుఁ గాంచె నమిత్రజైత్రు | నిజమనోంబుజనిహితత్రినేత్రుఁ గులప | విత్రుమాధవవర్మ పృథ్వీకళత్రు ॥ ౨౪ ॥

సీ॥ ఏరాజునకుఁ గోర్కెలిచ్చుముంగిటికల్పకంబయ్యె బెజవాడకనకదుర్గ | ఏనృపాలకుఁ డేలునిలకు మేకపాలంబులయ్యెను సేతుసీతాచలంబు | లేపార్థివేంద్రుప్రతాపదావాగ్నికి కలభపోతములై రిసక

లవిమతు । శేమహీంపతికీర్తికామినివిహరించు సరసులయ్యెనుసప్తసాగరములు । వెలయునతడు
హరిశ్చంద్రనలదిలీప । సగరమాంధాతృపురుకుత్సనృగగయాది । భూమిపకీర్తికన్యకాపోషణకర ।
ధర్మకృతిమైనమాధవవర్మనృపతి ॥ ౨౫ ॥

గీ॥ ఆనృపాగ్రణియింద్రకీలాద్రిచెంత । నిరుపమంబైనకృష్ణవేణీతటమున । రాజధానిగనొనరించెశ్రీవి
శాల । గోపురంబైనజయవాటికాపురంబు ॥ ౨౬ ॥

ఉ॥ భూమితలంబునంగలుగు పుణ్యతరంగిణులెల్లపాతక । స్తోమములన్ హరించుటకిది యొక్కతనంబెయ
టంచుకృష్ణయు । ద్దామసుజాంబుసేకమున ధన్యతగాంచినవారిపాతక । గ్రామములెల్లఁబాణ్యగను
లౌ నొనరించునిచిత్రపైఖరిన్ ॥ ౨౭ ॥

సీ॥ అమరులుపొగడసహ్యాచలప్రత్యంత శైలపార్శ్వంబునసంభవించి । సప్తర్షిసేవితసప్తమహానదీ
కమలాయతాక్షులఁగౌగలించి । జగముఁగంగఁబాషాణకేసరి సద్రప్రతాపశకంబుచేఁబ్రౌఢిగాంచి ।
బహుమానసశ్రేణిపాపసంఘములెల్ల పుణ్యములన్ సేయునైపుణ్యముగని । గంగయమునయుఁగా
వేరితుంగభద్ర । గౌతమివిపాశమొదలుగాఁగలుగునదులు । చాలసన్మానమొనరింపజగతినలరు ।
జిష్ణుపదమార్గనిశ్రేణికృష్ణవేణి ॥ ౨౮ ॥

సీ॥ ఈపుణ్యనదిచెంతనీక్షించుటయచాలు సకలపాతకములుసంహరింప । నీమహావాహినినైమారు
తమెచాలు పుణ్యంబులన్నియుఁబ్రోదిసేయ । నీయేటిదరిమృత్స్నయించుమంతయేచాలు సౌరభో
గములన్నిసంఘటింప । నీతరంగిణియందునేకబిందువెచాలు సత్యలోకప్రాప్తిజనులకొసగ । నీ
స్రవంతీమతల్లియందేకవార । మజ్జనమెచాలుకైవల్యమహిమగూర్ప । ననుచుబ్రహ్మాదిదేవతలధి
నుతించి । కీర్తిమహిమంబుగాంచుశ్రీకృష్ణవేణి ॥ ౨౯ ॥

కం॥ ఆకృష్ణవేణీతటిసా । ఖ్యాకరశృంగాగ్రవిచర దమరవిమానా । నేకద్యోతితసకలది । శాహాలం
బింద్రకీలశైలంబలరున్ ॥ ౩౦ ॥

సీ॥ కలికంఠుమెప్పించికనియెనేయచలంబు నందుఁబాశుపతాస్త్రమర్జునుండు । సాక్షాత్కరించెనే
శైలంబునవసించు ఖండేందుధరురాణికనకదుర్గ । యేయద్రిపైనుండునేప్రొద్దుశంభుండు మల్లికా

ర్జునసామమహితుడగుచు । నింద్రాదులుగువేల్పులెగట్టుపై తపం బాచరించికృతార్థులై చెలం
గిరి । వెలయునేభూధరంబుపై వివిధతీర్థ । నికరసారంబనంగఁగన్యకలబావి । యలరునదిసిద్ధకుల
సముజ్జ్వలదధిత్య । కాచలంబైనయింద్రకీలాచలంబు ॥ ౮౧ ॥

సీ॥ చతురంగసైన్యంబుసంభవించుటదుర్గ మహిమచేనకొండగుహాలయంద । యధివసించుచున్న
సింహస్వామియకొండ దాక్షిణాత్యనితంబతలమునంద । పంచపాండవమహాభవనముల్ నిల
సిల్లు కడిదియకొండశృంగంబులంద । బ్రాహ్మ్యాదిమాతృకాప్రకరముల్ విహరింపు చుండుదు
రెపుడునకొండయంద । వొలుచుఘనవజ్రవైడూర్యపద్మరాగ । నీలగోమేధికాదిమణీఘృణి
ప్రకాండ రుచిరాకరంబులకొండయంద । యింద్రకీలాద్రికెనమానెయితరగిరులు ॥ ౮౨ ॥

సీ॥ కాశినివాసవిశ్వేశలింగానంత ధామమై వెలయుమంథానగిరియు । సోమప్రతిష్ఠితసోమలింగనృసిం
హ గేహమైనట్టివరాహగిరియు । రామసంస్థాపితరామేశ్వరాఖ్యాక పుండరీకాశ్రయమైనవృష
గిరియు । శాశ్వతవేంకటేశక్షేత్రపాల నివాసమైనట్టిదూర్వాసగిరియు । ననగనీనాల్గుగిరులునిత్య
ప్రసిద్ధ । సిద్ధచారణనికరసంసేవ్యమాన । బహుళకందరసుందరప్రాంతవనము । లగుచువిలసిల్లు
నింద్రకీలాద్రిచెంత ॥ ౮౩ ॥

సీ॥ అద్భుతశ్రీలవెలయునీ యైదుగిరుల । నడుమఁ బావనమైనకృష్ణాప్రవంతి । పరిసరంబునభూసతిఫాల
ఫలక । తిలకమోయనబెజవాడయలరుచుండు ॥ ౮౪ ॥

సీ॥ బాడబాఖ్యానవిభ్రాజితులయ్యును భువనబాధకప్రవృత్తిపూనరెపుడు । రాజనామంబుచేదీపవ
హించియుజగ ద్గ్లానియమగుకళంకంబుగాంచ । రంభలంబైనయార్యారూఢిఁ జెందియువసతివి
యుక్తిచేపవటగనరు । వృషలసన్నామైకవిఖ్యాతినలరియు వహియించరటతుశువర్తనంబు । గవి
వినుతమైనజయవాటికాపురమున । కాపురంబున్నబ్రాహ్మణక్షత్రవైశ్య । శూద్రజనములనుహి
మప్రస్తుతియొనర్ప । వశమెవేయుమొగంబులవానికైన ॥ ౮౫ ॥

సీ॥ గిరులెయప్పరిమ స్తకరులుగాఁబోలు నున్నదికుంజసంక్రమంబుండునిందు । హారలెయచ్చటిగొప్ప
వారలైనదేమొయు న్నదియూశుగసమాఖ్యమందునిందు । పృథువిమానములెతద్రథవిమాన

ములనున్న దినుఖసంచారమందునిండు । హారులెయక్కడివీరవరులువీక్షించను న్నదియదారణాజ
యంబందునిండు । ననుచుఁదనుగన్న జనులెన్ననబ్బురంబు । చిన్నెగై కొన్నబలములవిన్నపిన్న ।
దనముమనములగదురంగదాయలచట । దాయపెరతురువిగళితోపాయులగుచు ॥ ౮౬ ॥

గీ॥ అట్టిజయవాటికామహాపట్టణమునఁ గలరు వేల్పులుగణనకగ్గలముగాఁగ । జరికొల్చినజనులఁ
క్షింపుచున్న । వారిగొందరవివరింతుపరుసతోడ ॥ ౮౭ ॥

సీ॥ సుకృతాన్వయుఁడగుఁ ధర్మసుతుఁడుప్రతిష్ఠింప నలరెడుశ్రీమల్లికార్జునుండు । భీమకృతప్రాపనామ
హత్వముచేత శాశ్వతుండైనభీమేశ్వరుండు । సత్యసంధుడుసవ్యసాచినిల్పుటఁజేసి యిలఁగీర్తిగ
న్నపార్థేశ్వరుండు । నకలంకభక్తిచేనకులప్రూజితుడైన విశ్వైకపతినకులేశ్వరుండు । సుద్రపతి
కన్నపిన్నకుమారుచేత । నర్చితుండైనకమరేశ్వరాఖ్యశివుడు । వెలయుదురుభక్తితోడ సేవించు
వారిఁ । గరుణఁబ్రోచుచుబెజవాడపురమునందు ॥ ౮౮ ॥

సీ॥ కేశవస్వామియుకేదారమైలార విశ్వేశబాలగిరీశ్వరులును । నాదిభైరవుడునునంగడివీరన్న సో
మలింగంబునుసూర్యలింగ । ముండజాలయమల్లికార్జునస్వామి నాగేశ్వరబుణవిముక్తేశ్వర
లును । పాపహరేశగోపాలత్రికూట మల్లేశ్వరశ్రీరాఘవేశ్వరులును । కొండమల్లయ్యవెంకటేశ
శుండుసింహా । గిరిపతియుసామివెనకయ్యధరణిగీర్తి । మహిమగన్నట్టివల్మీకమాతృకలను । గల
రు వేల్పులుజయవాటికాపురమునా ॥ ౮౯ ॥

గీ॥ అట్టిజయవాటికాపురంబాత్మరాజ । ధానిగాఁజేసిసేతుసీతగిరిమధ్య । జగతియంతయునేలెనిష్కం
టకముగ । ధర్మకృతియైనమాధవవర్మనృపతి ॥ ౯౦ ॥

ఉ॥ శైలసమానరూపగజజాలములెన్మిదివేలువేగలీ । లాలలితంబులైనదశ లక్షలవాజులులెక్క
కెక్కుడై । వ్రాలురథంబులుఁ సుభట వర్గములుఁ నిజభూమిభృద్గుహా । శీలముఖంబునంబొ
డమ జేర్చినిమాధవవర్మకిచ్చె । నాబాలశశాంకమాళిప్రియభామినిదుర్గకృపాసమగ్రతై ॥ ౯౧ ॥

గీ॥ అట్టిబలములుతనవెంటనంటికొలువఁ । బూర్వవైరులనందరఁబుడమిగలిపి । ధరణియేలెనేకాత
పత్రంబుగాఁగ । వైభవోన్నతిమాధవవర్మనృపతి ॥ ౯౨ ॥

సీ॥ శాలివాహనశకవర్షములసంఖ్య । యనయనేనూటపనాలుగైనయంతు । ధర్మనియతిశిమాధ వవర్మమెచ్చి । కనకవర్షంబుగురియించెకనకదుర్గ ॥ ౯౩ ॥

గీ॥ ధర్మనియతిచేతధరవెలుగుచుండియా । బుద్ధవర్మసుతుడుభువనసుతుడు । నిడుకగోలినెంతవిలిపి సుమర్గంబు । గిరిసమంబుగాగకీర్తిగొలుపు ॥ ౯౪ ॥

క॥ మాధవవర్మసమాఖ్య । స్మేదపురాకనకదుర్గకారుణ్యముచే । సాధుజనవినుతకీర్తిమ । హాధనుడగుదేవవర్మయనుసుతుగాంచెన్ ॥ ౯౫ ॥

మ॥ దేవకటాక్షమేతనకుదివ్య మహోత్సవసంపదంబుగాపిన । దేవలిబారదోలిశత్రువుల నృపాలురకప్పముగా నుచుగా । భూవలయంబశేషమును పూర్వపురాజులలీలనేలగా । నావిభుదేవవర్మయను నాఖ్య యథార్థతగాంచెనెంతయున్ ॥ ౯౬ ॥

గీ॥ దేవసన్నిభుడైనయాదేవవర్మ । వంశపావనియగునాత్మవనితయందు । నాశ్రితశరణ్యసకలసత్త్వా గ్రగణ్యు । సుతునొకనిభీమనామవిశ్రుతునిగాంచె ॥ ౯౭ ॥

సీ॥ చిక్కభీముడనంబెంపెక్కె జన్మపువేళ బహుబాంధవప్రేమపాత్రమగుట । మైలముభీముడైనను హిమప్రసిద్ధివహించె మైలమాంబికకుమారుడౌట । భండనభీముడనా భవ్యనామముగాంచె భండనశౌర్యప్రచండుడౌట । యేయనభీముడై యిలగీర్తివిలసిల్లె నెలమినేగురువద్దగడలుకొనుట । దండిమన్నీలమూకలగుండెదిగులు । బిడుగుతునకలుచేసినబిరుదుమగడు । దేవపతితుల్యవిభవుండు దేవవర్మ । నందనుండైనభీమభూనాయకుండు ॥ ౯౮ ॥

సీ॥ ఆభీమభూమీశుడనిలోనదనచేత మునుపరాజితుడయ్యు మూర్ఖవృత్తి । దండభల్లాణుండు దండెత్తివచ్చిన వానితోనెదిరించనానయమ్మ । బోడమియోతసమహాద్భుతచర్యచూపనో దైవయత్నమునన్నొతనువుమూడు । తునకలుగాజేసికొనినవన్నిచూచి వెఱగందిసకలపృథ్వీశ్వరులును । వహహాతానపరిచ్ఛేదియయ్యెనితడు । వీరవరుడంచుబలుకనవ్విభునియన్వ । యమునజనియించినట్టివారందరునుప్ర । సిద్ధిగాంచిరిధరబరిచ్ఛేదులనగ ॥ ౯౯ ॥

సీ॥ అద్భుతశౌర్యగుణాలంకృతుండైనయా చిక్కభీమునియన్వయమున । రఘువంశంబునరాము చంద్రునిలీల యదుకులంబునను గంసారికీర్తి । భరతసంతతియందుపాండవాగ్రణియట్ల చిరదయా

సముదయశ్రీవిలాస । ధర్మగుణంబులధర్మ్యతవహించి ప్రాసనాట్యరాజ్యకళావనంబు । భూవ
నసంతోషసాంద్రవిక్రమశూరుండా రాజు । రాజవినుతాన్యగాంగరాజరాజు । దివ్యభోగవినిజితదివిజ
రాజు సమరమ్యాకరాజాజనించెనమలరాజు ॥ ౧౦౦ ॥

సీ॥ విబుధరాజన్యవశ్యమ్మెచ్చడనక విబుధరాజన్యపాలపదిలుఁడౌట । నాగమహీతకీర్తికంబుమరాం
చనిసార యోగతచర్యనధికుఁడౌటం । కృతసంభవంబొందడతిశయంబుగనిత్య సుకృతసంధన
మహిమసుస్థిరగుణుం । బహుళప్రాణాస్తుతిప్రౌఢిమలనుతింప దధినవస్తుతిమహాహ్లాదాకరౌట ।
యాగ్నికులప్రాభ్వజాతనున్నాదినృపుం । డఘముచారిత్రమునుబుసున్నట్టివేళ । భీమదోర్బలమైల
మొకసంఠ । పాపనంగ్ర సముమలభూపాలమూర్తి ॥ ౧౦౧ ॥

చ॥ అమలధరాధినాథమణి యక్కృప దేవులయందుఁబూన్కి పొందనిరుపంబునస్నిల నేసుతుఁబు
ప్రబలగాంచెశార్థివి । తనుండగుమాదభూపరునిం దన్ముష్టపాలునిన వ్యవధిమా । నమణుని నా
బలవనఘని రాజశిఖామణిసింగభూవరుఁ ॥ ౧౦౨ ॥

గీ॥ ఆసనయుక్తుఁడై పురిలోననయ్యన్నృపతి । రణవితరణావితమూర్తిఁడై నమహింపఁగ । బాహుతటకల్పవృ
క్షపంచకమునాదుఁ । బారిజాతంబుప్రఖ్యాతిఁబ్రబలినట్లు ॥ ౧౦౩ ॥

గీ॥ అఖిలరాజుకన్నునధికప్రకాశుఁడై । యయ్యన్నృపపంతంసమలరుచుండ । నసులరాజుకన్ననన్యప్ర
కాశవి । స్ఫూర్తిగాంచెనతనికీర్తిసతియు ॥ ౧౦౪ ॥

సీ॥ విస్తారచంద్రికానికరసమాన నిర్మలకీర్తియసుసుధారసముతోడ । ముఖ్యాహితాంగనల్ ప్రమో
క్షనెత్తిన బాహులతల పేరిటకల్పలతలతోడ । భీతులౌనృపతులర్పించినకన్య కాజనములన్నట్టి
యచ్చరలతోడఁ । బరబలనీతవిభ్రాజితధవళాత పత్రమణిచంద్రబింబంబుతోడఁ । ప్రథితభుజ
సుందరాచలమథితమైన । యాహవపయోధినుదయించియధికవిజయ । లక్ష్మిఁగైకొనియమనుపా
లలనవరరు । మాచుడగునయ్యభూపాలశౌరివెలయు ॥ ౧౦౫ ॥

సీ॥ అయ్యపరాజేంద్రుఁడమితసద్గుణగౌర వాలంబనైనచెల్లాంబయందు । సుతులఁగాంచెనురాజను
తులఁగాంచినవారి సమసత్కళాసాంద్రసాష్టపమున । పెదమాదభూపతిచిన్నమాదవిభుండు వేవి

పురస్థాతదేవనృపుడు । నమలప్రభుండ నయ మలప్రభుండును ధార్మికప్రవరుడౌ తిప్పరాజు । స న్నుతుడుసింగనృపతియునన్నవారి । నన్నవారజయోద్యత్కీర్తిగన్నవార । లాఱుగురునాఱుగురు వదనాంబుజముల । వెలయుచేప్రనకెనసైరివిక్రమమున ॥ ౧౦౬ ॥

ఉ॥ వారలలో నిదమ్మనృప వర్యుడుదగ్రభుజాగ్రసీమభూ । భారముపూనునప్పుడు విపక్షవిభంజనకా ర్యదక్షతా । భారకుఠారుగాంచియువిపక్షవిభంజనదక్షుడౌనునా । సీరవరుండులజ్జగను చెప్పు గనేటికిఖిల్పసేతలన్ ॥ ౧౦౭ ॥

సీ॥ శాత్రవోగ్రకరాజిదళములు చేసత్తిన పడగలుఖండించుప్రౌఢిగాంచు । పక్షీణనిజమహోదక్షవలయించే ఘనకదంబంబులకడకమాంచునహితమహోముష్యలదరిచుట్టినవేళ నవవిభూతిస్ఫూర్తినరుడు చూ పు । సమదాళియూతిరాట్సంగృహీతంబైన గురుకీర్తిసుధయెల్లకొల్లలాడు । పార్థివసన్నుతగుణ ప్రసపాటివంశ । భూషణాయ్యపరాజేంద్రపుత్రవర్య । తమ్మభూపాలదానవిద్యాప్రవీణ । [illegible] హితకృపాణమన్నక్షితిరాజు ॥ ౧౦౮ ॥

ఉ॥ ఉన్నతసంగరాంగణజయోత్సవమంతుడుతమ్మభూవరుం । డన్నమదేవులంబరిణయంబయి యాస తియందుఁగీర్తిసం । పన్నులగాంచెముప్పురకు మూరులదిప్పనృపాలచంద్రుడున్ । సన్నుతకీర్తి మాదవిభు శౌర్యగుణాఢ్యునిరాచభూవరున్ ॥ ౧౦౯ ॥

గీ॥ తారకారాతివంశవిస్తారకరులు । తారకాచలపతిపదధ్యానపరులు । భూరియాచకసురదానవా రికరులు । వైరిశిక్షాదరులునైనవారియందు ॥ ౧౧౦ ॥

సీ॥ చాళుక్యవీరరాజ్యస్థాపనాచార్య బిరుదంబుపూనుబంధురయశుండు । ప్రౌఢదేవాఖ్యభూపాలస న్మాన్యుడై రాజ్యపట్టముగన్నరాజసుతుడు । ధృతిదాఱురాతిశతితిమ్మననూడించి యరిగాపుఁజేసిన పురుషవరుడు । మ్లేచ్ఛరాజులఁగెల్చిమేలుబలదుర్గంబు లాక్రమించినవిక్రమాధికుండు । ధార్మి కాగ్రణిషోడశదానకర్త । మన్నెరాయసురత్రాణమాళవాధి । పతిశిరస్సూలసహకారబాంధ వాంక । సహితుడగుతమ్మవిభురాచశౌరివెలయు ॥ ౧౧౧ ॥

వ॥ ధనపతిమిత్రసౌఖ్యదగు తమ్మచురాజనయన్ననామమై । యొనరజగంబులన్ వెలయు నుగ్రపద

కరిమానసంబులన్ । దనిశమునిల్పుకున్నమహి మాతిశయంబున నేమొకానియు । త్యనుపమ
వై ఖరిస్ గిరిశు రై రజనాంబరురై రితద్రిపుల్ ॥ ౧౧౨ ॥

చం॥ ధరణిసధర్మతానిరతిఁ దమ్మయరాచనృపాలుడేలఁగా । నరులనిశంబునున్ ధరణి యాప్తిసుఖంచిరితీ
గ్గవార్థులై । యరులుజగంబులందరణి యాప్తిసుఖంచుటయుక్తమంచున । న్నరపతితాల్మిగై
కొనియె నాయముగామికిఁదాలదెన్నడున్ ॥ ౧౧౩ ॥

సీ॥ ఆరాచభూవరుండతిశూరరిపువార దర్పసంహారిశ్రీదంతులూరి । వంశపావనుడైత్రవనుమతీనాయ
కుఁ డగనామణిదేవరాంబయందుఁ । గనినసూరపనాయునితొవతంసంబుఁబరిణయంబై ధర్మస
రణిచేత । నాపతివామణియందునకలంకకీర్తిపై భవ్రులముప్పురతనూభవ్రులఁగాంచె । ముగురు
పేల్పులసాటికిఁదగినవారి । ధీరతామేరునిభుడైనలిప్పవిభుని । దానమానితకవిరాజులక్ష్మిరాజు ।
మనసిజాకృతిశ్రీకృష్ణమనుజపతిని ॥ ౧౧౪ ॥

ఉ॥ వారలలోనసగ్రజుడ వారణవారణవైరివిక్రమా । దారుడుగాంచెనున్నెగులతాను మహానిరు
దంబుఁదిప్పధా । త్రీరమణుండశేషజగతీవినుతాద్భుతకీర్తిమల్లికా । సారసదావిభూషిత దిశావ
నితాఘనకేశపాశుడై ॥ ౧౧౫ ॥

కం॥ ఆతిప్పనృపతియనుజుం । డాతమ్మనృపాలమౌళియాచంద్రార్కం । ఖ్యాతికరదాననిపుణుడు భూ
తలమున వెలయురాజపురుహూతుఁడనన్ ॥ ౧౧౬ ॥

సీ॥ అరిబలంబులనందపురవుశైలమునెక్క మర్దించిగజపతిమాన్యుడయ్యె । భూరిసైన్యములతోఁ బోది
విబెల్లముకొండ సాధించెనిశ్శంకసాహసమున । ధట్టించిలగ్గలుపట్టించిచేకొనెఁ బ్రబలుడై శ్రీరంగ
రాజుకొండ । బల్లిదుడైయోడపల్లిగైకొనియెపి పక్షులందఱుపటాపంచలుగను । త్రిభువనీరా
యబిరుదప్రదీప్తురావు । సింగనజయించెఁబెదవీటిచెంతఁబోదివి । కలనశరణన్న బాహాదిభానుఁగా
చె । రాచభూపాలుతమ్మధరావరుండు ॥ ౧౧౭ ॥

సీ॥ తన్నభీరతఁగాంచితరగివారిధులు జంఘాద్వయసత్వంబుఁగాంచె నేమొ । తద్ధైర్యమరసిసత్రపములై
గిరులెల్ల నవనిసమానంబులయ్యె నేమొ । తత్సైన్యరేణుసంతానసంగతిచేత నెల్లయాపగలనింకిం

చనేము । తద్వైరినృపనిరంతరవిమర్దంబుచే నడవులన్నియుబయలయ్యెనేము । కానియెచ్చో
నిరోధంబుగననియట్టి । యానమునలోకులాశ్చర్యమనినుతింప । భూభువనమంతయుఁజరించుఁ
బూనపాటి । రాచవిభుతమ్మనృపకీర్తి రాజవదనా ॥ ౧౧౮ ॥

ఉ॥ రాచయతమ్మభూపతి విరాజితకీర్తులుగన్న యన్నమాం । బాచపలాక్షియందునన నూనులము
మ్మవఁగాంచెనూనులఁ । రాచయతిప్పశౌరిగుణ రమ్యునికృష్ణనృపాలుశౌర్యలీ । లాచణయుద్ధకే
లీన నలత్రయమ ర్తనఁగాంచువారలఁ ॥ ౧౧౯ ॥

వ॥ అందగ్రజుండు ॥ ౧౨౦ ॥

సీ॥ నవభారతాఖ్యానకావ్యమునకు నాయకుఁడయ్యెనేనరవరుండు । కటకేశ్వరునిచేతఁగనికేతవర
మాన్య పురపుగాఁజేసెనేభూవిభుండు । నిలిపెభారుహామన్నెనృపగండపెండేర మిత్రుడుడాకా
లనేనృపతిశాలి । యఖిలసద్గుణవతియక్కమాంబాదేవి ప్రాణేశుడయ్యెనేపార్థివుండు । ప్రథిత
గజపతిరాజవీరప్రతాప । రుద్రతనయాధినాయకారూఢతమ్మి । రాజజనకతఁగాంచెనేరాజతిలక ।
మతడలరుతమ్మవిభురాచయప్రభుండు ॥ ౧౨౧ ॥

కం॥ ఆరాజవిభునియనుజుఁడు । వీరాహితరాజభుజగ విదళనకేళీ । ధారంధర్యఖగేంద్రుడు । భూరిగు
ణోన్నతుడుతిప్ప భూపతియలరున్ ॥ ౧౨౨ ॥

ఉ॥ తిప్పనికేళంబునంగలజగత్పతికేలనునుండినట్టియా । తిప్పయుదేవదానవులు ద్రిప్పగచుల్కఁదనంబుఁ
గన్నయా । తిప్పయుఁబంక్తికంధరుడు దీర్ఘభుజంబులనెట్టినట్టిబల్ । తిప్పయుఁదిప్పభూవరుని ధీర
తకెందునుసాటివచ్చునే ॥ ౧౨౩ ॥

సీ॥ తిప్పకాపురమేలదేవశాశ్వతముగా విహరించుప్రాసాదవితతియందు । భిక్షాశనంబేలప్రేమమీరా
రగమద్ర పాన్వితాహారంబులారగించు । భసితలేపనమేలభాసురకర్పూర సారసమ్మిళితపాటీరమ
లదు । చర్మాంబరంబేలసౌవర్ణరూపిత లలితపట్టాంబరంబులుధరించు । మునిగిరిజచెల్పదిప్పరాజా
గ్రణీస । మర్పితాశేషభోగంబులనుభవించు । చంద్రఖండావతంసుండుశాశ్వతముగ । నతనిశి
వభక్తివర్ణింపనలవియగునే ॥ ౧౨౪ ॥

సీ॥ ధీరతానిధియైనతిప్పభూనాథుండు గుణరత్నవారాశిగొల్లసుకును | లాస్వయమహానుండగు నన్న
భూనాథు కన్యమల్లమదేవిధన్యచరిత | చింతలపాటిప్రసిద్ధవంశజుని యమ్మండభూనాథుని తనయ
యైన | గోపమదేవినిఁ గోర్కెతోఁ బెండ్లియై వారలలో చిన్ననితనుండు | గవితనప్రవసీయు నిభా
తనయులఁ | దనయులనుగాంచె మువ్వురధర్మమూర్తి | పతుని పెదకృష్ణరాయని రామరాజు | రాచ
సుత్రామ ముడగు తమ్మిరాజవరుని ॥ ౧౨౫ ॥

క॥ ఆగ్రజాతువారిలోపల | సుగ్రాహపరంగసంగ తొక్కి యమునా | విగ్రహాకరసామగ్రీ | ఉగ్ర
ప్రతాపహారికృష్ణ జనపతి వెలయున్ ॥ ౧౨౬ ॥

ఉ॥ ఉష్ణకరాగ్రజోపమున ముజ్జ్వలదానమహత్త్వశాలియై | కృష్ణపదీజలప్రతిమ శీతకళంకమనోవిలా
సుడై | కృష్ణకుమారతుల్యజన కీర్తితమూర్తి విశేషసుంబుడై | కృష్ణనృపాలశేఖరుడు కీర్తి
హింపజగత్త్రియంబునన్ ॥ ౧౨౭ ॥

చ॥ ధృతికనకాద్రికృష్ణజగతీపతితిర్మలరాజువాసభా | పతినుతుఁడిన్నమాంబయను భామినిఁ గూరిమి
తోడఁ బెండ్లియై | యతిశుభలక్షణాఖ్యయగు నాసతియందునఁ గాంచె బుత్రులన్ | సతతపదాన్య
జైనఁ బెద జగ్గవిభున్ చినజగ్గభూవరున్ ॥ ౧౨౮ ॥

క॥ ఆనందనయుగళముజగ | దానందము సేయుచుండ నల రెడు కృష్ణ | క్ష్మానాథుని యనుజన్ముడు |
దానసురద్రుమము రాచ ధరణీపుడలరున్ ॥ ౧౨౯ ॥

సీ॥ పలితశశాంకూరపరిహారవాంఛచే బలుకుతొయ్యలివేణినెనయద య్యె | హాలహాలాశనకీర్తి వెల
యుంచడగునంచు మృడునికంఠంబాక్రమించద య్యె | మృగనాభితిలకాఙ్కమృగలోచనానన తు
లయుండశశికందుఁదుడువద య్యె | నగ్రజాసుజవిశేషగ్రహంబెడఁగోరి కంసారినెమ్మేనుఁగప్పద
య్యెఁ | గానియనివార్యకీర్తిజగత్త్రయూప | మస్తవస్తువిశేషంబులావరించె | నటుతశ్రీల వెలయు
తిప్పక్షితీంద్రు | తనయుడగు రాచవిభుసియుత్తమయశంబు ॥ ౧౩౦ ॥

సీ॥ ఆరాచనృపమౌళిపీరాతిరాజఘో రాజిరంగద్వితీయార్జునుండు | కులపావనుండు పాకలపాటి
తెలుగురాయనిపుత్రిశాంతిచర్యాధరిత్రి | నన్నమాంబాసతిననురూపగుణవతిఁ బరిణయంబై ధర్మ

సరణిచేత | నవ్వసీమమణియందునకళంకనిజకీర్తి చంద్రికాలంకృతసకలభువను | నాత్మజనిం గాంచెవివిధవిద్యాఫణీంద్రు | వర్ణితాకారనిర్జితపూర్ణచంద్రు | వసుమతీనాథదుర్లభవైభవేంద్రు | నఖిలగుణసాంద్రుం గృష్ణరాయక్షితీంద్రు ॥ ౧౩౧ ॥

ఉ॥ ధీరుని కృష్ణరాయజగతీపతియుగ్రకరాగ్రఖడ్గమున్ | వైరులుగాంచి రొంచిసమవర్తియయన్న విసత్యమూ | తనుంజేరినవారలం జెదిరి చెట్లకుంజేరినయట్టివారలన్ | జేరియుంజేరకుండియును జేయునభోగులచిత్రవైఖరిన్ ॥ ౧౩౨ ॥

సీ॥ జలజాక్షుశాఖిస్వాంజనము లేపియటన్న వారుగుసిరాను స్తోమ జూపి | యమకేందువదనయత్యాజ్యవేదియటన్న జనదున్నతాంతాజగతిజూపి | పడతినానానసప్రకరవేదియటన్న ప్రవహిమగిరినిర్ఝరములుచూపి | మానవతీమణిమధితమేదియటన్న నిజమఖశకమలంబు నెలవు జూపి | వనితవర్ణించనెనరించువన్యశాఖ | భక్షణంబన్న హాముపూసపాటిరాచి | రాజనందనపరికృష్ణరాజవిజిత | వనసిరంతరసంచారి వైరినృపతి ॥ ౧౩౩ ॥

సీ॥ తనయులం గాంచెనుత్తమవధూమణులందు ధనమునిచ్చెషించెదర్థియుక్తి | నగ్రజన్ములకు మహాగ్రహారములిచ్చె నర్హాప్తి ఖరివివాహములుచేసె | వితతాంబుపూరపూరితతటాకంబు లనుద్యానములునిల్పె సుస్వియందు | భానుకరుక్మిణీపరిణయాఖ్య ప్రబంధమునకు నాయకత్వముపహించె | వర్ధులకుం గోర్కెలొసగె బత్యర్థులైన | దండిమన్నీలం దలచూపకుండ దరిమె | భువినికీర్తుల పిలసిల్లె పూసపాటి | రాచభూపాలకుని కృష్ణరాయనృపతి ॥ ౧౩౪ ॥

కం॥ బలయుతుడు కృష్ణరాయుడు | బలసోదరయుక్తిరతుడు పరిణయమయ్యెన్ | గలిదిండివంగధాత్రీ | లలనాధిపుపుత్రియైన లక్ష్మీదేవిన్ ॥ ౧౩౫ ॥

వ॥ తదనంతరంబ ॥ ౧౩౬ ॥

సీ॥ కటకేశ్వరముకుందగజపతిసన్మాన సుస్థిరైశ్వర్యుండు సోమనూహి | విద్యాధరుననుదోర్విక్రమశాలికి ప్రియసోదరుండై నవయవినోది | జియ్యనవామక్షితితలాధీశుండు తనధర్మపతియుండుం గని పతన్య | హితబంధుజనమాన్య వెల్లమాంబాదేవి యుద్యానహౌధర్మముక్తి వెలయ | తనవధూమణియందును తక్ష్ణనృపతి | భాగ్యసంపన్నుడైన గోపాలవిభుడు | తన్నభూపతిరఘునాథుడన్న వానిం గాంచెనలువురుసుతుల విఖ్యాతియుతుల ॥ ౧౩౭ ॥

సీ॥ రాజరత్నముకృష్ణరాయక్షితీశుండు వరగొబ్బూరుముక్కులాన్వయభవుండు । తిమ్మభూనాథుండుత త్సునామప్రశస్తసాధ్వీవతంసంబునందు । గనినపాతివ్రత్యవిఖ్యాతి [illegible] గుణాలయంశ వతి । వేరమాంబాదేవి చేర్మినుద్వాహమై యాపభూరత్నంబునందు [illegible] । నందనులసర్వభూ జనానందకరుల । రమ్యసౌందర్యరతిరాజురాచిరాజు । నలఘుగుణసాంద్రుకృష్ణరాయక్షితీం ద్రు । భవ్యతరశీలు వేంకటపతినృపాలు ॥ ౧౩౯ ॥

వ॥ మఱియును ॥ ౧౩౯ ॥

కం॥ వరగొబ్బూరుముక్కులాన్వయ । నరసింహనృపాలవరుని నందనినుగుణో । త్కరలక్ష్మీలక్ష్మియనుసతిఁ । బరిణయమైకృష్ణరాయ పార్థివుడలరెన్ ॥ ౧౪౦ ॥

గీ॥ రాచవిభుకృష్ణరాయధరావరుండు । శ్రీవెలయునట్టి [illegible] ందు । హరికృపాయు [illegible] గాం చినయాబిడ్డ నొక్క । యాత్మజనతంసములలోననగ్రజుండు ॥ ౧౪౧ ॥

ఉ॥ ద్రిమ్మరిశాత్రవుల్ వెఱచి దిక్కులకేగియుముక్కుచుండగా । నమ్మినబంధువర్గముల నారతమున్న నోల్వు సేయగా । సమ్మతిభూజనౌఘములు చంద్రుని గాంచినయట్లు గాంచగాఁ । దిమ్మనృపాలు డేలె వసుధాతలమంతయుఁ గీర్తికాముఁడై ॥ ౧౪౨ ॥

ఉ॥ ఏమిఫలంబుగోరితగ నేమివ్రతంబున నూహ జేసెనో । భూమిఁజరించు వాయువుల భోజనమొల్లక తమ్మభూపతి । గ్రామణి చేతి హేతిభుజగంబు జగంబరుదంద శాత్రవ । స్తోమము ప్రాణవాయువులె చూచి మెలంగెడు సంగరంబులన్ ॥ ౧౪౩ ॥

సీ॥ అమితపున్నాగజాతముకన్నడియె నన్న మదకుంజరములంచు నదరిపడుచు । బలుసువర్ణకకాండము లేచూడనగు నన్న నశ్వప్రకాండంబులని బెదరుచు । నున్నతస్యందన యోగమబ్బెనటన్నఁ దేరులంచును గుండె దిగులుకొనుచుఁ । దతవీరతతుల సంతతుల వానితిమన్న భటులమూకలటంచు భయముఁ గనుచు । నాలములలోన తమ్మభూపాలకావ । తంసచతురంగ సేనలదాడి నోడి । చెదరి వనియున్న శాత్రవుల్ చెట్లపేళ్లు । విన్నఁ జలింతురౌ చాలవిన్నఁ నగుచు ॥ ౧౪౪ ॥

చం॥ చలమున తమ్మభూవరుడు శాత్రవసైన్యముదేభకుంభనిర్దళ । నము సేయమాత్తికవితానము చిందె

డు చందమెంతయుఁ । వెలయునుఁగీర్తిసస్యముల విస్తలఁబల్లుఁగొభూమికన్యకుఁ । లలితలఁబ్రా
లువోయుశుభ లక్షణమోయనిదివ్యులెంచఁగఁ ॥ ౧౪౫ ॥

కం॥ ఆతమ్మనృపతియనుజుఁడు । సీతాచలరాజభామ సేత్వంతరధా । త్రీతలరాజసభావి । ఖ్యాతుఁడు
గోపాలభూవరాగ్రణివెలయుఁ ॥ ౧౪౬ ॥

సీ॥ సత్యభామానిత్యసాంగత్యజాయమా నానంజవిలసనులతఁడునితఁడు । నక్రాంతపుణ్యజనామోద
వృద్ధి దాయకమహోదరకరుఁడనునితఁడు । సంతతాజ్ఞానకీర్తిజనకసవాయతనగు చారుచారిత్రు
లతఁడునితఁడు । మిత్రాసితాహీనశాత్రవనికర విఖ్యాతవాహారూఢులతఁడునితఁడు । నాటిగోపాల
దేవుఁడనేటివారి । ధన్యులనుజేయఁబునరవతారమయ్యె । ననుచునూహింతురాబుధులన్యహం
బు । విబుధనుతుఁడైన గోపాలవిభునిఁగాంచి ॥ ౧౪౭ ॥

ఉ॥ ఫాలవిలోచనప్రతిమ భానుకశౌర్యుఁడుభూసపాటిగో । పాలనృపాలసూనుడితముఁ బాలనసేయున
టన్నయాశచే । నాలములోనన్నపై పలుగవాకృతిపూనఁగనూహచేసిగో । మేలగుయుక్తిచేఁగృణ
ము చేయఁగఁజొచ్చిరిసత్ప్రమచక్రులై ॥ ౧౪౮ ॥

సీ॥ కమఠనాయకునిపై ఖరిపూను శ్రీవధూనిత్యసాంగత్యమీనృపునియంద । యురగాధిపతితోడను
పమింపఁగావచ్చు భాషావిశేషమీప్రభునియంద । దర్పితహరిదంతదంతావళసమాన విపులదో
స్సారసంపదసియంద । కులశైలములగర్వకలనమాన్పెడుధైర్య సామగ్రియిద్ధరాజానియందఁ ।
యలరుచున్నదిబహుభర్తలాటయేమి । ప్రాభవంబొఁనునడయాత్మభర్తయనుచు । భూలలన
దాశ్రయించెగోపాలరాజు । నగ్రియభుజాగ్రపీఠినన్నారతంబు ॥ ౧౪౯ ॥

సీ॥ భోగపైభవకళాభోగంబుఁగనిగిరి ప్రతిపత్తుఁడైనగోపాలుడనుచు । బహులోకరక్షణప్రౌఢిమఁగని
లక్ష్మి బాయనియట్టిగోపాలుడనుచు । ధరణిపాలనధర్మచరితంబుఁగనికుంతి లాలించనలరుగోపా
లుడనుచు । సంతతాతుయపిత్తసామగ్రిగనియువహా పతికాప్తుడైనగోపాలుడనుచు । నుతియొ
నర్తురుబుధులుజిష్ణుఁడనువంశ । కరుడుపాండుయశోవృద్ధికారణప్రభా । వుడనురాజరాజనై
భవ్యకీర్తి । నెరపఁజాలినగోపాలనృపునిఁగాంచి ॥ ౧౫౦ ॥

సీ॥ భాగ్యనిధియైనయట్టిగోపాలన్నృపుని । యనుజ [illegible]
శైలపతుచ్ఛిదాము । హేంద్రుడగునన్న భూపాల [illegible] ॥ ౧౫౧ ॥

సీ॥ ఏరాజవరునాజ్ఞ బాహువామన్న భూ భుజలకొలంగాల్చు [illegible] । ఏరాజ [illegible]
కొంకణీయ యహితాటవులకుదావాగ్నికీల । ఏరాజు [illegible]
[illegible] । ఏరాజుకరుణపాదారవిందాన [illegible] ।
[illegible]గాంగయవన । కటకకర్ణాటకాదిభూకాంత [illegible]
వేంద్రుడియన్న భూపాలహాళి ॥ ౧౫౨ ॥

చ॥ గరిమముగన్న యన్ననృపు ఖడ్గముదాహు [illegible]
వచ్చినరాజమండలిన్ । గదకరితో [illegible] । [illegible]
తయును బాసినవేళ [illegible] రాజమండలిన్ ॥ ౧౫౩ ॥

ఉ॥ అన్ననృపాలుసింగగను నాసను [illegible]
తసేయకే । యన్నసుపర్వరాజసభ [illegible]
యేలసహించుసుధర్మ లోపమున్ ॥ ౧౫౪ ॥

శా॥ ఆలోలాత్మసమద్విరోధిసవ యుంబోనన్న భూపాలుడు । [illegible]గము [illegible]
చంగనంభోజమున్ । [illegible] ।
బునవెల్విగాంచుసుక రంబాసత్క [illegible] ॥ ౧౫౫ ॥

కం॥ ఆయన్ననృపతియనుజుడ । జేయు [illegible] । [illegible]
హాయుడురఘునాథభూవ రాగ్రణి వెలయున్ ॥ ౧౫౬ ॥

సీ॥ కదిసియంటుటమానికదిసియంటంగమీరు దలచుడిగిరిగహ [illegible] । [illegible]
సతియాళలుమీర లరయుడినానావిహారములకు । కుంజరాజులుమానికుంజరాజులుమీరు [illegible]
శీఘ్రప్రవేశమునకు । హరులపొందులమానిహరులపొందులమీర [illegible] ।
వసుమనాప్తులుదలపంగనహితులట్ల । యాచరింతురుకృష్ణరాయక్షితీంద్ర । తనయరఘునాథరా
జదోర్దండచండ । విలసనంబునకెదిరించినిలువలేక ॥ ౧౫౭ ॥

సీ॥ అనిశాంతప్రకాశాధ్యుండుగాలేని శశలాంఛనుడు కేమిచక్కదనము । వసుధనజీర్ణ నకీర్తిపాం ఛాపరుడుగాని భానుసూనునకేమిదానమహిమ । గోపాలనోద్యోగకుశలుడై కనుపట్టు పురుహూతునకు కేమి భోగలీల । బహురూపకల్పిత ప్రతాపలక్షితమైన తపనియ్యగిరి కేమి స్థైర్యచర్య । ఖ్యాతిగను సుందరుండన్న దాతయున్న । దివ్యభోగాన్వితుండన్న ధీరుడన్న । నితరరాయితనికి నెన రాజు లెవ్వరనుచు సిరులు ఘనుడు వర్ణింతురెపుడు ॥ ౧౫౮ ॥

చ॥ అనుపమసంగరాంగణపరాక్రమశాత్రవసర్వగర్వభం । జనకృతికృష్ణరాయనృప చంద్రమపేర వచోవిస్తరలందు గాం । చినసుతులందునగ్రజుడు శ్రీరమణీశ్వరభక్తియుక్తిపా । వనహృదయుండను రాదద స్వపవర్ణ్యుడుగాం చెయశంబుమేదినిన్ ॥ ౧౫౯ ॥

చ॥ స్థిరవిధమూర్తి రాచనృపచంద్రునికీర్తి జగంబునిండనే । విరులుసుమల్లెలే తరులువేలుపురాయని తొంటప్రూనులే । గిరులుహిమాద్రిలేనరులు కృష్ణనపాదరామమూర్తులే । కరులును భ్రనాగములు గాంగదలంతురు మానవౌఘముల్ ॥ ౧౬౦ ॥

కం॥ ఆరాచవిభునియనుజుడు । సిరాహిత సర్వోత్తముం డిల నెనకిరదు । త్యాగప్రతాపభాసుడు । భూరియశుడు కృష్ణరాయ భూభుజుడలరున్ ॥ ౧౬౧ ॥

సీ॥ ప్రళయకాలానలప్రత్యగ్రమూర్తియగా చెలగిశాత్రవుల శిక్షించువేళ । దివిజభూజాతంబునవాతారకీర్తిని మెచ్చుమట్టులర్థుల కొసగువేళ । బహుచంద్రికాసాంద్రపర్వపూర్ణచంద్రుడగా తేజ నశ్రేణి సోక్షించువేళ । వేయిమోములతోడ వెలయుభోగీంద్రుడా నిఖిలవిద్యాప్రౌఢినెరపువేళ । చతురుడై నరేంద్రుసామి వలెనె । యితడు మూర్తులు ధరియించునెన్నియైన । ననుచువిబుధులు వీక్షింతురు కృష్ణ । రాయవిభుకృష్ణరాయభూరమణుగాంచి ॥ ౧౬౨ ॥

కం॥ ఆకృష్ణరాయనామ । క్ష్మాకాంతుని యనుజుండు సకలవిభుశ్రీ । ల్లోకవదనాంబుజాతవి । భాకరుడగు వెంకటపతి పార్థివుడలరున్ ॥ ౧౬౩ ॥

చ॥ కటకసఘోషమై విపుల కాంచినుపంచితనాదయుక్తమై । స్ఫుటరుచికుంతలాగ్రమున బూనుచు నంగమనోజ్ఞలీలమై । నటనముసేయు నెల్లెడల నవ్యగుణోన్నతపూసపాటి । వెంకటపతిరాజవర్యుని ప్రకాశితకీర్తియుదగ్రమూర్తియై ॥ ౧౬౪ ॥

గీ॥ ఆర్యనుతకీర్తి కృష్ణరాయనికువారా । మణులలోన నగ్రజుండు తిమ్మప్రభుండు । ధృతిమహేంద్రాద్రి గంద్రాజు తిమ్మవిభుని । తనయ సింగపసాధ్వి నుద్వాహమయ్యె ॥ ౧౬౫ ॥

మ॥ మనుతుల్యుండగు కృష్ణరాయ విభుతమ్మ క్ష్మాధినాథుండు । పావనియా సింగపసాధ్వియందుఁ గని మున్వర్ధిష్ణులౌ వారినం । దనులన్ ముద్వరరంగభూవిభు, జగన్నాథప్రభుం, గృష్ణరా । యని పేరం దఖుఁ గీర్తిపౌరుష సమగ్రారంభులై రిమ్మహిన్ ॥ ౧౬౬ ॥

గీ॥ ఆర్యనుతులైన వారిలోన గ్రజుండు । దగ్రధర్మక్రియా పాండవాగ్రజుండ । సుగ్రహావిశేష సంతోషితాగ్రజుండు । ప్రాజ్ఞతవహించు రంగభూపాలమౌళి ॥ ౧౬౭ ॥

సీ॥ కఠినశాత్రవగర్వ కాలకూటానల జ్వాలామహాకీలశూలపాణి । యాచకప్రకర గేహాంతర దారిద్ర్య ఘోరనగాఘాంధకార తరణి । నవయౌవనాక్రాంత నారీమణీవిలోచన చకోరకపూర్ణచంద్రమూర్తి । వినయదాక్షిణ్యవివేకాదిసద్గుణోదారరత్ననికాయ వారిరాశి । ధారుణీజనసముదయోద్యానసురభి । సురభిసంతానతులితభానుసవితీర్ణి । ధరణిఁ గీర్తులవిలసిల్లుఁ దమ్మనృపతి । నందనుండైన రంగ భూనాథమౌళి ॥ ౧౬౮ ॥

కం॥ ఆరంగనృపతి యనుజుడు । నారీజనపంచశరుఁడు నానాహితదు । ర్వారబలగర్వలీలా । హారి జగన్నాథభూవరాగ్రణి వెలయున్ ॥ ౧౬౯ ॥

మ॥ నరలోకంబున నిండెఁ బండితకవీంద్రశ్రేణి వర్ణింపఁగా । సురలోకంబున మించెఁ బండితవిపశ్చిత్తుల్ మెచ్చఁగాఁ బన్నగే । శ్వరలోకంబున మీఱె దాన జలయుగ్వారాశి ఘోషింపఁగా । నరవద్యుండగు తమ్మభూవరు జగన్నాథేంద్రు చారిత్రముల్ ॥ ౧౭౦ ॥

సీ॥ విజయయుక్తి వహించు [illegible] యుక్తి వహించు గురుతేజమదిలోనఁ గుదురుపరచు । భావిభవ్యతఁ గాంచు భావిభవ్యతఁ గాంచు జనకోటికాశ్రయస్థానమగుచు । భోగలీలఁ దనర్చు భోగలీలఁ దనర్చు వారి [illegible] జలీల వసుధ పూను । సదయవృత్తిఁ జెలంగు సదయవృత్తిఁ జెలంగు శరణాగతార్తిజనులయందు । నితని చారిత్రములు నుతియింప దరమె । యనుచుఁ దనుఁ గన్న జను లెన్న నధికకీర్తి । మహిమఁ గనుపూస పాటి తమ్మక్షితీశ । నందనుండైన శ్రీజగన్నాథనృపతి ॥ ౧౭౧ ॥

గీ॥ ఆజగన్నాథజననాథునవరజుండు । భూజనస్తుత్యసంతతాద్భుతయశుండు । రాజబింబాననారతి రాజమూర్తి । రాజకులశేఖరుఁడుకృష్ణరాయఁడలరు ॥ ౧౭౨ ॥

సీ॥ అమృతాంశునిరసించునాకారలీలచే నమృతాంశునిరసించునధిపుఁగాంచి । యమృతాబ్ధిశుభగాంచునతిగభీరతచేత నమృతాబ్ధిశుభగాంచురమణుఁగాంచి । యిభవైరియైనగాంచునిద్ధనిక్రమము చే సిభవైరియైనగాంచువిభునిఁగాంచి । నగరాజసిరిఁగాంచుతగుధైర్యమహిమచే నగరాజుసిరిఁగాంచునాథుఁగాంచి । యుభ్భరయొంతసధన్మణియరసిచూడ । దూతుఁరణరంగచకితారిరతుణాతి । దక్షుఁడగుపూసపాటితస్మక్షితీంద్రు । కృష్ణరాయనృపాలునికీర్తికాంత ॥ ౧౭౩ ॥

గీ॥ తమ్మనృపమౌళిగారాపుఁదమ్ముఁడైన । నీతిచతురుండుగోపాలనృపవరుండు । సుగుణవతిగోష్ఠము కులనూగనృపతి । తనయనసప్పదేవినుద్వాహమయ్యె ॥ ౧౭౪ ॥

సీ॥ తనప్రాణనాథుఁబ్రత్యక్షదైవతముగాఁ దలఁచుఁబాతివ్రత్యధర్మనియతిఁ । దనబాంధవులసాహాదసమానంబుగా రక్షించుఁగారుణ్యసముకలిమిఁ । దనసద్గుణములెయుత్తమరత్నములరీతిఁ దగుభూషణములుగాఁదాల్చుమహిమఁ । దనచర్యసాధ్వీవతంసచర్యలకెల్ల నుపమానముగఁజేయు విపులకీర్తి । నలరుదాక్షిణ్యవినయసౌహార్ద్రశాంతి । సత్యవచనవ్రతంబులజన్మభూమి । దీనసంరక్షణక్రియానూనదాన । దేవతరువాటినరసమాంబాంబధూటి ॥ ౧౭౫ ॥

ఉ॥ లాలితభోగవైభవవిలాసమహేంద్రుఁడు పూసపాటిగో । పాలనృపాలమౌళికుల పావనియైనర సప్పదేవియన్ । బాలమృగాక్షియందుసుతు భవ్యగుణోన్నతుఁగాంచెసర్వభూ । పాలనదక్షు మజ్జనకు భాగ్యసమన్వితుఁగృష్ణరాయనిన్ ॥ ౧౭౬ ॥

సీ॥ అంబురాశికిరుధిరాంబుప్రవంతికా నవకన్యకాప్రదానములుసేయు । సకలభూతములకుశాత్రవత నుమాంస భోజనంబులఁబరిపూర్తియొసగు । విమతపార్థివకపాలములచే శివునకు భవ్యకంఠమా లికార్పణమొనర్చు । నకలంకకీర్తిమూర్తికరాజిచేదిశా సతులకాభరణముల్ సంఘటించు । సార గోపాలకృష్ణరాట్ప్రభుండు । తాన్మియంతయువిడిచినిర్దయతఁబూని । ప్రకటరణరంగమునవిహా రంబుసేయు । వేళయందునుధర్మంబువిడువకుండి ॥ ౧౭౭ ॥

సీ॥ నిబిడధారాపాతనిశ్శేషవిదళిత శత్రురాజన్యవంశంబు [illegible] | [illegible] దారితకంధరాంతరములందు | నాహవసంగలూనా [illegible] | శకలీకృతాహితత్స్మాకాంతరథచక్ర సముదయ [illegible] | [illegible] కనులు డెచ్చి | కృష్ణసమశౌర్యగోపాలకృష్ణరాయ | [illegible] | [illegible] జకర్ణధార్యములు సేయు ॥ ౧౭౮ ॥

సీ॥ అరులుగూడినవేళ నప్రకాశతనొందు చంద్రికా [illegible] | [illegible] బైన పలుకుం [illegible] యాల్యలిమేలు పరిహసించి | [illegible] మాని | ఘనవనముల్ తనలోనం [illegible] | శత్రుపురముల డిరుగుచు సభలయందు | [illegible] | [illegible] చుండు | సారగోపాలకృష్ణరాయ [illegible] ॥ ౧౭౯ ॥

సీ॥ తలమీాఁదకుంభముల్ ధరియించుచుసదా స్వకరప్రస్తులసుదిశాకరులనూని | [illegible] కండక్రొవ్వై [illegible] వేళ పెన్నుఁ [illegible] | [illegible] భోజిగా [illegible] | మించినసామంతుల మేలుకూటముల [illegible] | రులరోసి | సకలజనశాసకుండు నిశ్శంకశౌర్య | వృత్తిసదయుండు [illegible] | [illegible] గన్నట్టిగోపాలకృష్ణరాయ | రాజవరునాశ్రయించె ధరావురంధ్రి ॥ ౧౮౦ ॥

గీ॥ రాచభూపాలకునికృష్ణరాయనృపుని | నందనుండై నయన్న భూనాయకుండు | భూవినుతమైనతన్మపదేవియందు | నందనునిఁగాంచె గోపాలనరవరేణ్యు ॥ ౧౮౧ ॥

ఉ॥ ధీనిధికృష్ణరాయజగతీపతి రెండవభార్యపేరమాంబ | [illegible] కుమారులు [illegible] లోనసగ్వధా | శ్రీనుతకీర్తి వెంకటపతి క్షితినాథుడుఁగాంచెనిర్వురన్ | సూనుల [illegible] కృష్ణరాయని యశోధను బేరనృపాలశేఖరున్ ॥ ౧౮౨ ॥

గీ॥ సుకవినుతులైనయీ రాజసుతులలోన | నీతికుశలుండు గోపాలనృపునిసుతుఁడు | కీర్తివహియించె గోపాలకృష్ణరాయ | విభుడు మజ్జనకుండు దోర్విజయశాలి ॥ ౧౮౩ ॥

సీ॥ అన్వయపావనుండై నయాగోపాల కృష్ణరాయఁడు నృపాగ్రేసరుండు । బలశాలిగొట్టిముక్కలము ల్లనృపమౌళి యంగనామణి వెంగళాంబయందుఁ । గనినజగ్గపదేవిఘనుడుచింతలపాటి కృష్ణభూనాథుండుకీర్తిశాలి । మానిసీతిలకంబుమంగాంబయందుఁ గాంచినయట్టికన్యలక్ష్మివధూటి । యనఘుసత్తమసాధ్వీసమగ్రధర్మ । పతులనిద్దఱసతులనుబ్యాహమయ్యె । రుక్మిణీసత్యభామలరుచిరరీతి । యలరఁగృష్ణుండుబరిణయంబైనయట్లు ॥ ౧౮౪ ॥

గీ॥ ఆపధూయుగళంబునందగ్రవనిత । భూరిసద్గుణరత్నవిభూషితాంగి । మజ్జననినిశ్చలక్షమామహిమధరిత్రి । దేవియనవచ్చుజగ్గపదేవియలరు ॥ ౧౮౫ ॥

సీ॥ నిత్యపాతివ్రత్యనియమంబునకుఠావు సత్యవాక్యమునకుజన్మభూమి । దీనరక్షణదయాదృష్టికాధారంబు భాగ్యలక్షణములపట్టుకొమ్మ । వినయవర్తనములవిహరణస్థానమ త్యౌదార్యమునకునేకాశ్రయంబు । నిరుపమానక్షమానియతికిశరణంబు దాక్షిణ్యమునకునాస్థానజగతి । యనుచుసుజనులువర్ణింపనలరుఁగీర్తిఁ । గృతివినుతుడైనగోపాలకృష్ణరాయ । వసుమతీనాథుసతిభాగ్యవతిమదంబ । సకలసుగుణకదంబశ్రీజగ్గపాంబ ॥ ౧౮౬ ॥

గీ॥ ధార్మికాగ్రణిగ్రామైనయాధారుణీశ । చంద్రుకెంపవసతిసదాచారవసతి । ప్రణుతిఁగాంచెనుభాగ్యలక్షణకలాపి । శేషలక్ష్మిసమాఖ్యలక్ష్మిసమాఖ్య ॥ ౧౮౭ ॥

సీ॥ ఈకాంతసర్వంసహాకాంతయక్రాంత శాంతిచర్యావిశేషంబుచేత । నీలతాంగియరుంధతీలతాంగియభంగ నిత్యపాతివ్రత్యనియతిచేత । నీతలోదరియిందిరాతలోదరిజగన్మహనీయభాగ్యసామగ్రిచేత । నీచంద్రవదనవాణీచంద్రవదనస చాతుర్యసత్యవాచానిరూఢి । ననుచునిజబంధుజనులువర్ణనముసేయ । వల్లభునియుత్తమంబైనవంశమునకు । జనకువంశంబునకుఁగీర్తిసంగ్రహించి । యలరులక్ష్మిసమాఖ్యమైనట్టిసాధ్వి ॥ ౧౮౮ ॥

సీ॥ గుణరత్నజలధియాగోపాలకృష్ణరా యక్షమాపతిబంధురక్షకుండు । తనయగ్రసతియైనధర్మైకవసతి సాధ్వీమణిజగ్గపదేవియందు । ఘనుడైనరఘునాథుఁగనకదుర్గాంబికా ధ్యానశీలునినన్నుఁదమ్మనృపతి । లక్ష్మిసమాఖ్యయాలలనయందన్నభూపాలశేఖరునిగోపాలవిభునిఁ । గాంచెనలుపురసుతులవిఖ్యాతియుతుల । సంగరాంగణనిశ్శంకసాహసాంక । సైన్యకోలాహలార్భటశ్రవణమాత్ర । చకితశరణాగతారాతిసదయమతుల ॥ ౧౮౯ ॥

కం॥ వీరలలోనగ్రజుఁడని । వారణరిపువీరమత్త వారణదళనో । దారబలయుఁడమ్మగ్రజుఁడు ।
శ్రీరఘునాథాఖ్యరాజశేఖరుఁడలరున్ ॥ ౧౯౦ ॥

సీ॥ కమలబాంధవవంశకలశపారావారచంద్రుఁడై తనరు నేజనవరుండు । శరణన్నఁ బగవారిఁ గరుణ
తోఁ జేపట్టి రక్షించ నేర్చు నేరాజమౌళి । సకలభూమీసురసంరక్షకుండగు రిపులఁ ఖండించె నేన్ను
పవరుండు । తమ్ములు ముగురు సుందను భక్తి సేవింప ధరణిఁ బాలించె నేధార్మికుండు । వెలయుని
లఁదన పేరిటి విశ్వంభరణ । దక్షుఁడగు స్వామివలె నెయ్యాంధ్రక్షితీశాళు । లాగ్రజుండై నయట్టి మదగ్రజుం
డు । నీతిబలశాలి రఘునాథనృపతిమౌళి ॥ ౧౯౧ ॥

సీ॥ భీమకరపాణిఁ బుతండఁడు కదనాగ్రసంగతా శీలశాత్రవమహాశైలములకు । గంభీరవమితండ దుంతిశా
రాతిధా త్రీశదుర్వృత్తమత్తేభములకు । సైన తేయుఁ డితండు నూన సేనాన్వితా భంగాభియాళి
భుజంగములకు । బాలభాస్కరుఁ డితండాలోలరిపువీర సంతానసంతతధ్వాంతములకు । ననుచు
శూరాగ్రగణ్యులు వినుతిసేయ । సంగ్రహించెదిగంతవిశ్రాంతకీర్తి । ఘనుఁడు గోపాలకృష్ణరాయ
నికుమార । రత్నమైనట్టి రఘునాథరాజమౌళి ॥ ౧౯౨ ॥

ఉ॥ శ్రీరఘునాథు చేతియసి చేతన శించియరాతి సేనతా । కారము పూనిపోవ్రుసుశిఖా గతకల్పకసూన
మాలికా । సౌరభవాంఛ నెత్తుఁపులు చక్కని తేటులఁ బాలుచూచియా । శూరుని ఖడ్గమేయనుచుఁ
జొచ్చును మేరుగుహాంతరంబులన్ ॥ ౧౯౩ ॥

కం॥ ఆరఘునాథుని యనుజుం । డాయూథపదాన్యుఁడఖిల హరిదబ్జముఖీ । వారశిరఃపిచికీలాయిత ।
భూరియశుండైన యన్న భూపతి వెలయున్ ॥ ౧౯౪ ॥

సీ॥ విడువఁ డాశ్రితకోటి, వెన్నిచ్చి పారడు, విమతులై నస్త్రీలఁబురి మువనట్ల । చూడఁడన్యవధూటి, సుర
భూసురార్పితక్షోణులెన్నఁడుఁ దేరి చూడనట్లు । తిరుగఁ డాడిన మాటఁ దీర్ఘసాహసులైన యరులసం
గరభూమిఁ దిరుగనట్లు । మరువఁ డెన్నఁడుమేలు మదిని సీతారామచరణారవిందముల్ మరువనట్లు ।
యెంతను గుణాధికుండయ్యె నితడటంచు । జనులు వర్ణింతురఖిలరాజన్యసభల । విష్ణుసమశౌ
ర్యగోపాలకృష్ణరాయ । నందనుండైనయన్న భూనాథవరుని ॥ ౧౯౫ ॥

చం॥ ఎదిరినచోటఁ గాళి, నుతి యింపుచుమ్రొక్కినచో నవస్త్రియై । కదనములందుఁ జూపరకుఁ గన్పడు నన్నృపపాలు హేతిపైఁ । జెనకక ప్రాలుశాత్రవులు చెందిరిముక్తినటన్న చిత్రమా । చెదిరినవారు కానలవసించియు నైరపవర్గులందరున్ ॥ ౧౯౬ ॥

మ॥ బలియన్నట్టివదాన్యుచేత వెలయున్ బాతాళలోకంబుని । చ్చలుకల్పద్రుమకామధేనువులచే స్వర్గంబురంజిల్లునీ । యిలనుం దందగుదాతయొక్కఁడని వాణీశుండునిర్మించెన । త్యలఘుశ్రీయుతుఁ గృష్ణరాయనృపునీ యన్నక్షమానాయకున్ ॥ ౧౯౭ ॥

కం॥ ఆపృథ్వీశునియనుజుఁడు । భూపాలనికాయగణ్య పుణ్యసమగ్ర । వ్యాపారధురీణుండగు । గోపాలనృపాలుఁడలరు సుగుణనిధియై ॥ ౧౯౮ ॥

ఉ॥ పాలవిలోచనుండహిత పార్థివసంగరరంగభూములన్ । మేలగుకల్పభూరుహము మెచ్చిధనార్థుల కిచ్చువేళలన్ లాలితపంచబాణుడబలావితతింగలఁగించువేళగో । పాలనృపాలశేఖరుఁడు భాగ్యసమున్నతుఁడెంచిచూచినన్ ॥ ౧౯౯ ॥

గీ॥ ఈసహోదరులెల్లవమ్మానుభావ । లోకములఁ బ్రత్యహంబుబహూకరింప । శ్రీమహాదేవికరుణావిశేషమహిమః । బ్రతిభగాంచిరిదమ్మభూపతిని నేను ॥ ౨౦౦ ॥

సీ॥ ఆసేతుసీతాచలాంచితఖ్యాతినా యగ్రజుండైనట్టియన్నృపతి । గురుతేజుడైనయాగొబ్బముక్కులవెంకటాధీశ్వరుండు కేసాంబయందుఁ । గనినలక్ష్మీదేవియనువధూరత్నంబుఁ బ్రాజ్ఞుండు చింతలపాటికేస । నృపతికృష్ణపనామనీరజేక్షణయందుఁ గనినలక్ష్మీదేవియనుమృగాక్షి । సుచిత ధర్మనియతినుద్వాహమైతగ । వారిలోనచిన్నవనితయందు । ఘనగుణాభిరాముగాంచెసీతారాము । డనుకుమారుఁగాంచనాద్రిధీరు ॥ ౨౦౧ ॥

కం॥ సితపక్షచంద్రువైఖరిఁ । బ్రతిదినమునువృద్ధిగాంచు భాగ్యవిశేషో । న్నతుఁడైసీతారాముఁడు । మతిమంతుడుచాలకీర్తి మహిమన్వెలయున్ ॥ ౨౦౨ ॥

గీ॥ మత్పితామహునకుఁబితామహుని గాంచి । రాజనగ్రజుఁడగుకృష్ణరాయవిభుని । నందనయుగంబు పెదజగన్నాథనృపతి । చినజగన్నాథుడునుధాత్రిఁగనిరికీర్తి ॥ ౨౦౩ ॥

గీ॥ వీరిలోన నగ్రజుండాజివిదళితారి । నరవరుండైన పెదజగన్నాథనృపతి । యంత్రజులఁ గాంచె సకలవిద్యాప్రసంగ । రసికుడగు కృష్ణరాయని రామవిభుని ॥ ౨౦౪ ॥

సీ॥ కృతులు మెచ్చఁగ నాంధ్రగీర్వాణకృతులయాశయము లెఱుంగు నిస్సంశయముగ । ... చుమ న్వాదివిరచించు స్మృతులందుఁ గలుగు భావంబు నిష్కల్మషముగఁ । గరతలామలకంబుగా వడి ... చు సభ్యులెన్నఁగ నీతిశాస్త్రసరణి । నశ్వారోహగ్రహణాశ్వగజారోహణాదిచాతుర్యతనొప్ప హించుఁ । దనకు సహజంబులైనట్టి దానవిద్య । ... నుతుడైన పెదజగన్నాథరాజ । నందనుడు కృష్ణరాయ ... విభుండు ॥ ౨౦౫ ॥

కం॥ ఆనరనాథుని యనుజుఁడు । దీనాశ్రితకల్పశాఖి ... । ధ్యానవసంతుఁడు రామ । ... నాథుడు కీర్తిఁ జెందు సర్వక్షోణిన్ ॥ ౨౦౬ ॥

సీ॥ తనమనఃకమలంబు వనజాక్షుచరణభావనము చేయుఁగులఁ బావనముగాఁగ । దనకరంబఖిలార్థి ... ద్రవ్యబలనివారణము చేఁ గీర్తికారణముగాఁగ । దనమండలాగ్రంబు దర్పితారాతిభంజనము ... నరంజనముగాఁగ । దనముఖాబ్జంబు సుధాకల్పమధురభాషణము చే విబుధతోషణముగాఁగ । వె లయు నిజకీర్తిచంద్రికావిసరనిత్య । నవనవామోదభావితకువలయుండు । నప్రమరిపు రాజు పెదజగన్నాథరాజ । నందనుండైన రామభూనాయకుండు ॥ ౨౦౭ ॥

గీ॥ ఈనృపాలకశేఖరులిరువురందు । నగ్రజుండైన కృష్ణరాయప్రభుండు । నందనులఁ గాంచె శ్రీజగన్నాథనృపతి । నన్నభూపాలవరుని నందగ్రజుండు ॥ ౨౦౮ ॥

మ॥ నరలోకస్తుతవైభవోన్నతి మరున్నాథుండు, మాధవ్యసుం । దరనాచామహిమంబుచేఁ బవన భుజన్నాథుండు, భీమాహవా । తరరోషోగ్రతచే తపత్కిరణహారి న్నాథుండు, లోకంబులన్ । సరసుల్ మెచ్చఁగఁ గీర్తిఁ గాంచెను జగన్నాథుండు భాగ్యోన్నతిన్ ॥ ౨౦౯ ॥

మ॥ స్థిరవిఖ్యాతికరప్రభావనిధియౌ శ్రీమజ్జగన్నాథభూ । వరునుగ్రాహవలీలఁ గాంచి యహితుల్ ప శీలించుచు వ్వేళలన్ । నరుడౌ తన్న నరుండు గాదనుచు నెన్నన్ రెండు వాక్యంబులున్ । బరగున్ సత్యములై సమస్తవిబుధుల్ ప్రాథిన్వివేకించినన్ ॥ ౨౧౦ ॥

కం॥ అన్నరసినాథునియనుజుం । డన్నృపాలకుఁడు వెలయు నతనిరవిజుఁడే । యన్నన్ గాండివధరుఁడే । యన్నన్ దానైకనిరతి నన్నృతంబగునే ॥ ౨౧౧ ॥

ఉ॥ ధన్యుఁడు, సత్కవిస్తుతవదాన్యుఁడు, సద్గుణసంగృహీతసా । జన్యుఁడు, విద్విషద్భయద జన్యుఁడు, శేషనృపాలరాట్సభా । మాన్యుఁడు, పాదపద్మనినమద్వినయాన్విత సేవమానరా । జన్యుఁడు, కృష్ణరాయనృప చంద్రునియన్న విభుండు ధారుణిన్ ॥ ౨౧౨ ॥

కం॥ ఈనృపతులలోనగ్రజుఁ । డైనజగన్నాథభూవరాగ్రణిగాంచెన్ । సూనులనుగృష్ణరాయని । భానుప్రభుఁడైనరామభద్రనృపాలున్ ॥ ౨౧౩ ॥

కం॥ క్షితినుతనముగునీరాజ । ద్వితయమునందగ్రజుండు తృప్తారాతి । క్షితిధరపక్షవిఖండన । శతమన్యుఁడు కృష్ణరాయ జనపతి వెలయున్ ॥ ౨౧౪ ॥

ఉ॥ రాయఁడు విష్ణుభక్తి, నిజ బాంధవరక్షను పేదయెన్నఁడున్ । బోయఁడు, సంగరాగ్రమున, జిక్కని మ్రొక్కనిగర్వితారులన్ । గాయఁడు, కీర్తిఁబాపిసుమతుల్ గన్గొనియేమరియైనఖడ్గమున్ । వ్రేయఁడు, కృష్ణరాయఁడు కవిస్తవనీయయశోవిలాసుఁడై ॥ ౨౧౫ ॥

కం॥ ఈనుహితకీర్తిధన్యుఁడు । రానూనమదనుండు కృష్ణ రాయఁడుసుగుణ । స్తోమఖనియైనసీతా । రామసమాఖ్యాతపుత్ర రత్నముఁగాంచెన్ ॥ ౨౧౬ ॥

గీ॥ రాజసత్తముఁడు కృష్ణరాయవిభుని । జనకుఁడైనజగన్నాథఘనునియనుగుఁ । దమ్ముఁడన్ననృపాలుడాత్మజునిఁగాంచెఁ । గృష్ణరాయనిగోపాలకృష్ణవిభుని ॥ ౨౧౭ ॥

గీ॥ ఉగ్రబలశాలివీరిలోనగ్రజుండు । కృష్ణరాయఁడుసుతుఁగాంచెఁగీర్తియుతుని । సుకవిసముదాయ వర్ణితసుగుణజాలు । నన్నభూపాలుదానవిద్యావిశాలు ॥ ౨౧౮ ॥

సీ॥ పృథుకీర్తిశాలియౌపెదజగన్నాథేంద్రు రెండవతనయుండఖండయశుఁడు । రామభూపాలుండు రణరంగవిజయుండు సుతులమువ్వురఁగాంచెసుజనహితులఁ । దరుణీజనానందకరచంద్రదివిజేంద్ర నందనాకృతిజగన్నాథనృపతి । నిత్యదానక్రియానిశ్శంకసంకల్ప రవిసూనునిభుఁగృష్ణరాయవిభుని । శౌర్యనిధిభగవన్నామజనవరేణ్యు । వీరలన్యోన్యసాహాయ్యత్రవిమతజైత్ర । బలపరాక్రమసుచరిత్రభవ్యగుణన । మగ్రతఁజెలంగుచుండిరందగ్రజుండు ॥ ౨౧౯ ॥

సీ॥ సింహాదిరాజన్యసింహాంబుభండనో ద్దండారిమ త్తవేగండములకు । నూర్జాండుడే రాజమార్తాం డుడరివీర వారగర్వమహాంధకారములకు । నింద్రుడీరాజదేవేంద్రుండుప్రతిపక్ష గిరిపక్షవిచ్ఛేద కరణమునకు । నీశ్వరుండీధరిత్రీశ్వరుండువిరోధి కూటవార్యాకాలకూటమునకు । ననుచుసకల ధరిత్రీశులభినుతింపఁ । గీర్తిఁగాంచెనునరవరాగ్రేసరుండు । రామభూపాలునిపుత్రరత్నమైన । నయగుణోన్నతిశ్రీజగన్నాథనృపతి ॥ ౨౨౦ ॥

గీ॥ ఆజగన్నాథరాజేంద్రునవరజుండు । దానమానక్రియాతోషితద్విజుండు । శత్రుగర్వాపహారిదు ర్జయవిభుండు । భువినలరుకృష్ణరాయాఖ్యభూవిభుండు ॥ ౨౨౧ ॥

సీ॥ కనుదోయినునుగెంపుజనియించుటయచాలు విమతులగుండియల్ గ్రీలఁజేయఁ । బడగలెత్తఁగ నాజ్ఞయిడినమాత్రనచాలు పెక్కువైరులగుట్టలెక్కఁజేయ । జటులమాతురగంబుచబుకసేయు టచాలు మొరయుశాత్రవకోటిమ్రొక్కఁజేయఁ । గినుకతోఖడ్గంబుఁ గేలఁబూనుటచాలు కరి నాహితులఁబూరిగరువఁజేయ । నహహాయితడజనా్ౕశంజెయగునటంచు । సూరులునుతింతు రాహవక్షోణియందు । ప్రాభవమహేంద్రుడగుపూనపాటింపు । రాజరత్నంబుశ్రీకృష్ణరాయ నృపుని ॥ ౨౨౨ ॥

కం॥ సుగుణాఢ్యుడతనియవరజు । డగణితగుణరత్నవార్ధి యగ్రజసేవా । ద్విగుణీకృతసౌజన్యుడు । భగవాన్రాజేంద్రుడలరుఁ బ్రజ్ఞానిధియై ॥ ౨౨౩ ॥

గీ॥ గురులయందుననగ్రసోదరులయందు । హరిహరులయందుభక్తితుల్యంబుగాఁగ । వివిధసభలం దునిజకీర్తివిస్తరిలఁగ । భగవదాఖ్యతమూజానిప్రౌఢిఁగాంచు ॥ ౨౨౪ ॥

సీ॥ సుగుణాఢ్యుడిందగ్రజుఁడుజగన్నాథుండు సుతుఁగాంచెవెంకటపతిసమాఖ్యుఁ । గృష్ణరాయడుగాంచెఁగృష్ణపదధ్యాన సైపుణ్యుడగురఘునాథనృపతి । రూపసున్మథుడైనగోపాలవిభుడు నాచా ర్యభూపతియన్నశౌర్యయుతుల । భగవత్సమాఖ్యుడౌపార్థివేంద్రుడుగాంచె ననఘుశ్రీరా ముడనుకుమారు । వీరలితరేతరస్నేహవిలసనమునఁ । గల్పవృక్షాంకురంబులగౌరవమున । నంత కంతకుఁదేజోబలాఢ్యులగుచుఁ । గీర్తిగనుచుండిరవనిసద్వర్తనముల ॥ ౨౨౫ ॥

గీ॥ పృథుబలుడుకృష్ణరాయనిపిన్నసుతుడు । పినజగన్నాథనృపమౌళిపేర్మిఁగాంచె । భాగ్యయుతకృ ష్ణరాజభూపాలరాజ । నామవిఖ్యాతమైననందనయుగంబు ॥ ౨౨౬ ॥

గీ॥ వీరిలోనగ్రజుండై నవిభవశాలి। కృష్ణరాయడువిలసిల్లువిష్ణుపాద। సరసిజధ్యానపావనస్వాంతు
డగుచు। వైరిభీకరభుజశౌర్యవంతుడగుచు ॥ ౨౨౭ ॥

కం॥ ఆపృథ్వీశుసియనుజుడు। భూపాలుండలరువైరి భూపాలజయ। వ్యాపారపారగుడుసు। వ్యా
పారయశఃప్రకాశితా శాంతరుడై ॥ ౨౨౮ ॥

ఉ॥ సీలగళోపమానభుజనిశ్చలశౌర్యసి పూసపాటిభూ। పాలునికీర్తిశాత్రవులఁ బట్టఁగవెంబడిసేగు
వైఖరిన్। శైలములెక్కువారిధులు చక్కఁగదాటుసమస్తదేశముల్। హాళినతిక్రమించుమహారి
దంతములన్ జరియించునిచ్చలున్ ॥ ౨౨౯ ॥

గీ॥ వీరిలోనగ్రజుండైనసూరవరడు। కృష్ణరాయడుభూవరాగ్రేసరుండు। తనయుఁగాంచెజగన్నా
థధరణినేతఁ। గణ్ణసమదాతశాత్రవోత్కరవిజేత ॥ ౨౩౦ ॥

సీ॥ తదవరజుడుయశోధనుడుభూపాలుండు సుతులనేగురఁగాంచెసుకృతయుతుల। ననఘుండుకృ
ష్ణరాయడుభగవాన్రాజు కొండభూపతియునఖండకీర్తి। పెదజగన్నాథుండుపినజగన్నాథుండు
ననువారివారితోగ్రారిబలులఁ। గడగిమందారాదికల్పవృక్షములైదు జనియించెనీరీతిననితరీయ।
ఘనవదాన్యతఁగన్నసత్కవులుచాల। వర్ణనముసేయసాభాగ్యత్రవర్తనమునఁ। బూర్వరాజుల
యట్లనద్భుతచరిత్ర। నలరుచుండిరివారిలోనగ్రజుండు ॥ ౨౩౧ ॥

ఉ॥ ఆలములోనభీతివిప దానతుడై శరణన్నవైరిపై। వ్రాలగనీడువాలుబుధ వర్గమునెన్నడునన్య
యాచనా। లోలతనొందనీడుజన లోకశరణ్యుడుపూసపాటిభూ। పాలునికృష్ణరాయడు నృపా
లనికాయకిరీటరత్నమై ॥ ౨౩౨ ॥

కం॥ ఆజనవిభునసుజన్ముఁడు। భూజనసంస్తుత్యనిత్య పుణ్యోదయవి। భ్రాజితయశుఁడై భగవా। న్రా
జేంద్రుండలరుసమర రంగార్జునుడై ॥ ౨౩౩ ॥

మ॥ మృగరాజున్నిరసించునద్భుతబలో న్మేషంబుమాన్పున్నిజం। బుగకుంగప్రకటీభవన్మహిమడా
భూభృత్కులాధీశునిన్। జగమెల్లన్ వెలుఁగందఁగాఁడె గడునిశ్శంకప్రభావంబుచే। భగవాన్రా
జుయశంబుతద్భుజ బలప్రారంభసంకాశమై ॥ ౨౩౪ ॥

కం॥ ఆనరవరుననుజన్ముడు। దానజితస్వర్గశాఖ ధరణీశసభా। మానితసద్గుణరత్నాం। భోనిధియైన
ట్టికొండ భూపతివెలయున్ ॥ ౨౩౫ ॥

సీ॥ సాకజరస్గవీసంతానవిభ్రమా భ్రమువల్లభులఁ గెల్చు [illegible] యాచలోపరిసుహాసి
యపాటీర వాటికఁ గెల్చునవాచియందు । [illegible] క్షమా [illegible] గెలు
చుఁ బ్రతీచియందుఁ । శైలాసతుహినాద్రి [illegible] గెలుమునుదీచియందు । సకలది
గ్విజయారంభజతురతావి । [illegible] సత్క్రీప్రాసపాట । కొండభూపాల [illegible] గమన।
యలరువల్లభసాధర్మ్యకలితయగుచు ॥ ౨౩౬ ॥

శా॥ ఆపృథ్వీశకులాగ్రగణ్యుననుజుం డాశేతుసీతాచల । [illegible] భాజితయశస్సాంద్రభ
వచ్చంద్రికా । వ్యాపారానుదినప్రకాశితదశా [illegible] । తానాతఁడు [illegible]
నుజగన్నాథుండుధాత్రీస్థలిన్ ॥ ౨౩౭ ॥

కం॥ ఆరాజేంద్రునియుపరజు । [illegible] । [illegible] । [illegible]
వహించెఁ జినజగన్నాథుడిలన్ ॥ ౨౩౮ ॥

మ॥ నరలోకస్తవనీయుడౌ చినజగన్నాథేంద్రుబావాసిసే । [illegible] లభయ
క్షోభంబుచాలించకో । వరహేమాద్రిమహాగుహాంతరములన్ [illegible] । [illegible]
గంజాతురమందనందనవనీ [illegible] ॥ ౨౩౯ ॥

సీ॥ భూపాలరాజేంద్రాపుత్రరత్నంబులై యులఁగీర్తిగన్న [illegible] । కొండభూపతిగాంచె గు
ణమూర్తిసుందరా కృతిరఘునాథుండుకృష్ణరాయ । [illegible] సు
వర్ణితుడుజగన్నాథరాజు । పుత్రులఁ గాంచె [illegible] యూదార్యఘను
లఁ । జినజగన్నాథనృపతిగాంచెనురణాగ్ర । భీమబలుభగవాన్నాజనామధేయు । [illegible]
ద్దిఁగాంతురువిబుధవర్ణ । త్యాగియౌదార్యశౌర్యసామగ్రి [illegible] ॥ ౨౪౦ ॥

ఇది వంశావళి.

ఉ॥ మాధవపర్వనుండియును మామకవంశమునందుఁ గల్గుధా । శ్రీధవకోటి [illegible] గుల దేవత [illegible]
లోకమాతవి । [illegible] ధరకన్న [illegible] జనపూజితయింద్రకీలస । [illegible] దు
ర్గయభీష్టములిచ్చునెప్పుడున్ ॥ ౨౪౧ ॥

సీ॥ శరణంబులేదేవిచరణంబులంబుజ ప్రభవాదిదేవతాప్రకరములకు । విదితంబులేదేవియుదితంబు
లామ్నాయసారరూపమునవిశ్వంబునందు । భువనంబులేదేవి [illegible] శ్వర్యప్రదాన

చాతుర్యమునకుఁ । బ్రథితంబులేదేవికథితంబులునుసీం బ్రసమితిచేబహుపురాణములయందు । నమ్మహాదేవిసకలదేవాధినాథ । మకుటకీలితమాణిక్యనికరకాంతి । రాజినీరాజనాతివిరాజితాం ఘ్రి । కమలవిలసిల్లుబెజవాడకనకదుర్గ ॥ ౨౮౨ ॥

సీ॥ సామేననిడుకొన్న సామియొక్కఁడెయుంగు మోహనంబై నతసమ్మతిగీల। విపులాక్షిగతమైనవేల్పు దోయియొయుంగు కీర్తితకృపావిలసనంబుఁ। గరముప్పై విహరించుకలికిచిల్కయొయుంగు నా ర్తాభయప్రదానాతిశయముఁ । గనుసన్నమెలఁగెడుకమలాలయయొయుంగు శిరులాశ్రితులకిచ్చు చేష్టితములు । గాక వేరొకపురుషుడుగాంచి తెలియఁ । గలరెయీభువనోత్కరంబులనటంచుఁ । గవులచేసన్న యోగిపుంగవులచేత । వినుతిగాంచునుబెజవాడకనకదుర్గ ॥ ౨౮౩ ॥

షష్ఠ్యంతములు.

కం॥ ఈనృకృష్ణచారిత్రవి । నోదినికిమనోజహార మనోజలజనుదా । సాదినికిభక్తజనతా । హ్లాదిని కిత్రిలోకపాల నామోదినికిన్ ॥ ౨౮౪ ॥

కం॥ స్వామినికిమదనసంహరు । భామినికిసుధాకరవదన పంకజరాకా । యామినికినార్తరక్షణ । కా మినికిమరాళరాజ గజగామినికిన్ ॥ ౨౮౫ ॥

కం॥ హరిణికినింద్రకీలవి । హారిణికిసగర్వదుర్వ శాసురబల । సంహారిణికియోగిమానస । చారిణికిని జాశ్రితౌఘ జనకారిణికిన్ ॥ ౨౮౬ ॥

కం॥ నికటగతకృష్ణవేణీ । సకమలపీఠికదంబ సంచారసము । త్సుకమందపవనసేవా । వికసితవదనాబ్జ వతికి విశ్వాకృతికిన్ ॥ ౨౮౭ ॥

కం॥ నగరిపుపట్టణసంనిభ । జగదాశ్చర్యప్రదాన చణజయవాటీ । నగరవరకనకదుర్గా । భగవతికా శ్రితవితీర్ణ భాగ్యోన్నతికిన్ ॥ ౨౮౮ ॥

వ॥ సభక్తికంబుగానే సమర్పింపంబూనిన శ్రీ కృష్ణవిజయంబను మహాప్రబంధంబునకుం గథాక్రమం బెట్టిదనిన ॥ ౨౮౯ ॥



ప్రథమాశ్వాసము.

చం॥ సరసులజీవనంబులకు సంభవమందున నేకభంగముల్ | నిరతమహాప్రదాతలకు నిక్కపుసంపలనంబు పుట్టుని | ధ్ధరసుమనోగణంబుపతి తత్వము పూనుభవమ్మునఁగతిన్ | సరసిజలోచనామణుల చాయకు డాయకు మందమారుతా ॥ ౫౪ ॥

ఉ॥ పొందుగ పుష్పయాగమునఁ బొల్చిన కొమ్మలఁ జేరియుంటి చుమ్మీ | చందనశైలసక్తిగాంచి నఘజాలంబులఁ గూడు చుమ్మీ పరి | స్పందనశీలవన్మధుప షట్పదలంబున వృద్ధిగాంచుచుమ్మీ | నిందకుభాజనంబవయి నీవు చరించెదు మందవాయుతా ॥ ౫౫ ॥

సీ॥ అగ్నితోఁ బొందు సేయు టెంతనితలంచి | సతులపాలిటికెల్ల నర్కుఁడై యగ | కలవిషాగ్నులతోఁ బొందుగూడినాఁడ | వహహా మలయాద్రిపవననిన్నుఁ నగుదు ॥ ౫౬ ॥

గీ॥ ఎదురునా కెవ్వరనిదర్పమేర్పడంగ | మగువలగలంపనేల వేమఱుఁ పిరి | దూరమై యున్నవాఁడు మధువిరోధి | మగుఁడు నీగర్వమికనైన నమానరాదె ॥ ౫౭ ॥

గీ॥ ఓవసంతయువతిభావసంతాపంబు | సేయుసీదుదుష్టచేష్ట లొఱిగి | వనజభవుఁడు సిత్యవసవాసిగాఁ జేసె | నపుడుమానసైతి వాత్మచర్య ॥ ౫౮ ॥

సీ॥ అతివృద్ధతరులకుద్యత్పలాశప్రజా క్రాంతి చూపిన పాపకర్మమైన | మహామేత ద్విజప్రకరంబుబంధమూ వృతముజేసినమహావృజినమైన | జగతినుత్తమజాతిసౌభాగ్యమంతయు హరియించఁగాను సైన దురితమైన | కమనీయసుమనోనికాయంబుశేమధు వానించు కలుషవిధానమైన | నిన్నుఁ బొంది

గానలేదయ్యా నీవసంత । వెన్నుగన్నులఁ జూడ లేకున్న చిన్ని । కన్నియల నెంచుమతమూనె కొన్న
యీస । మున్న తప్పుకల్మ మంటై ననుమపకున్న ॥ ౫౯ ॥

క॥ అనియందరనిందించిన । వనితలతోసుంతలుమివ్వుల నాడినయట్లే । సుసుపటికన్నంగన్నం । గన
లినుమడియైననధిక కాతరలగాంచిర్ ॥ ౬౦ ॥

సీ॥ కడిదివేల్పులకెల్లఁ గళలియ్యగాఁ జాలు జాబిల్లివారిలో చాలపెద్ద । కమలవాసినియందు కమలనే
త్రుడుగన్న దర్పకుండు ప్రధానసైవతంబు । ఋతువర్గములకెల్ల పతియా వసంతుండ య్యమరవ
రులలో నన్యగ్రయాయి । తగనెల్ల ప్రాణిసంతతులకంతర్యామి పవనుడారయ పరబ్రహ్మమూర్తి ।
వందనార్హులనిందరనిండ చేసి । మందబుద్ధులమైతిమేమందమింక । సుందరులవెంపములకే
యమందభయము । పొందునోయసితలచియాయిందుముఖులు ॥ ౬౧ ॥

గీ॥ ఆనిశాకాంతు,నాకంతు,నావసంతు, । నానభస్వంతు,నతినిర్మలాంతరంగు।లగుచుఁ బ్రార్థించుట
కుకుహూహాలముగాంచి । పలికిరీరీతి మృదులవాక్ప్రౌఢి వెలయ ॥ ౬౨ ॥

పంచచామరము॥ నమోనమోమహాతమోనినాశకృత్ప్రభావితా । నమోదితత్రివిష్టపాయనందివాహ
శేఖరో । త్తమాయనుత్తమాయగేయధామసద్మపద్మనే । త్రమానసోద్భవాయసర్వతారకాధి
పాయతే ॥ ౬౩ ॥

సీ॥ ఘనజరామరణరోగములకౌషధమైన యమృతంబు నీయందయమరెఁగాదె । కమలాక్షునెదకలం
కారమై విలసిల్లు పాలతినీతోడ నెపుట్టగాదె । యఖిలలోకాధీశుడగు శైలకన్యకా జానియాదల
నిన్నెవూసెగాదె । త్రిజగంబునకునైన దివసాతపగ్లాని హరియింప నీవదిశైత్యతిగాదె । రహియి
తరదేవతలకునీమహిమలోన । లేశమాత్రంబుగలదె ప్రాలేయకిరణ । వేయునేటికి నిన్నె సేవింపవ
లయు । జగతికల్యాణకాంక్షులౌ జనులకెల్ల ॥ ౬౪ ॥

గీ॥ అలనలువకన్న చంద్రనీపథికుడనుచుఁ । దెలియగా వచ్చె మీజన్మదేశచింత । శౌరిహృదయాంబు
జంబునీజన్మభూమి । నాభికంజాతమతని జన్మస్థలంబు ॥ ౬౫ ॥

గీ॥ ఆర్తగర్వక్రియాదుర్వశాంతరంగ । మత్తశంబరదైతేయమర్దనాయ । విత్తరాజ్యాదికాంతాని
వృత్తహాని । చిత్తదళనాయ తేనమశ్చిత్తజాయ ॥ ౬౬ ॥

సీ॥ వరకీర్తి వెలయధీవరవరాహోహాస ర్వామ్నాయవిదుగన్నయుబ్బరంబు । జడరూపమైనట్టిజడకుం
భమునమహామానీంద్రుడుద్భవంబైనవింత । శరకాండమునసర్వశరతత్వసంపేది యువనీసురు
డుపుట్టినట్టియరుదు । గురువధూమణియందుగురుదీప్తిసౌమ్యుండు జనియించినట్టివిస్మయపుచ
రిత । యావిగాగల్గునత్యద్భుతావహంబు । లన్నియును నెన్నమదనసీయలుకచిన్నె । వెలయ
నైకొన్నక్రొన్ననవింటిపంట । తనముసిరిచూపువిరిచూపుపనులుగావె ॥ ౧౭ ॥

ఉ॥ రూపములేనిచేసమ్మదు రూపముగన్ననవప్రసూనమే । చాపముచాదతుల్యమగు సాయకపంచ
కముగాలభించిగా । రీపతిముఖ్యనిర్జరవ రేణ్యులనెల్లవృశీకరింపగా । నోశీనసీమహాత్వమిక
నెక్కడగల్గునెపంచసాయకా ॥ ౧౮ ॥

సీ॥ మదనసీవదనధర్మంబుపూసినయంత మానవెజాతిధర్మంబులెల్ల । కుసుమశాస్త్రకసీవుగుణముగూ
ర్చినయంత నణగనెసౌశీల్యగుణములెల్ల । నలినాస్త్రసీవుకాండముఘటించినయంత డయ్యనెని
యమకాండంబులెల్ల । కామసీవస్త్రసర్గంబొనర్చినయంత గదలవెధైర్యసర్గంబులెల్ల । కీరతు
రగాధిరూఢయమ్మేరువంత । వింటివాడైనగానిసీవింటియదుట । నిలువజాలునెడగములన్నియు
నువెదకి । చూచినగలాడెసీయంతశూరవరుడు ॥ ౧౯ ॥

కం॥ చైత్రావియోగిమానస । క్షైత్రాపంచాస్త్రనిత్య సాహాయకచా । రిత్రాయీనవసారస । నే
త్రాళింగలచనేల నిరుపమగాత్రా ॥ ౨౦ ॥

సీ॥ నిత్యనిహారాతినిహతిగందకయుండ గావవేబహుపద్మకాననముల । జీర్ణతాశలనచేజెలువుదప్పక
యుండ రక్షింపవేమహారామసమితి । జననాదిమూలకతాసంశయంబెడలించి పాలించవేసర్వప
రభృతముల । క్షుధయెల్లనణగంగమధురసంబర్పించి ప్రేమపోషించవేభృంగపఙ్క్తి । నిటులపరి
పాలనక్రియాపటిమగన్న । నీకుసునరించెనువిరించినిజముగాగ । మాధవాభిఖ్యయష్టహోమహాను
నినేర్పు । సంతసించంగదగునోవసంతమివుల ॥ ౨౧ ॥

గీ॥ సురభియొకటిసర్వసురవాంఛితత్యాగ । లక్షణమునదివిజెలంగుచుండ । సురభినీవుసర్వనర
వాంఛితత్యాగ । లక్షణమునభువిజెలంగవలదె ॥ ౨౨ ॥

క॥ అతులసుమబాణబాణా । హాతులకు మితిలేనియట్టి యలతగనినయీ । సతులగరుణించివీరల । మతులకునుల్లాసమిమ్మర మందసమీరా ॥ ౭౩ ॥

సీ॥ [illegible]ంతరాత్మనై [illegible]ండినసీవు పంచంబుఘాతసేక్షించఁగలవె । నీవుసాహాయ్యంబు నెరపకుండినఘన [illegible]శేకిల్ జలమున్వర్షించఁగలవె । నీవుయోగ్యపుత్రోపనీవకుండినసస్య తరులతల్ ఫలములుదా[illegible]గలవె । నీవుసౌత్రిక[illegible]సేరకుండినజగ ద్వితతిలోపలనగ్ని వెలుఁగగలవె । హరిహరసరోజ[illegible]కృలయట్లనీవు । జగమునెన్నంపసయుంపసమయంబేయ । క[illegible]మైయున్నవాడవీకమలముఖుల । [illegible]పనపవనా ॥ ౭౪ ॥

గీ॥ పణతాబనయనలీచంద్రముఖులుసి । వేణవాహాసుండవెంచినాడ । [illegible]మైనయట్టి బాంధవుడవు [illegible] । [illegible]వీరిమనుపభవమెనీకు ॥ ౭౫ ॥

కం॥ [illegible]యాచందంబునన । వ్యనితామణులెల్లరాజు వలరాజువసం । తునిమలయగంధవహునిక్ । వినుతించినయంతలోన విస్మయమమరన్ ॥ ౭౬ ॥

గీ॥ [illegible]కన్యామణులయంతరంగజాత । కంతుసంతాపమొకకొంతశాంతమయ్యె । హరివిరహాధూ[illegible] । [illegible]ములుగడపుచునుండిరారామలంత ॥ ౭౭ ॥

కం॥ హరిహాయునిరాజధానిక్ । హరికొన్నిదినంబులుండి యాత్మప్రియులౌ । హరిమధ్యలఁజింతించెను । [illegible]వారిక్ ॥ ౭౮ ॥

గీ॥ తల[illegible]నుండుహృ[illegible]యంబుగలిబి[illegible] । నిదురగానసిరేలనుస్మదశుకాళి । గదియుబెదరు పగల్లనుగడియలెల్ల । [illegible]ంతసమయంబుగడపుచుండి ॥ ౭౯ ॥

కం॥ [illegible]సత్యభామా । పికవాణీసహితుడగుచు బృందారకనా । యకుడనుపననుపమానో । త్సుకతక్ నందనవనంబు జూచుతలపుచేక్ ॥ ౮౦ ॥

చం॥ గరుడునినెక్కియక్కజపు కౌతుకమొప్పగసౌధవీథులక్ । సురరమణీమణుల్ విరుల సోనలునింపగనొందరిందుమం । దరవదనల్ గృహాంగణప దంబులనిల్చినివాళులీయగా । నరిగెఁగిరీటరత్న రుచు లంబరభాగమలంకరింపగక్ ॥ ౮౧ ॥

చం॥ చనిచని కాంచనాంబరుడు సయ్యనగాంచె సమీపగాంగపా । వనవన వాహినీగతను వర్ణసరోజని కాయకల్పభూ । జనికరజాతనిత్యనిక చప్రసవాళిగళన్మధూళికా । వినిమయశీలభృంగరవ విస్తృతదేవవనీలలామమున్ ॥ ౮౨ ॥

క॥ కాంచి ప్రవేశించి తిలో । కాంచితశుభమూర్తియైన హరియుత్తరినా । చంచలలోచన పొంగమి । ఞ్చించిసుధారసనముల్ల సితమృదుసూక్తిన్ ॥ ౮౩ ॥

క॥ ఇదికల్పకతరురాజం । బిదిసంతానాభిధాన మిదిమందారం । బిది పారిజాతభూజం । బిదిహరిచందనమటంచు నెరుగబలుకుచున్ ॥ ౮౪ ॥

సీ॥ ఎడయొన్న పసులేకయడరుతేనియవాన నానిపుష్పాదికొలంపులై నచోట్లు । బలితంపు చివురుజొంపములసంపదలచే ముమ్మరంబుగనిరుల్ గ్రమ్ము చోట్లు । లమయంతబాలును గ్రమభరంబులకొన పూరంబులేరులై పారుచోట్లు । విరిసివాడనిపూలసిరి వెలుంగునరేయి పగలన్న భేదమేర్పడని చోట్లు । మదముగదురంగ వెదలుతుమ్మెదలరొదయు । కలికిచిలుకలయులివ్వనోయిలలపలుకు । దట్టలంజెవులంజురుక్కునదవులవిరహి । రాజికిని చెంత జేరంగరాని చోట్లు ॥ ౮౫ ॥

వ॥ మరియునచ్చరలేమలు నిచ్చలు విచ్చలవిడిం జొచ్చి పచ్చవిలుకానికాసుగుసు నోలలాడుచుండ నావేదండగమనలయుమాటు గుబ్బల జొబ్బిలబూసిన సంకుమదంబును పొందమ్ములమరందమ్ములచే బదనైన పుష్పాకులుగానుకల విధంబులం గొనుచు సారెకుల నెంబడింబడివచ్చు చదలేటిసీటికింగట్టిన గ్రూసుల మొదళ్ల కుదుళ్లగట్టులపట్టుల కెంపురాల నుగ్గమించి మించినసుమలు సుమగుచ్ఛనికరంబుల భరంబులమిపుల వ్రాలిన కన్నెలేమావి కొమ్మల తుదలనంటినను దలంచు నించులని యోతెంచి వంచనపడి మరలుకోయిలలంగని ప్రకటంబుగా నికటంపు పొదరిండ్ల యూపరుల వరులరాకలు కోరుచున్న కిన్నరకామినులునవ్విన మవ్వంపు ముకుళంబుల నీనుగున్న సుర పొన్నలచిన్నెలును, ముత్తియంబులుగట్టిన చలువచప్పరంబుల యొప్పిదంబులుం దనబడియెడు నెడలును, నభిమత ఫలప్రదానంబునకు వనీపకవితానంబు నాహ్వానంబు సేయు శంకయుంకురింపం జేయుచు నలసనమీర సంచారవశంబున నించుక చంచలంబులైన పారిజాతంపుతరుల యుపరిశాఖలం గ్రొత్తగవిరిసిన విరులవాసనల యాస నచటనిలిచిన పథికసైమానికుల విమానం

బుల యనూనంబులైన రుచులెడలేనినలుగలచెట్లపై నీరంధ్రింబులుగా గ్రమ్ముకొన్న మిళిందం
బుల బృందంబులపైఁ బ్రసరించిన చంచలాలతలతో జలదంబులనితలంచి నిజపింఛంబొదల ధరిం
చిన విరించిగురుండువచ్చిన హెచ్చిన సంతసంబుగన్నయపియునుంబోలె నటించు పోషితమ
యూరంబుల పింఛంబులుదరు మూలనీలమరకత వేదికారుచులు నేకీభవించుచాయలును, రె
క్కలుచక్కగరానిపిల్లలం బెల్లగు ప్రేమంబున నడపించుకొనివచ్చివచ్చి విద్యాధరబాలికలు
పుప్పొడులంగట్టిన కట్టలుభేదించి పారుపూడేసె కాలుపలదరినిలిచి చేయునదిలేకయున్న చిలుక
మందియలమొద్దనువచ్చి కప్పురంపుటనంటి పూదొరలు పంపువులంగబళించితెచ్చి యోషలు
గాజేసి యాశిశువులదాటించి మదనకాతరంబులై యాతరంబులుగా దక్కపోలచుంబనంబులు
గొనుచు మగచిలుకల నతివిస్మయానందంబులచే నిష్పందంబుగ గనుంగొను సిద్ధయువతులు,
నెడనెడ విలాసార్థంబుగానిలిపిన కనకపాంచాలికలను విభేదించరానిపట్లను తొగరుమిగిలిన
చిగురులజిగి సంజకెంపుగా యెడయెడలి పొడమిన ముకుళంబులుడుపులుగా తేనియలాను
నాళనాళలంగ్రమ్ము భ్రిమ్మరితేటితుటుములు చీకటులుగా చంపకప్రసవకలాపంబులు గృహదీపం
బులుగా, కోకిలల కుహూకారంబులు చక్రవాకదంపతుల నానావిధదీనాలాపంబులుగా, ప్రదోష
సందేహంబాపాదించు చాయలుగని ముగ్ధవనపాలక బాలికలు వీణాగుణంబులు మాళవంబునను
సేవింపనగియెదు ప్రోడలగు చేడియల రచనకాంతులు వనస్పతులయందును లతాంతంబులు
మొలపించుచున్న ప్రదేశంబులు గనుంగొనుచు నొక్కయెడంజక్కని పారిజాతమహీజాతం
బుడాయవచ్చి ॥ ౭౬ ॥

గీ॥ అమితనిజదానమహిమతోసమతగాంతు । నంచుగర్వించుసిదియన్నయలుకబోలె । కృష్ణుడవ్వే
ళదనపలకేలలీల । బట్టిపెకలించియాదివ్యపాదపంబు ॥ ౭౭ ॥

చ॥ గనుడునిమూపుమీదనిడి కంజదళేక్షణసత్యభామవి । స్ఫురితమహాప్రమోదపరి పూర్తిమెయింప
నుజూచుచుండగా । నురుగతిశంఖమొత్తెప్రళ యోగ్రతరాగ్రవాజాగ్రదిందుకే । ఖరకరకంజ
ధాక్కరన ధిక్కరనోద్భటనిస్వనంబుగక ॥ ౭౮ ॥

చ॥ భూమిజనించెకల్పిమును భూధరవైరిముఖాఖిలామర । గ్రామముచిత్తవృత్తులకుఁ గల్గగఁజేసెబ్ర

మోదమప్పుడా । భూమిజనిం జెకల్పియాట పూనగ జేసెవి పాదలేయా । స్వామినిచిత్రచేష్టిత
ము చందమరుంగనశక్యమేరికిన్ ॥ ౮౯ ॥

క౦॥ వనపాలకులప్పుడుత్రిభు । వనపాలకుమారోత్కృనంగ వచ్చి పెలుచన । వ్వినతాసుతుపుత్రుంబుల ।
యనిలమునకుతూలప్పత్తి నందిచకితులై ॥ ౯౦ ॥

క౦॥ చనితచ్చరితంబంతయు । జనితమహాశ్చర్యధుర్య సంభ్రమపరులై । యనిమిషపతి కెఱుగించిన ।
వినియాతడునునాత్మనధిక విస్మయయుతుడై ॥ ౯౧ ॥

సీ॥ తనమహామందరాగంబెత్తియ మృతంబు జనియింపయున్నంబునలఘుడైన । తనమహైశ్వర్య
మంతయుబలీంద్రుడుగొన్న దిట్టయైయాపించితెచ్చుడైన । దైత్యతారాతిరూపశతకంఠుబరిమా
ర్చ భువిలోనమనుజుడై పుట్టుడైన । జగతీపనిగప్పజలపుట్టియూజలో దోడ్పారుడు లేకతీను
మడైన । దలచిసహియింపలేకయాదైపతేంద్రు । డప్పుడుహరితోడగలహించనాత్మదలచె ।
ననుపమైశ్వర్యమదముచేదనకొలంది । మఱచుమూఢాత్మలకుమేలుమరచుకాదె ॥ ౯౨ ॥

గీ॥ తనదురాజ్యంబపారిజాతంబుగాగ । దలచుజంభారియేమిచిత్రంబుకాదు । తనదునాయకపారి
జాతంబుగాగ । నుల్లమునదించుకేనియునోర్వలేక ॥ ౯౩ ॥

క౦॥ సమదామరవరసేనా । సముదాయంబులుభజింప వజ్రధరుడితో । సమరమొనరించుటకును ।
సమరహితస్ఫురణగదలె సంరంభమునన్ ॥ ౯౪ ॥

క౦॥ హరిజుట్టుకొనియెదుర్మద । సురవరబృందంబులప్పుడు సూరతవెలయన్ । హరిజుట్టుకొనియెదు
ర్మద । కరివరబృందములఁబోలి గర్వాంధములై ॥ ౯౫ ॥

క౦॥ అమ్మధుసూదనుడపుడు మె । గమ్మునఁజెరునగవుసొంపు కన్నులగెంపుం । గ్రమ్మగనయ్యమరాళి ।
కమ్ములనీక్షించిరోష కలుషాత్ముడై ॥ ౯౬ ॥

సీ॥ కొందరపక్షీంద్రకుంఠితప్రతిపక్ష పక్షవిక్షేపప్రభంజనముల । కొందరజితవైరిబృందనందకమండ
లాగ్రధారామహాహ్లాదగ్రగతుల । కొందరశతకోటికోటిగర్వోద్రేక భావభంగదగదాపాతన
ముల । కొందరవరశార్ఙ్గకోదండభీకర జ్యాలతానిర్ముక్తసాయకములు । జదియుఁగామొత్తిపడి

పాంచజన్యమొత్తి । చిత్తమపుడధికారుణ్యావృత్తిమాన । వీక్షణముఁ దధికారుణ్యావృత్తిపూనఁ ।
గనలిచక్రంబుదెసఁగనుంగొనుచుసున్న ॥ ౯౭ ॥

కం॥ కల్పాంతరుద్రకోటిఁ । గల్పాకృతియైనయది గని సినిలుపగలే । కల్పేతరసాధ్వసను । కల్పనజరి
యించెసుదని కాంచఁ జెల్లక ॥ ౯౮ ॥

గీ॥ హరిసుదర్శనమెపుడుఁ దన్నమృతవర్ష । భరితమైయ లరించఁ గబ్రదుకుపడ్డ । హరిసుదర్శనఫల
తతుల్యంబుగాగ । గాంచినిలువంగజాలకకంపమొందె ॥ ౯౯ ॥

సీ॥ తనమహైశ్వర్యసర్వప్ర్రవర్తనముతోన । మవరపద్మైరావతంబుసనుసంరక్షేసి । పరమమహిత్తశిరోజ
ముల్ పారిజాత । కుసుమవాసరంబు వెను వెంబడ్రగుప్పరింప ॥ ౧౦౦ ॥

గీ॥ వేయుగన్నులుగలయట్టివిబుధవరుడు । నిటులుగానంగలేదయ్యెనెదురుఁ జన్ను । రెండుగన్ను
లుగలమనుష్యుండుగనగఁ । జాలునే తారతమ్యంబుజగతియందు ॥ ౧౦౧ ॥

వ॥ ఇవ్విధంబున ॥ ౧౦౨ ॥

కం॥ సుమనోజయమునకుండగ । సుమనోజయమందినంద సూనుఁడు చనియెఁ । బ్రమదాన్వితుడై
యధిక । ప్రమదాన్వితుఁగనుచునాత్మ పట్టణమునకున్ ॥ ౧౦౩ ॥

ఉ॥ అచ్చటపారిజాతహరుఁడై హరి తానుసుసత్యభామయున్ । వచ్చినవార్తచాగజన వారసుశేవి
నియోగవార్తముల్ । హెచ్చినసమ్మదంబున హియించి రెదన్ నిజభాగ్యసంపదల్ । మెచ్చుచు
రాజకన్యకలు మేనులగాంచిరిరోమహర్షమున్ ॥ ౧౦౪ ॥

వ॥ అంత ॥ ౧౦౫ ॥

సీ॥ మణిచక్రసంజాతఘృణులదిక్కులఁ బర్వ గడలుకాంచనకళాంగములతోడ । ఖురకోణహతులచే
గుతలంబుచలియింప వెడలుజాత్యతురంగవితతితోడ । కర్ణమారుతముచేఘనపఙ్క్తిచెదరంగ న
డచువారణవితానములతోడ । ఘనగర్వరేఖచేకంఠీరవశ్రేణి పటిమమీరెదువీరభటులతోడ ।
నడచి యెదురుగనానందనందనునకు । నప్పుడుప్రలంబరిపుశంబరారిసాంబ । సాత్యకిగదానిరుద్ధా
దిసకలయాద । వోత్తములుచిత్తములుహర్షముప్పతిలగ ॥ ౧౦౬ ॥

గీ॥ హరికి నెదురుగ నడుచు నయ్యదున్నృపాల । వంశమణులకు నెదురుగా వచ్చె పౌరు । పడతులు నా యకస్కంధ పారిజాత । తరువ కేణ్యప్రసూనగంధములు చిన్ని ॥ ౧౦౭ ॥

గీ॥ యదుకులాధీశుడును నంతగ దియ పచ్చి । యింతియును వాసుని మాగ లోకేంద్రు చిక్కి । తారతమ్యం బులో లదిని వారి వారి । కందరికి నర్హ సత్కారమాచరించె ॥ ౧౦౮ ॥

ఉ॥ మ్రొక్కెడు వారి నాప్తగుణముల్ గొని యాదరవారి భక్తి చే । జొక్కెడు వారిమెన్నరచి సుర స్కంధులు చేర్చిన వారి నందరం । జక్కసుధారసంబు వెద చల్లగ నొక్కట దా దయార్ద్రిమా । నక్కరుణా రసాంబునిధికి నంతములున్న వొనేత్రకంజముల్ ॥ ౧౦౯ ॥

ఉ॥ అంత బ్రపారిజాత తరువు సంపదలం దమ్మిధరించి యాగని । పుణ్యమ వెంబడి గొల్వ మహీమహి జితమౌ రతాంగనయున్ । కాంతయు దాను చక్కని పుడమి బంగారు ముమి పుష్టగా । మంత యాంబ్రీతితో గదిసి యంతువుచాంద్రా జిపీపగర్ ॥ ౧౧౦ ॥

సీ॥ ప్రాన్యాగ్రములు కాతపత్రసంతతులకాం తులబట్టవగలు వెన్నెలలుగాయ । నీరజేపి వాలిచ్చు నీరాజన శ్రేణి తరుణి సీపులకన్నదడచుగాగ । సౌధాగ్రములపుణ్యసతులు చల్లెడు నిరుల్ బానుగాఘ్నుంబుగా జగతి గప్ప । నుర్వీసుర ప్రభాశీర్వాదనాదంబు సకలదిగ్భాగముల్ సంక్రమింప । వందినికరంబు గంభీరవాక్యసరణి । మురనరక ముఖ్యదానవ మొక్కవిజయంబు । పద్యవిద్యాదికంబుల ప్రగణుతి సేయ । హరిప్రవేశించె ద్వారకాపురవరంబు ॥ ౧౧౧ ॥

ఉ॥ అత్తరి జిత్తవృత్తుల మురాంతకునోరుపదారు వేలయు । హస్తముగాళి యానలున ముదిత కాంచనరత్న నిర్మితా । త్యుత్తమ సౌధ దేశములనుండి తదాగమనావలోకనా । యత్తమనస్కలై మరచి రందరు సుందమయన్య కార్యముల్ ॥ ౧౧౨ ॥

గీ॥ కలికి యొక తెనుదుట తిలకంబు దీర్చుచో । శౌరి వచ్చె నన్న సంభ్రమించి । చేతి చందనంబు చెక్కిట గీలించి । జాలనిహిత దృష్టి జాలయయ్యె ॥ ౧౧౩ ॥

గీ॥ రవిక తొడగుచు నొక పూర్ణ రాజవదన । చక్కగా నొక్క కేల సంఘటించి । యున్న కేల్లయుం డంగ నొడలు మరచి । జలజనాభుని జూడంగ సంభ్రమించె ॥ ౧౧౪ ॥

చం॥ కోమరుగముత్యపుంసరము గూర్చుచునొక్కమృగాక్షి చేతనూ । గ్రమముకొనగ్రక్కునన్ వదిలి తామరసాక్షునింజూడనేగెపా । దము పెనుద్రేంగ్రేలబడి తన్మణులెల్లన ఖేందుకల్పితో । ద్వమన సుధాకణంబుల విధంబునజాంగ దారినంతటన్ ॥ ౧౧౫ ॥

చం॥ నెలఁతయొకర్తు నెచ్చెలికి వేణిఘటింపుచునున్న యంతలో । బలునను జన్మురాక వినబడ్డమదిన్ మరపొందియుట్లయా । జలరుహలోచనల్ చనిరి సత్వరలై మరుడన్న పేరికా । దలవరపంగలంకెయి డిసట్టి మృగీయుగళంబుచాడ్పునన్ ॥ ౧౧౬ ॥

గీ॥ నెత్తనూనుచునిద్దపు నెలతలున్న । తరినిహరిరాకవిన్నదై నన త్తరించి । పాళకట చేతగొనియొక్క పణతియరిగె । సాదెబూని యొకయింతిచనదొణంగె ॥ ౧౧౭ ॥

చ॥ వనితయొకర్తుగృష్ణు గనువాంఛమదింబెనగంగనేగి । తత్కనకగవాక్షపఙ్క్తినెడ గానకయొక్క లతాంగిమూపుపై । ననువుగనెక్కిచూచెనది యాభరమేమియుంగానదయ్యెనా । ఘనునెడలగ్నమైమనసు క్రమ్మరవచ్చుటలేకయుండగన్ ॥ ౧౧౮ ॥

గీ॥ జలజనేత్రుండుతమనేత్రసరణియంత । గడచిననుదగ్గవాక్షముల్ విడువలేక । కుటిలకుంతలలందరు నొంతసమయ । మపయుమందిరిరిత్తగధ్యాగ్రంబ ॥ ౧౧౯ ॥

వ॥ అంత ॥ ౧౨౦ ॥

సీ॥ ధూపకేసను లెంతవొట్టుచున్నవటంచు బాష్పపూరముమాటువరచె నొకతె । చలిదిల్చినసుకోంకపలుకకయుండెనుసు విస్వరత్వమపహ్నవించె నొకతె । పలచగాపన్నీరుచిలికింపుకొనుమేన గ్రమ్ము ఘర్మాంబువుల్ గప్పెనొకతె । చలిగాడ్పులివియేలమెలగెడునోయంచు పులకోద్గమముదాచి బొంకెనొకతె । యివ్విధంబున నాశశబింబ బింబ । నిభవదనలెల్లనాయాయి నెపముచేత । మదనగురుగన్నుఁబోడచూపుమదనవికృతు । లాయ్యనని గూఢములు సేయుచుండిరపుడు ॥ ౧౨౧ ॥

చం॥ కృతనగరప్రవేశుడయి కృష్ణుడు వృష్ణికుమారశేఖరుల్ । చతురతతోడగొల్వముగ సాలకడం జనతేరుడిగ్గి యూ । యతకృపపౌరవర్గముల నందరనిల్పగనాజ్ఞయిచ్చిన । వ్వతరమనఃప్రమోదమున నంతిపురంబునకేగియచ్చటన్ ॥ ౧౨౨ ॥

వ॥ రుక్మిణీప్రముఖ ప్రియకాంతాజనంబులు సమర్పించు నీరాజనాద్యుపచారంబు లంగీకరించి వా రివారికిం దగినప్రకారంబున సన్మానంబుగావించి తదనంతరంబ ॥ ౧౨౩ ॥

గీ॥ ఖగకులేంద్రునియంసభాగముననున్న । పారిజాతంబుతన కేలబట్టి తెచ్చి । సత్యభామామనోహరు నిసదననికట । కేలివనమున నాటించెలీలమెరయ ॥ ౧౨౪ ॥

సీ॥ బహుసహస్రాంగనామనఃపదములందు । నప్పలీలనురాగంబునాటినట్టి । ఘనుననాసత్యభామ శృంగారవనము । నాటమొక్కసురాగంబునాటుకొంత ॥ ౧౨౫ ॥

గీ॥ సపతులకు నిత్యసంజాతనవసు । మంబులొసగుచు సత్యభామ కనూనం । దినమునిట్టింత గానక్షిజనముదాను । బ్రోదిగావింపుచుండెనద్భుతరుహంబు ॥ ౧౨౬ ॥

చం॥ హరియుబదారువేల లలితాంగులనందరనన్ని మూర్తులం । బరిణయమౌచుందనను భాసము నందప్పరసేయుచుండనా । హరివరమధ్యలుందమకు నన్యదుపీరుదేథ ద్రయపాటకై । యురుత రకౌతుకంబమర నువ్విళులూరుచునుండియాత్మలన్ ॥ ౧౨౭ ॥

గీ॥ కంతుశరసంతతులసమాక్రాంతసగుసై । లంతకొకయింతయైనను శాంతిలేక । ప్రోష్ఠుగడపింబుద్ధి చేబొసగుహాళి । నాళియుతముగవిరులుగోయగదలంచి ॥ ౧౨౮ ॥

సీ॥ వకులాగమాశోకముకులాగ్రగానేక సకులాంగనానీకచంచరీక । మహితానవాసారసుమితా గ్ర్యసహకార దమితాగ్యమునివారదైత్యసా । మసమానవిటపాంతలసమానసుమసంత తిసమాన తానంతతిలకపంత । మటనానలసమీరనటనాయితవిహార ఘటనాధికోదారకదళీకా । సుదయహృదయజశిఖసముదాయనిరత । దళితవిచలితనిజమతికలితపికహి । కటులలితమృదునవ వచటులశుకపి । కాననముగాంచిరొకకేలికాననంబు ॥ ౧౨౯ ॥

సీ॥ వీతదైన్యవియోగిజాతచేతోమాన ఘాతకంబిదిసుమీకేతకంబు । ఘనజైజయశీలపుష్పసాయకళశాగ్రే సరంబిదిసుమీకేసరంబు । లలితకాననరమాలంకారకిసలయ పల్లవంబిదిసుమీకింశుకంబు । వికళన్నవామోదవివిధలతాలివినోద సంచనంబిదిసుమీకాంచనంబు । చేరికనుగొనుడంచునెచ్చెలులుపలుక । నలికినలుసు మమధురిమచిలుకబలుసు । చిలుకపలుకుపదలకుచుచిగురుగముల । కలికచలుసంచరించిరయ్యలరుదోట ॥ ౧౩౦ ॥

వ॥ అనియును ॥ ౧౩౧ ॥

సీ॥ పదవె చెలిసుమ రేణు పాటలకు శాటలకు । నదిసుంచి చోటువా న యీటెలకు బొటలకు । వెదరకు ముదకుజభ్రమ బృందముల చందముల । గదలుకోయి లేతమరందముల కందముల । తేటమలగు కలికాచు తల్లికల యల్లికల । తాలుసిరి షూధపీ వల్లికల మల్లికల । నగ సెజను పెద్కుడా నిమ్మలను నిమ్మలను । గరిమీరిన వృపూగొమ్మలను గొమ్మలను । మలసె బసనుండున సాలికల సాలికల । కెంన గనున్నలె కేలికల కేలికల । నలగొన్న యూకిసల వారములు వైరములు । గులుకు విరవాలుల మీరిన నూపురములు కోమలులు । పోకుమీనసకియయూ పువ్వులను దవ్వులకు । నాసుబని లేదనీ నవ్వులకు గివ్వులకు । నాకలికి గూడనీ నవ్వులకు నివ్వులకు । రాకుమీ రాలేకి నవ్వులకు జివ్వులకు । కేలబరికి పుష్పము కేసరము కేసరము । వలమొప్పదీన ప్రతివాసరము నాసరము । ముదితయీ నరటిగే మొత్తముల నృత్తముల । నొనపు భ్రమదంబుర సికొత్తముల చిత్తముల । నెలమి జనుమన్న వలులిండుల కుసందులకు । వెలదులిడు పుప్ప చేనవిందులకు పొందులకు । మగచిలుక పలరసము మాటికిని మాటికిని । పొగను వగ చెప్పని చొప్పటికిని బోటికిని । పుట్టెగు తుకంబుమ్ముగ పోతముల జాతముల । పట్టు టకుమ్మ మికరాబ్జాతముల పాతముల । వనితవోపుపు చేసరంగలకు లంకలకు । వనగబని యేమిని శ్శంకలను సంకలను । బహుచూపతరులు భూభాగముల రాగముల । రహిగూర్పు చున్న విపరాగముల యోగముల । తెలివిగను వనపమాతిలకసుల తిలకముల । మాలయు సిరిఫల పదాములకి ములకు లనములు । చెలువమరు పల్లరాజి కుందములకుందముల । నలువొప్ప విరహి కానందములు మందములు । సరసునుములా సింధువారములు యీరములు । గరమొప్పగను కర్ణికారములు దూరముల । గుబుగుబగ లక్రొవ్వి పులకుప్పులకు నిప్పులకు । తెరునదయు పుప్పొడుల తిప్పలకు గొప్పలకు । నబలయీ కేశపాశములకుంతలముల । బ్రబలమరుదీవన ప్రాంతముల బంతముల । చెలువనీ చంపకము పెంపులను సొంపులను । నెలకొలి పె వాసనల నిక్కులను రుక్కులను । పాపుగలి గొట్టులిట్టులను గట్టులను । కోనలధై ర్యంపు గట్టులను మట్టులను । నెలతయీ సురపొన్న నీడలను వాడలను । మెదలదగు పూబోదల మేడలను క్రీడలను ॥ ౧౩౨ ॥

కం॥ అని తారొండొరు పలుకుచు । వనితారత్నములు కేలి వనమధ్యమునన్ । జనితర సోత్కర్షంబున । ననితగమతిబూలు గోసిరా సమయమునన్ ॥ ౧౩౩ ॥

ఉ॥ నేలకు వ్రాలినట్టి గజనిమ్మలకొమ్మలయిక్కనుక్కనీ । లీలం బాగియున్న ఫలి హారిద్రయాళి ఫలప్రభ
ముంబు చేఁ। గేలఁ గ్రహించి చన్నుఁగవగల్గిన బెల్లుగఁ దన్నిరంభుకో । కాలుని చాపరణ్యం గనుగ
న్గవ జూడొనగూర్చి దానిపై ॥ ౧౩౪ ॥

చం॥ పొదివి యొకర్తు బాల శుకపోతముఁ జేతను బట్టుకున్నచో। నదియధరంబు బింబఫలమం చని కొం
వు చేత నంటినం । గదిసియు తేలకింశుకము గైకొని తంచు ప్రియాళి వచ్చినన్ । మగత యొకర్తు
పొదివిడిచె మూర్ఖత జేతిపలాశపుష్పమున్ ॥ ౧౩౫ ॥

సీ॥ సకియ చేతి యొక్క చక్కని విరిమాల । యొంత వేడుకున్న నియ్యనన్నఁ । గినుక నొక్క పూవు చెండ
న్నలిపి యొక్క । కోమలాంగి చక్కఁగొని యెడాసి ॥ ౧౩౬ ॥

ఉ॥ గన్నెరు కొమ్మ వంచి యొక కంజదళేక్షణ యందునున్నయా । క్రొన్ననతెల్ల కోవియును కోమలశా
ఖితలంబు ఛాయలుం । గొన్ని సుమంబులేఱుచు కోయుచునున్న తరింగినీ మ్యగపుం । గన్నియ
లందరున్ నగిరి క్రన్ననఁ బొన్నసనల్ జగుఱ్కగన్ ॥ ౧౩౭ ॥

చం॥ అలిగిన యాళి గేళి యొక యంగన కౌగిటఁ జేర్పఁ బోయినన్ । జలమున బాసియువ్వనిత చక్కఁ గురంటక
మంటుకొన్నన । క్కలికి నిభ్రమానిఁ గూడవ నకౌగిటిలో పలఁ జిక్కఁ జేర్చినం । గలితలుగ దానికిని
కాంతలకుత్కలికల్ జనింపఁగన్ ॥ ౧౩౮ ॥

సీ॥ పూఁచుటుడిగిన తిలకంబు పొలతి యొకతె । చూచి వంచన నిది యొంతపూచెనన్న । కన్నెలందరుఁగ
న్నులగన్నయంత । క్రొన్ననల గుంపు దానికుత్పన్నమయ్యె ॥ ౧౩౯ ॥

ఉ॥ వారకదూకసీమ యొక వావిలి గాంచి లతాంతసంతతుల్ । గోరిలతాంగులందరును మారిమిబర్విడి
పూలు లేనిచో । నూరక రాకయయ్యె నని యుస్సురమంచును నిల్వబడ్డనా । భూరుహశాఖలం గలి
గె భూరి సుగంధయుత ప్రసూనముల్ ॥ ౧౪౦ ॥

ఉ॥ పాటలఁ గాని నామదికిఁ బాటిలు నేమనమంచు నెక్కడం । బాటలగంధి యొకర్తు ప్రియభావము
వంగలి గొట్టి చూడన । మ్మాటవుచంత నున్న చెలి మక్కువఁ బాటలుకొన్ని పాడన । చ్చోటనె యు
న్న ప్రేంకణముచూపెననేక సుమప్రకాండముల్ ॥ ౧౪౧ ॥

ఉ॥ చంపకభూజమెక్కి పికసంతతికోయనికూయనెంతయుఁ । గంపితచిత్తమైనచెలి కత్తెగనుంగొని మత్తకాశినుల్, పెంపగుకిన్కవాని నదలించినఁదత్తరువార్త శాఖలఁ । నింపెననేకసూనములు నిర్భరకీలినలుల్ చలింపఁగ ॥ ౧౮౨ ॥

గీ॥ అలిగితనపల్కు విమియనాళికాంత । పినకవెన్కకై నసీపై నవినుమటంచు । నాశిముఖ్యంబుచే నెక్కయబలపల్కు । కుసుమసామగ్రిఁగనుపట్టికొండగోగు ॥ ౧౮౩ ॥

ఉ॥ ఆసవసారమొక్క మధురాధరపుక్కిటఁబూసినఁనపరీ । హాసవశంబుచేతనొక యంగననెంగిలిచేసినట్టినా । యాసనమేలఁగొంటిపన నప్పలికేసరశాఖపై జుగు । ప్సాసహితంబుగానుమి యసయ్యనదానికికగల్గెపుష్పముల్ ॥ ౧౮౪ ॥

గీ॥ అంటబడియున్ననికటచూతాగ్రశాఖ । పల్లవముచూచిననయన్న భ్రాంతిజేరి । యటులుగాదన్న నొకయింతియలుకఁదన్నఁ । గొన్నిజనియించెగంకేళిఁగ్రొత్తవిరులు ॥ ౧౮౫ ॥

ఉ॥ బాలరసాలశాఖనొక బాలికకేలిగబూనికొనఁగా । నాలిమసాళిచేనదియయందు కొనంగనిదాననిద్దపుఁ । గేలనియాలతాంచలము గిల్లినబెల్లుగనమ్మహీజమా । పేశగనంగనయ్యొనతి సేలభరత్పుమనోమనోజ్ఞమై ॥ ౧౮౬ ॥

గీ॥ తమయదృశ్యాపిహారముల్ తరులతాస । మూహముఁ కీట్లునిర్వత్న దోహదంబు । లగుచువిలసిల్లుచుండఁబుష్పాపచయము । సలిపిరారామలారామజగతియందు ॥ ౧౮౭ ॥

సీ॥ చిగురాకుమోవులజిగిపెరతీరుగా వదనపద్మంబులువాడుదేర । బలితంబుచెమటచేఁబదనై నతిలకముల్ సడలిచెక్కులయందుజాలువార । స్తనకుంభభరములొయ్యనవెక్కసములైన కడుపేదకౌనులగ్గలముఁపడఁగ । జడతమున్నవహించుసవిలాసగతులందు నడుగడుగునమాంద్యమతిశయిలఁగ । నలసియలశీతకిరణబింబాస్యలంత । పరపుగొమ్మలుగలపాదపములక్రింద । తరచుపూఁబొదరింఢ్లనిద్దపుమరువుల । నిలిచిజలకేలిపై కోర్కెనెలకొనంగ ॥ ౧౮౮ ॥

చం॥ చనిచనికాంచిరంత వనజాతభవన్మకరందపానసం । జనితమదాతిరేకకృత సంభ్రమపుంభ్రమరావళీఘన । స్వనసుమచాపచాపరవ సర్వవియోగినికాయమానభం । జనకరకాతికాతిశయ చందమునొక్కసరఃప్రకాండముఁ ॥ ౧౮౯ ॥

ఉ॥ సారససారసౌరభము సయ్యనఁగానుకగాఁగొనుచున | వ్వారిజనేత్రలంగదియ నచ్చినరాపవ మానుడత్తరిన్ | వారిముఖాబ్జసౌరభము వారణఁజెందిరసంగనాభిచ | ర్యాపరిమళ స్తవియకుచ సంగతిఁగాంచెనతిప్రమోదమున్ ॥ ౧౫౦ ॥

గీ॥ సారసాక్షులుతనుచెంతఁజేరనంత | తీరగతచక్రవాకముల్ దివికిఁజనియె | యన్నమనుజోడుగనక పేర్కొన్నవారి | వినుతకుచచక్రములుచూచి వెరచినట్లు ॥ ౧౫౧ ॥

గీ॥ భవ్యకంకణకలితోర్మిపాణులెత్తి | సముదకలహంసనినదవాక్యములయమున | సమసరసిపిల్వఁజెల్వల స్తరినిదరిని | వెలయుసైకతవేదులనిలిచియంత ॥ ౧౫౨ ॥

ఉ॥ కట్టినసేలలుంబ్రసవగర్భితపత్రపుటీనికాయమున్ | నెట్టనవేసవేసయటు నిర్మలసైకతభూతలంబులం | బెట్టిప్రసూనబాణుదొర బెట్టినికైదువలోయనన్ మదిం | బుట్టినవేడ్కఁజేసలిలపూరముచొచ్చిరికేళికారతిన్ ॥ ౧౫౩ ॥

గీ॥ కరిముఖాదులపైనిజస్ఫురణచూపఁ | జాలమిఁదలంచితజ్జయోత్సాహలీలఁ | బనుపవెట్టంగఁదెచ్చునపంచబాణు | శరములననీరుచొచ్చిరాచంద్రముఖులు ॥ ౧౫౪ ॥

చం॥ ముదితలముద్దుఁగుల్కెడుమోములతత్ప్రతిబింబములాస్థలై | కదిసగసమూకనింకబనిగల్గునెయిచ్చటనంచునానచే | నొదిగినవోయనంగవికచోత్పలనేత్రలునీరుచొచ్చున | య్యుదనస్వశ్యతంబొరసె నంబురహప్రతిబింబసంతతుల్ ॥ ౧౫౫ ॥

సీ॥ పుష్పఁబోణులమొగంబులకునోడిచలించు కరణిపద్మంబులుకంపమొందె | తరుణులకురులుబొంధవులంచుసంభ్రమం బొదవినగతినలుల్ కదలఁబారె | సతులయానశ్రీకిఁజక్కఁబ్రత్యుత్థాన మాచరించెననంగనంచలెగసె | వనితలవళులతో వైరించడలచెనా బహుళవీచిపరంపరయుఁబ్రవమె | కన్నియలకన్నుగవలఁబేర్కొన్నసొబగుఁ | గన్నఁబొదమడునానపైఁగొన్నకరణి | చిటమునదేలియాడుచునీటిమీద | మున్నుగనుపట్టుమత్స్యముల్ మునిగెనపుడు ॥ ౧౫౬ ॥

సీ॥ వరకరాంబుజరత్నవలయరావంబులు కలహంసరావముల్ కలయఁబర్వ | వదనాబ్జములయందునుదయించువాసనల్ విమలాబ్జవాసనల్ వియ్యమంద | తళుకులీనఁగఁజాలుఁబెళుకుఁజూపులజా

మగమీలజిగిమేలు మొగిఁ బెనంగ । ప్రకటసౌందర్యవత్పద్మరూపంబులు చిరుతకూర్మంబులు చెలిమి సేయ । సతులసౌందర్యమునకుఁ దత్సరసిచెల్వు । సరసిసౌందర్యమునకు నాసతులచెల్వు । తోడగుచునుండ నాజలక్రీడసొబగు । చూడజనులకుఁ బ్రమదవిస్ఫూర్తి యొసఁగె ॥ ౧౫౭ ॥

సీ॥ తమకుచంబులకును గమ్మిమొగ్గలకైన తడబాటు భృంగముల్ దగఁ జేయ । తమబాహువులకును దామబిసంబులకైన నిర్విశేషము హంసనిచయముడుప । తమకచంబులకు పుంభ్రమరంబులకునైన సామ్యంబు ఝంకృతులపనయింప । తమపిరుందులకు నిద్దపుసైకతములకా వేరులేమి రథాంగవిహృతి పన్న । హత్తివెనుతౌలుతమపొలికి త్రగమియు । దారుపలు దారులను నరుదారుసలిం । కేళిసలిపిరిశృంగారలీల వెలయ । నప్పుడాకన్యలెల్ల పద్మాకరమున ॥ ౧౫౮ ॥

ఉ॥ కేలుయుటంచు పల్కి చల మొప్పవడింగదియంగ నీదునీ । లాలనఁ జూచి వెంటబడి యంటగ నీదువయస్యహాస్యము । వ్వేళగనంగనయ్యోగదు పిస్మయపై ఖరిసింహికేయు వె । న్నాలుచునున్న పూర్ణపీవమ ధాముహాయంచుజనాళియెంచఁగన్ ॥ ౧౫౯ ॥

చం॥ ఎలమిఁ జలంబుమీఁదిజల మీఁదుతరిన్ సిరి గ్రమ్ము చెమ్మొగం । బులవేనుకం జెలంగుపువు బోణులవేణులు చూడనొప్పెన । క్కలువనులజ్జోటిజోటిబహు కాలపుసంగతిదాను మొక్కుచో । నిలువని తమ్ములందపులు నిద్దపుతేటులచాలులో యనన్ ॥ ౧౬౦ ॥

ఉ॥ చిమ్మనగ్రోవిపూని చెలి చిమ్మిననీటికి మార్మొగమ్ము వే । గమ్మునఁ జేసినట్టి యొక కంజవిలోచన యంబుపూరముల్ । గ్రమ్మగనున్న కైశికము గన్పడె నత్తరిఁ గ్రొత్తయైన చం । దమ్మున నీరముల్ గురియ దార్కొనునీలపయోధరంబనన్ ॥ ౧౬౧ ॥

గీ॥ కంపదమ్మ జలంబులోఁ గదలకున్న । భ్రమరకాకీర్ణఫాలయాబాలమొగము । భ్రమరకాకీర్ణమైన పద్మమనుచు । దానిఁ గనలేక వెదకిరి తరుణులెల్ల ॥ ౧౬౨ ॥

గీ॥ అతులజలకేళిరతుల నయ్యబ్జనాభు । సతులమోగాళ్లసొబగు కచ్ఛపము లెరిగి । సిగ్గుచే మోము చూపమి జేసి కాదె । నాటనుండియు నదివాసి నైజమయ్యె ॥ ౧౬౩ ॥

సీ॥ ఓలాలితమదాలినీలకుంతల యోల యోలతామృదులాంగి యోలయోల । యోపూర్ణచంద్రబింబోపమానన యోల యోమధురాలాప యోలయోల । యోమత్తహంసాభిరామగామిని

యోల యోపద్మపత్త్రాక్షి యోల యోల । యోపరిపక్వబింబోష్ఠాధర యోల యోకంబుకంధ
ర యోల యోల । యోమృగాధిశకృశమధ్య యోల యోల । యోసుమస్మితాననవదన యోల
యోల । యనుచుం గౌతుకమంతంతకు నతిశయిలఁగ । సతులు గావించి రప్పుడు కాసార కేళి ॥ ౧౬౪ ॥

గీ॥ అతనుకాండ కేళి నలసినవారయ్యు । నతనుకాండ కేళి యాసదవిలి । సుతనుమణులు దిరిగి తివేల
సుగుర మా । యతనుమాయ జిక్కు కతన నేమొ ॥ ౧౬౫ ॥

కం॥ ఈలీలఁ గమనదలకే । లీలాసదనసిరి సంస్మరింప నికరసి । ...దరు వెడలిరి । ...డలి వెడ
లు వేల్పు బణతులు తోలెక ॥ ౧౬౬ ॥

సీ॥ గళదంబు శీకరోత్కర కేశపాశముల్ శ్రోత్రకాముని మొగుళ్లకొమరుపూన । లోహితమగు ...
బులగు మోము లకలంకహరిణాంకుననుసరింప । గళితకుంకుమపంకకుచంబులు వర్షధౌత ధా
తుగిరీంద్రరీతి వెలయ । మారితాలక్తకసారాంఘ్రినఖరాజి సంజకాసినచుక్కచాలు బోల । నల
రునమృతంపు తెమ్మరల్ మ్రోగుచున్న । కముఁ వనవైరి సిద్ధంపుకళలసంగ । వసుధ శీతేంద్రసుసలిల ...
తలనంగ । నలిననలోచనలప్పుడా కొలను వెడలి ॥ ౧౬౭ ॥

సీ॥ వలిపంపుసునుమణుంగులు పూని తడియొత్తి లలితధౌతాంబరంబులు ధరించి । కస్తూరితో గూడఁగం
ధసారములంది కూర్పాసకంబులు తుదురుకొచి । వలితవివిధ విభూషణములు సవరించి కజ్జలతిల
కసంఘటన చేసి । చెక్కులమకరికాచిహ్నముల్ సమకూర్చి పడయుగంబుల ...గదియఁజేసి ।
మెలియామని పువ్వుదీగెచాలు లనఁగ । కలికిక్రొక్కారు మెఱుంగులఁ గమలనఁగ । సతులజన దేకమో
హనాకృతులు వెలయ । సతులు తసుతమ శుద్ధాంతసదనములను ॥ ౧౬౮ ॥

వ॥ చని తదనంతరంబ ॥ ౧౬౯ ॥

ఉ॥ కైరవబాంధవోదయము గన్గొని జిత్తము లందు నిద్దపుం । గోరికలంది నర్చనచకోరికలుల్లసిలంగ రాసు
రారినా । గారితురంగచారితమ యిందుగ కేలుగ్రహించు సమ్మోహనా । ...గిన్గొనుట
కై మది నువ్విళులూరుచుండఁగన్ ॥ ౧౭౦ ॥

గీ॥ అమ్మురారియు వారిఁ బదాలు వేల్పుబరిణయంబొటకాత్మలో వలంచి । సకలమాపన్నా త్సకశ్రేణి
సమ్మతింప । నయిన శుభలగ్న మొకటి నిర్ణయము చేసి ॥ ౧౭౧ ॥

వ॥ దేవకీవసుదేవాది గురుజనంబుల కెఱిఁగించి వారలనుమతింపం బట్టణాలంకారంబు గావింపం బనిచిన నవ్వరిజనంబుల ప్రేరణంబున ॥ ౧౭౨ ॥

సీ॥ ప్రతిదిక్తటంబులపర్యంతభూమిభాగములనిమ్నోన్నతత్వములుమాన్పి । ప్రతిచత్వరంబుల ధర్మభరాక్రాంత మరకతకదలికాతోరణములునిల్పి । ప్రతివీథులందునప్రతిమరత్నవినూత్న పల్లవతోరణపటలికూర్చి । ప్రతిసౌధములయందుభానుదీప్తులగప్పు కేతనశ్రేణికల్ గీలుకొలిపి । భూరజంబులఁగసన్నీరుచిలికి । ముత్తియపుచూర్ణములచేతమ్రుగ్గులిడియ । నల్పకౌశలమమరంగశిల్పకరులు । చెలువమగుదత్పురంబుగాఁ జేసినపుడు ॥ ౧౭౩ ॥

సీ॥ అనుగృహాంగణవినూతన కేతనశ్రేణి చిత్రవర్ణపటంబు చెలువుచూప । మహనీయబహువర్ణమణితోరణంబులు సకలభూషణవిశేషములుగాఁగ । మిన్నందుకొను కెంపుమేడలపైడాలు కొమరుసీమంతకుంకుమములుగాఁగ । కల్పితాగరుధూపగౌరవంబులతావి యంగరాగపుతావియై చెలంగ । ద్వారకాపురియను స్త్రీరత్నము క్రొత్త । పెండ్లికూతులలోనవశేదవృత్తి । వెలయుశృంగారమును ధరించె విస్మయంబు । వెన్నుబతిగాఁగమున్నగై కొన్నదయ్యె ॥ ౧౭౪ ॥

సీ॥ కడిఁదిచుక్కల తోడఁ గనుంబెనఁగనుమన స్వరుమాత్తికపుకాయమానమన్న । వివిధరూపపయోదవివరంబులుదియంపు విశ్వసింపదు కేతువితతియన్న । జ్యోత్స్నలతలెయంచుఁజూచి విస్రంభకారుల గారుకపులంపుమ్రుగ్గులన్న । మేరుపాదములెయిత్తయియునున్న వనిసత్య మనియెంచదనంబొయఁగునన్న । నసదృశోత్సవఘటనశయ్యాదనమదన । గురునియానతిగైకొనికుశలశిల్పి । కారకులానరించుపురియలంకారమహిమ । కౌతుకముమీరిచూపరుల్ గాంచునపుడు ॥ ౧౭౫ ॥

కం॥ అన్నగరాలంకృతినిది । పన్నగపతిశయనుడాత్మ పరిణయవిభవా । సన్నతచేతఃప్రసన్నతఁ । గన్నమనంబునవహించె గౌతుకభరముల్ ॥ ౧౭౬ ॥

వ॥ తదనంతరంబ ॥ ౧౭౭ ॥

చం॥ హరికిబదారువేలవను ధాధిపకన్యలరూపమాన్యలన్ । వరగుణరత్నధన్యలవివాహముసేయుచునున్నవారమీ । సురుచిరమైనయుత్సవము చూడగరాదగునంచురాముడి । ద్ధరనృపకోటికెల్లనును దారగణీ శుభలేఖలంపినన్ ॥ ౧౭౮ ॥

కం॥ చనుదెంచి రెల్లదిక్కులఁ । జననాథులు నిజసహాయ చతుర [illegible] నగంబు పేర్చువారిని । [illegible] నదంబుని వారిత ముగ నిరుపమరీతిన్ ॥ ౧౭౯ ॥

చం॥ తనతనుకాంతియంశమున ధాత్రిజనించిన రాజకన్యకన్ । వనరుహపత్రనేత్రుఁడు వి [illegible] గా [illegible] దముత్సవంబుగ । నైననతికౌతుకంబమర కూరిమిఁ [illegible] చ్చినవా [illegible] సంద్రమో । యనఁ [illegible] యన [illegible] త్సవ సమాగత రాజసమాజ మప్పురిన్ ॥ ౧౮౦ ॥

ఉ॥ ఎక్కడ వట్టి చాలునిపు డీక్రియ వచ్చిన రాజసంఘముల్ । [illegible] లేఖకరుల్ గను [illegible] చునుండ రెం । [illegible] క్కడ కృష్ణ పీట రచి [illegible] చిన [illegible] । [illegible] న్నది వా [illegible] దన్మహిమంబును తింపశక్యమె ॥ ౧౮౧ ॥

చం॥ ఉచితనివేశనంబులన పోత్తములన్ విడియించు యాదవా । [illegible] ముల్ [illegible] యింపఁగనోపరై రిత । ద్రచితనవోపహారము [illegible] నాథ [illegible] । [illegible] గణించుటకు నీరజసంభవుడైననోపునే ॥ ౧౮౨ ॥

గీ॥ వసుధఁగలరాజులందరు వచ్చినట్టి । నాటిమరునాఁడు మున్న [illegible] । [illegible] హూర్తమగుటదత్పరతయూఁద । [illegible] మొగసాలఁ దత్పురోహితులు గూడి ॥ ౧౮౩ ॥

గీ॥ క్రమముతోడఁబదాత్వేలకంజముఖుల । హారికిను ద్వాహ [illegible] నరింపనవాహమైన । [illegible] చ్చుచున్న వాలలిత చంద్ర । వదనలనలంకరింపంగ వలయునిపుడు ॥ ౧౮౪ ॥

సీ॥ పిలుపింపఁదగు పూర్ణకలశసంయుతపాణు లగువిప్రకులము ముత్తైదువలను । సంగ్రహింపఁగఁదగు సముచిత [illegible] ధనమైన మంగళద్రవ్యసమితి । కావింపగాఁదగు కల్యాణవేదికా గ్రము [illegible] ర్తశృంగారరచన । రావింపఁగాఁదగు దేవసన్నిభులైన మహిదేవవరుల [illegible] దులు । సరవిఁ బూజింపఁదగు కులాచారసరణి । దప్పకుండంగ గృహదేవతాగణంబు । ననుచు బలరాముఁ డనిల్చి యన్నిపనులు । దెలియఁగాఁ బల్కె చనివాసుదేవుఁగాంచి ॥ ౧౮౫ ॥

వ॥ ప్రత్యుద్ధానాభివందనంబులా యదునందను చేతగైకొని వివిధాశీర్వాదంబులొనరించి తదనంతరంబ ॥ ౧౮౬ ॥

సీ॥ కరిణమోచితకర్తవ్యసరణి యెల్ల । విశదముగ రామునితో విన్నవించినార । మన్నియునునాయి
తంబులొ మన్నవరను । సెలువుజగమ్మొహనాంగి సెప్పెనమిపుడ ॥ ౧౮౭ ॥

కం॥ అనివిన్నపమొనరించిన । వనజాక్షుండు సదరహాస వదనాంబుజుడై । యనుమతి సేయగ భూసు
రు । లనుపమసంభ్రమముతోడ నాజ్ఞాపించెన్ ॥ ౧౮౮ ॥

సీ॥ పుణ్యకాంతలువచ్చిరై పుణ్యసుమర । దీవనలుసేయుచును వసుదేవతనయుం । బోకొనుచువచ్చి
రత్నసందోహఖచిత । కనకపీఠోత్తమంబుపై నునిచిరంత ॥ ౧౮౯ ॥

ఉ॥ ముక్కెరకెంపుపల్కురుసు మోవినటింపగ, హారవల్లికల్ । చిక్కుపడంగ, క్రొంజెమరు చెక్కుల
జార, సురోజకుంభముల్ । నిక్కగ, తావియూర్పులుజ నింపగ, కొనుగడుల్ వణంకగా, । చక్కగ
నొక్కచంద్రముఖి చక్రికినంటెనుసుగంధతైలముల్ ॥ ౧౯౦ ॥

చం॥ అటకలిసించి, యంబితన ఖాంచలసీమలగ్రుచ్చిదువ్వి, ని । వ్వటిలుమదాలిజాలమును వారిమహా
ద్విపయంబువచ్చికా । గిటగదియించునట్లహరి కేశభరంబుకరద్వయంబులో । ఘటితముసేయు
చుంబిడిచె కామిని యొక్కతె నేర్పు మీరగన్ ॥ ౧౯౧ ॥

చం॥ కనకమనోజ్ఞకుంభముల గ్రాగినువాసితమైననీరుకాం । చనకలశంబుచేతనొక చంద్రనిభానన
యందియియ్యగా । తనభుజమూలకాంతులును దత్కలశద్యుతులుందడంబడన్ । కనకనిభాం
గిరొమార్తుజల కంబొనరించెమురాసురారికిన్ ॥ ౧౯౨ ॥

సీ॥ జిలుగువలిదంబుపయిగప్పి చెలువయొకతె । హరికిదడియొత్తె గ్రొత్తయొయ్యారమమర । నలరుట
లుగులుపయిగప్పియంతలోన । దర్పకుండొత్తైన త్తన్వి ధైర్యమహిమ ॥ ౧౯౩ ॥

సీ॥ కటికవెన్నెలవెదచల్లుపటయుగంబు । కుటిలకుంతలయొక్కతె కూర్మినొసగ । కటితటంబునశౌరి
యొక్కటిధరించి । ఘటితమొనరించెపలెవాటుగాగనొకటి ॥ ౧౯౪ ॥

సీ॥ చరణమునజన్మమందినసారతటిని । యూర్ధ్వవాహినియైమెరూపయుగముచేత । జనదుకాగిటం జే
ర్చినాగనగనయ్యె । నవసుధా తాంశుకద్వయంబటనిమేన ॥ ౧౯౫ ॥

గీ॥ సాంబ్రాణి ధూపంబు సంగ్రహించి । యతని తల వెంట్రుకలఁ దడి యార్చునొకతె । సివఁ డక్రొ
వ్వాడిగొల్లఁ జిక్కుడలఁ జేసి । వింత యొయ్యారముగ సిగ వేసెనొకతె ॥ ౧౯౬ ॥

గీ॥ కలికి యొక్కతె యదుకులతిలకమునకు । నలికతలమున మృగనాభితిలక మిడియె । మానసపతి
యొ స్తుగోపికామానహారి । మేనఁ జాటీరసార మింపునఁ బూసె ॥ ౧౯౭ ॥

గీ॥ కమలనాభుని వరాళి భాగంబునందు । రమణి యొక్కతె వాసగించె స్వర్ణమకుట । మదియు సద్భాగ్య
సంపదయోదాగ్రసీమఁ । దనరుచు నైరమదస్ఫూర్తి ననుకరించె ॥ ౧౯౮ ॥

గీ॥ మకరకేతనగురునకు సకియ యొకర్తు । మకరకుండలయుగళంబు మహిమఁ బదవె । కుంతిరా సుతపతికి
నుత్కంఠ వెలయ । కంఠమాలిక యొకర్తు కంఠమునఁ గూర్చె ॥ ౧౯౯ ॥

కం॥ మాయూర పింఛధరునకు । కేయూరము లొక్కయింతి గీల్కొనఁ జేసెన్ । శ్రీయలరఁ నొకముద్ది
య । మాయామర్త్యునకుఁ గూర్చె మణివలయంబుల్ ॥ ౨౦౦ ॥

గీ॥ అంగనామోహకరకోట్యనంగసుంద । రాంగుఁడై నట్టి యాయదుపుంగవునకు । సరసగతులు
చేసె దన్వంగి యొకతె । యంగుళులయందు రతనాల యుంగరములు ॥ ౨౦౧ ॥

కం॥ దర్పకగురుసన్నిధి మణి । దర్పణ మొకయింతి నిలిపెఁ దత్పరమతియై । నేర్పమరఁ దత్పదములు । ల
ర్పించె లతాంగి యొకతె హరిపాదములన్ ॥ ౨౦౨ ॥

వ॥ ఇక్కరణిం బరిణయావసరోచితంబుగా రచితంబైన యలంకారవిశేషంబుల నుధరించి యాయదు
వంశవతంసంబు నవపల్లవంబులచే నలంకృతంబులై సలిలపూర్ణంబులైన సువర్ణకలశంబులు ధ
రియించి వెనువెంటనడుచు ముత్తైదువల కల్యాణగీతంబులు, కల్యాణగీతంబుల ననుకరించిన చంచ
లచామరగ్రాహిణీపాణిపంకజ కంకణక్రేంకారంబులు క్రిందుపరచు భూసురచునం బొడముపుడమి
వేలుపుల బహువిధాశీర్వాదంబుల విరావంబులు, నాశీర్వాదంబుల విరావంబుల నలమి వెలువ
డు నమందంబులైన వందిబృందంబుల నానావిధస్తుతుల యతులగంభీరశబ్దంబులును, స్తుతిశబ్దంబు
లఁ గప్పి చొప్పడు మంగళోపకరణ సమానయనపరాయణ పురోహితప్రకరపరస్పర వచననిర్ఘో
షంబును, పురోహితప్రకరవచననిర్ఘోషంబులు బయలెక్కకుండ వెక్కసంబులగు తటియకల్యా

తమతమాశీస్సహస్రసందర్శన సత్వరాహంపూర్వికా సమాగతోర్వీరమణినికాయంబుల సంగడియు
నుప్పు కంచుకిజనహుంకారంబులు, కంచుకిజనహుంకార నినాదంబులం గొంచెపరచుచు బహువిధవా
ద్యనిస్వనంబులు, వాద్యనిస్వనంబులం దిరస్కరించు దేవదుందుభిసందోహంబుల యుత్తమధ్వా
నంబులు, నేకీభవింపుచుండ షోడశసహస్ర కన్యానికరంబులలో నగ్రగణ్యయైన యొకచంద్రవద
నయున్న యున్నతమణిసౌధంబు చెంత మరకతమణిస్తంభవిజృంభితంబును, విద్రుమోపరిదారువి
రాజమానంబును, నానావిధచిత్రపటాలంకృతంబునునై, ముత్తియంబుల మొత్తంబుల మేలుకట్లం
దనరు చుక్కల సుందరాకారమానంబు క్రిందనందంబైన కల్యాణవేదిక ప్రవేశించిన ॥ ౨౦౩ ॥

ఉ॥ అన్నృపకన్యలందరును నంతకమున్న సమున్నతోత్సవా । నూనవలిన్ వివాహ సమయోచితమైవిల
సిల్లు మంగళ । స్నానవిధానపూర్వకముగ సర్వవిభూషణవస్త్రమాల్యసం । తానముపూనియుం
డ్రప్రమదంబునం గొందరుపుణ్యభామినుల్ ॥ ౨౦౪ ॥

గీ॥ మెరుగుహానుండి మెరుగులమీరి కెంపు । మొలకజెచ్చువిధంబున లలితహావ్యామ । సదనమునకుం
డిశుభగీతసంయుతముగ । కన్యకదోకొనివచ్చిరాకారధన్య ॥ ౨౦౫ ॥

చం॥ సరసపురోహితప్రవర సమ్యగుదీరితవాక్యపద్ధతిన్ । హరియున్నృపాలకన్యయును నంతనసించిరి
కాంచనప్రభా । భరితవివాహపీఠమున భర్మధరోపరిభూతలంబునన్ । సురుచిరమేచకాభ్రము
ను సోగమెఱుంగునున్నవైఖరిన్ ॥ ౨౦౬ ॥

సీ॥ వేదవిదుడైనయట్టియావిప్రవర్యు । డంతపుణ్యాహవాచనంబాదిగాగ । సకలవైవాహికక్రియా
సరణి యెల్ల । జరిపెహుతవహుడచ్చోటసాక్షిగాగ ॥ ౨౦౭ ॥

ఉ॥ కౌతుకరీతిచేత శుభకంకణసూత్రముకన్నవైరిముం । జేతధరించెవాన్నృపతిశేఖరకన్యలనందరన్
శచీ । యాతలగాగఁ జేయుటకు నుచితదీక్షవహించిలోకవి । ఖ్యాతిగ చేతకంకణముగట్టిన ధా
తప్రమోదమందగన్ ॥ ౨౦౮ ॥

ఉ॥ ఫుల్లసరోజలోచనుడు భూసురసమ్మతిచేతనంటగన్ । పల్లవపాణిపాణిఁ దనపాణిగ్రహించికనంగ
నద్యోదా । నెల్లజగంబులున్ గెలుచు నిచ్చమదిన్ విలసిల్లెనుల్లస । త్పల్లవఖడ్గధారియగుభావజు
వైఖరిధిక్కరింపుచున్ ॥ ౨౦౯ ॥

గీ॥ ప్రబలనైతేయ విజయహర్షమున మీఱి । యబలయును సొంపుగాఁ గల్యాణగుణము। హరిపదాధీన వృత్తిఁ గన్నట్టివారి । కబ్బుఁ జేయబ్బుఁ గంబు కల్యాణగుణము ॥ ౨౧౦ ॥

గీ॥ మందరాచలధరుని చేమానవతికి । మానవతి చేసె మురదైత్యమర్దనునకు । నుచితశుభమంత్రపఠన సంయుతముగాఁగ । నంత తలఁబ్రాలు వోయించె నవనిసుతుఁడు ॥ ౨౧౧ ॥

సీ॥ శిరసుపై కబరికాభరఘనాఘనసమున్నతము లావడఁగ గంధగమునఁ గ । మోముపై పలుదకెమ్మోవిమాధురియను గంగ వచ్చినసుధాకణములనఁగ । సురముపై మిపుల పెల్కాలికిచిత్తమున నుస్నేహముసాటిన సుందరసముల నఁగ । నడుగులపై నఖరాము లేఁదుల పొందు గలుపవచ్చిన చుక్కలను గఁగ । మూఁపరులఁ గెల్లఁ గౌస్తుభస్ఫూర్తి యొసఁగ । నపుడు సృపకన్యపై భూసురానుశాస । నమున గోపవధూమనోనాథుఁ డిడిన । క్రొత్తజిగి మీఱు తలఁబ్రాలముత్తియములు ॥ ౨౧౨ ॥

గీ॥ అంచితాజ్యాదిహవ్యసమర్పణమున । నగ్ని నారాధనము చేసె నంతఁ జక్రి । యపనిమును గానలో ద్రిమ్మింగినట్టి నాఁటి । కలకయంతయుఁ దొలఁగింపఁ దలఁచినట్లు ॥ ౨౧౩ ॥

గీ॥ లలితధర్మంబుచే మీఱి లాజహోమ । కలనఁ గ్రోధాగ్ని మునుదన్నుఁ గన్నయట్టి । లలితధర్మంబుచే మీఱి లాజహోమ । కలనఁ జేసె నగ్నిఁ దనిపె నాకంసవైరి ॥ ౨౧౪ ॥

గీ॥ తనదుప్రభ గూడి మేరుప్రదక్షిణంబు । సలుపు కవిలీల నిజపత్నీసంయుతముగ । నంత నొనరించె ముదితాంతరంగుఁ డగుచు । దానవారాతి యగ్నిప్రదక్షిణంబు ॥ ౨౧౫ ॥

చం॥ ఉపలము ద్రొక్కఁ జేయఁగ తలోదరిపాదము శౌరి యంటుచో । నపగతమందపాతకముల నొయ్యన పత్నులు పల్కి రత్తఱిం । గుపితమనస్కయైన దితియొ కోమలి వందన మాచరించెదా । యిపుడని యొ దూర్వవాలుండనుచు నెంతయు నుంబరిహాసనైపుణిన్ ॥ ౨౧౬ ॥

ఉ॥ అక్షతపుణ్యగణ్య వసుధామరవైదికమంత్రపూతభ । వ్యాక్షతముల్ ధరించిన నవాంబుదవేణికిఁ జక్రపాణికిం । లక్షితసంభ్రమోన్నతి నెలంగుచుఁ గానుక లిచ్చి రంతస । ర్వక్షితినాథశేఖరులు రత్ననవాంబరభూషణావళుల్ ॥ ౨౧౭ ॥

గీ॥ హరియువారికివేర్వేరయహారరత్న । దీప్తసౌవర్ణభూషణాదికములొసగి । విదితనిజరాజ్యములు
గానవిల్వవిడిన । చందమోయనిమదివారుసంశయింప ॥ ౨౧౮ ॥

గీ॥ అడుగువారికెల్లనయ్యవసరమున । నిచ్చెనొలదిగనిష్టార్థమిచ్చెశౌరి । యడుగువారికిమున్నర
త్నాకరాప్తి । యొసగినవదాన్యునకునిదియొక్కయరుదె ॥ ౨౧౯ ॥

చం॥ కడుసుడిలేనియర్థులను కంజవిలోచనుడిచ్చునట్టిసం । దడిబడికొన్నిరత్నములు తద్ధనదానపయో
ధిపూరంబుచేఁ । బడిగడలింబ్రవేశముగ భాసురరత్నసమృద్ధిదానికిం । బొడమినునాఁటనుండియు
ను భూరిజగజ్జనగీయమానమై ॥ ౨౨౦ ॥

సీ॥ చల్లగాఁజల్లగావెల్లుమీఱినగంధ వాసినొప్పదిన్నెలై పడినచోట్లు । శ్రేయగాఁ శ్రేయగావిమలపా
టీర సంతానంబుబలురొంపులైనచోట్లు । చిలుకగాచిలుకగాబలితంపుపన్నీరు జారికాలువలు
గాఁబారుచోట్లు । పువ్వుగారువ్వగాపువ్వుదండలు కొండలంతేసిగుట్టలైనట్టిచోట్లు । నయ్యెన
య్యెడనగరంబునన్నిదెసల । పరిణయోత్సవదర్శనాదరసమాగ । తాఖిలజనాళికినిహాళియాద
వాను । చసులుగావించునుపచారసముదయమున ॥ ౨౨౧ ॥

చం॥ ఒకయుపకంజిమేడఁదగ నొక్కతలోదరిఁబెండ్లియాడియా । వికచసరోజనేత్రుడటు వేగమెయింకఁ
బరాఖువేలక । న్యకలవివాహమాత్రమును నంగనుగొందమటంచుచాలను । త్సుకులయిభూన
భశ్చరులుచూచుచునుండగవిస్మయంబుగన్ ॥ ౨౨౨ ॥

సీ॥ శ్రుతిపారగతపురోహితముఖోదిత మంత్రమధురరావములన్నిమందిరముల । సరసచిరంటికాసం
దోహకల్యాణ గీతంబులన్నినికేతనముల । పణవడిండిమశంఖపటహాదివాద్యని ర్హ్రాదంబులన్నిగృ
హాంతరముల । గాఢసమ్మదయుతప్రోషవందిస్తోత్ర కోలాహలములన్నియాలయముల । హెచ్చు
వేడుకగానుకల్ దెచ్చుధరణి । విభులసందడులన్నినివేశములను । గలుగనక్కన్యకలనెల్లఁగౌతు
తుకమున । నన్నిమూర్తులహరిపెండ్లియాడెనపుడు ॥ ౨౨౩ ॥

సీ॥ లెక్కింపనలవియేయిక్కడనివ్వాళి పళ్లెరంబులుపూనుపద్మముఖుల । నెన్నగాఁదరముగాదెయిచట
నాశీర్వాద పూరితముఖులైనభూమిసురుల । సంఖ్యసేయనుకింతశక్యమేయిచ్చోట వరలునానా

రూపవాద్యధరుల | గణుతింపఁ దప్పునేకడఁగయి యెయ్యెడఁ బిఁ యమలిచ్చియదుపుంగవానుజలు | నీగృహముకన్న నాయింట, నాగృహంబు | కన్న నీయింట నైఁ బట్టులన్నపుడు | రోక్తమంబులవారి వివాహోత్సవంబు | మించెనని యెంచిరమరులు మింటనపుడు ॥ ౨౨౪ ॥

ఉ॥ అంతము కాంతకుండొక శుభావహమౌ సమయంబునందునఁ | గాంతలతోడఁ గూడి వనజాయత కేలిసుఖంబు చెచంద్రముఁ | గాంతశిలావిశేషపరికల్పితకేలిగృహాంతరంబులన్ | సంతతకాంతిమీరు సుమశయ్యలనందరకన్నిమూర్తులై ॥ ౨౨౫ ॥

గీ॥ అన్నెహోత్సవమునందునందు ముద్దు | గోమరుమీరఁ బ్రేమకోమరుమిగుల | మగని చేతనయుపుగువలకీలి | నొనరఁగలికి విన్నపాల్కొన్ని ॥ ౨౨౬ ॥

చం॥ ఒకపికవాణి చెంతఁ జెలులొయ్యనఁ జీరిసుగంధమాలికా | ళికమణిభూషణాదులను సొంపుదలిర్ప నలంకరింపనా | సకియనువారియింగితపుఁ బండమెటింగికెలంగెనున్నను | న్నకనమటనుబ్బిసిబ్బితియనంగునితోడ పెనంగులాడఁగన్ ॥ ౨౨౭ ॥

సీ॥ నెలరాలపనుల వెన్నెలమేలుగన్నయీ సొగసుగోడఁ జూడఁ జూతమనుచు | మణిగేహములందు మధురోక్తిఁ బల్కునీ శుకపోతములరీతిఁ జూతమనుచు | నవరంజితయైనగుంజలనీగృహపదేవ సుందరాగారముల్ చూతమనుచు | కుతుకంబునిం చునీరోప్తచిత్రరుపులఁ జూపట్టు సుదతులఁ జూతమనుచు | హరికిఁ బట్టైనయట్టియాదరికి నొయ్యఁ | జొచ్చి చెలికత్తియలయింగితజ్ఞరింగ | మగిడిచనఁజూచి వినగెంగంబంబులూది | యలిగెందగునా నలిఁ డిపోఁ జంద్రాస్యవేమొ కతె ॥ ౨౨౮ ॥

గీ॥ కెంపుటోవరిమేల్ పవడంపుగడప | దాటుతరిలజ్జనదిమోలెదారసిలగ | నూరకుండినదాటింపను విదను కతె | దిట్టమదనుండుతూపులఁ దెప్పగట్టి ॥ ౨౨౯ ॥

చం॥ మరునిగుడుండవాకతన మాధవనీవుసమస్తభంగులా | సురతవిశేషమర్మముల చొప్పెఱుంగుట చెప్పనేలయీ | నరవరకన్యముగ్ధకరుణా మతినేలుమటంచు బల్కునుం | బసులమునుంగుచే నొకతె తామరసేక్షణ నానయానగన్ ॥ ౨౩౦ ॥

గీ॥ వెలదులొక్కొకనెపముచే వెలువడంగ | చతురతరశిల్పిచాతుర్యసరణిచేత | ఘనకవాటాగ్రళముతానఘటితమైన | సండడిలె నాత్మలోనొక్క సుందరాంగి ॥ ౨౩౧ ॥

చ॥ కినుకవళాక్షియొత్తు తనుగంసవికోధికినప్పగించినం । భ్రమనునంగాంతలాకొక్కక సెపంబున వెల్వడనంతవారిపై । బొమముడిగూర్చికొంచనపు బొమ్మమరుంగునడాగియుండెనా । రనుణుని ధైర్యమెల్ల వలరాజునకుండగఁ జూరయిచ్చుచున్ ॥ ౨౩౨ ॥

సీ॥ పలుకవేటికినీవు పలుకపంజరములో చిలుకపైకొనసున్న చింత నేమొ । చూడవేటికి దేరిచూడఁ బానుపుమల్లి యలుకల్వలౌనన్న కలక నేమొ । చూపవేటికి మోముచూపపైందవశిలా జగతినీ రగునన్న శంక నేమొ । నాయవేటికి సిజ్జనాయనా మెదనున్న రమయిల్లు నసువిచారమున నేమొ । యేలయతివేల లజ్జ యీవేళ చిగురు । వాలుగలవాలుమగనిచేఁ జాలవశమె । ముదితయనిపల్కి హరిబ్రమోల మోము వంచి । నేలవ్రాయుచు నెయుండె నెలఁతయొకతె ॥ ౨౩౩ ॥

చ॥ కపురపువేటి దెమ్మనినఁ గైకొనిమొక్కలెయందియియ్యగా । నిపుణత చేతఁ గేలొడిసి నీరజనాభుడు సెజ్జ జేర్చుచో । నపరిమితప్రభావళిత నవ్వలి మోమునరించె వేణియన్ । విపులశిలీముఖోత్కరము విష్ణునిపైఁ గవియించువైఖరిన్ ॥ ౨౩౪ ॥

సీ॥ అమృతదానచణుండ వౌటనాకివ్వాని యమృతమేలయటంచు నధరమీవె । మీనమూర్తిగా ననానేత్రమీనయుగ్మాళి యేలని చూపులడరనీవో । యెద జంద్రుగనుటనావదనేందుబింబంబు గనగనేలని మోముగనగనీవో । యలఘుశైలోద్ధారిపగుటనాకుచశైల ఘటనయేలని చక్కగాగనీవో । యనుచుఁ జతురోక్తి చేనాడనాడ ప్రౌఢ । గాక ప్రీత్యాతిశయసమాక్రాంతమైన । కాంత రొక్కతెపతికి నేకాంతజగతి । నొక్కమాటయు నునాడ కూరకుండె ॥ ౨౩౫ ॥

సీ॥ పలకరించిన మూకభావము నూనుటెగాని యధరచాలన మొకింతైన లేక । మొగమెత్తినను కనుల్ మూయుచుండుటె కాని కలికిచూపుల చేతనలుముకొనక । ముద్దుచెక్కిలులంసములగప్పుటయె కాని చుంబనంబొనరింపఁ జోటునీక । పూపచన్నులగరంబుల చేర్పుటయె గాని వరహస్తసాంగత్యవాంఛ యిడక । యున్న యొకకన్నియలమిన్న చిన్నలెన్న । నన్నలినలోచనునియంతరంగజగతి । నెదుగుననురాగలతజిగురెత్తఁజేయ । చెలువుమీరిన యామని చెయ్వులయ్యె ॥ ౨౩౬ ॥

ఉ॥ తారురహస్యయోగమున దంపతులేమనుకొన్న విన్నకీ । కీరములేగునంత నెఱుగించుఁ జమీపె అపూర్వబోండ్లకుం । వేరొకమాట చెప్పెదను నీకని యొక్కతె కణ్ణ జేరముం । జేరి కపోలచుంబనము చేసె మురారి మరుండు మెచ్చగన్ ॥ ౨౩౭ ॥

సీ॥ హారముక్తాపరీతాపదేశంబుచే గొదవపాలిండ్లపై గోరు మోపి । తాంబూలకబళప్రదానార్థ తవ ముచే మోవి తేనియలానిముదముప్పాని । పత్రకస్తూరికాపఠనమశాశావ్యాజ మునఁ గపోలముల చుంబన మొనర్చి । యుపశయహస్తన్యాసమునుదుంభమునమున్న సగముజారినసీవిసడలఁజేసి । మొక్కకలకంఠిమదిలోననుబ్బుచున్న । నిబ్బరపుసిబ్బితికతాలనిలువలేక । సొమ్మసిలియున్న దీనప్రసూనశరునిఁ । దిరుగసుజ్జీవితునిజేసెమురహరుండు ॥ ౨౩౮ ॥

ఉ॥ ఒక్కలతాంగిఁ జేరి మధురోక్తులుగొన్ని వచించిముంగుగల్ । చక్కగదువ్వి మోవిరస సారము గైకొనమెచ్చియచ్చెనూ । మక్కువచూపియుంగలత మాటికికౌగిటజేర్చిలజ్జయుం । దక్కవచేసిదెల్పెసుమథ స్వరహాస్యపుయోగమంతయున్ ॥ ౨౩౯ ॥

సీ॥ బలితంపు విస్వగంబమునీడయెదవాసి వెలికి రానినియగ్గలపుసిగ్గు । కరముంచితిగిచినఁగడుఁ బెనంగు టగాని కానుపట్టగనీనిదానిపెంపు । నథరాధరాశ నొయ్యనజాయగ్రోక్కన వచనంబుద్రిప్పునవార్యలజ్జ । బహుయత్నములసిగ్గుబన్నపరింపఁగఁజేయ నాభిముఖ్యముమాన్పనట్టిబ్రీడ । సడలఁగాఁ జేసియొకశరచ్చంద్రబింబ । వదనకునుసేర్పు వెలయంగ వదనమదన । గురు[illegible]గారవంబు[illegible]మశరుని । యోగముపదేశమొనరించెనుత్సహించి ॥ ౨౪౦ ॥

సీ॥ మృదుకపోలములందు నెదవుప్రకాశమటచేఁ జిత్తంబుగతిగెడుచేష్టదెలిసి । మొలకచన్నులంబుట్టుపులకజాలములచే నతనుబాణములసాంద్రతయెఱింగి । లలితాంగవల్లికాకలితచంచలతచే ధైర్యంబుగదలెడిదారియరసి । సముదితాంగస్తంభసరణంబుచేస్వాంతసంగతపారవశ్యంబు[illegible]ంచి । ఆయదుపరుండుమఱియునాయాయిబాహ్య । లక్షణంబులభావపరీక్షజేసి । ఆదిరతికేళిఘనసమ్మదాంబురాశి । నొక్కనృపకన్యతోఁగూడిదేలలానె ॥ ౨౪౧ ॥

ఉ॥ అమ్మురవైరియీశరణి నంగనలంబదియారువేలనె । య్యమ్మలనంగనేక సమయమ్మునసవ్వుసనోజకేళిదో । గమ్మననైనయుత్తమ సుఖంబువహింపఁగఁజేసెసర్వలో । కమ్ములుదానదుహరి కల్లవెయిట్టివిచిత్రకృత్యముల్ ॥ ౨౪౨ ॥

సీ॥ దినదినంబొకవింతతీరుగాఁబతిఁజేరి చూడనేర్చిరివాడిచూపుగముల । ధవుడాసపడునింగితమెఱింగి తమయంతమొనసియానేర్చిరిమోవితేనె । ప్రియుడుకౌగిటఁజేర్పప్రేమాతిశయముచే నెదు

రొ_త్తగా నేర్చి రెద నెఱింగి । కలరవ ప్రాదితమంజుకలరవ ప్రౌఢిచే బలుక నేర్చిరిభ_క్తభావమెఱిగి । వ
రనిగతిఁగింప నేర్చిరివల్లభాయి । తంబు మొదలై నసుకలతంత్రములయందు । న_త్తలిరుబోణులా త్తే
శుచి_త్తవృ_త్తి । జిట్టిగొనఁజొచ్చిరంతంతదిట్టలగుచు ॥ ౨౮౩ ॥

గీ॥ అయదుద్వహుఁడిరీతినవిరతంబు । నోలలాడుచుసౌఖ్యపయోధిలోన । ద్వారకాహ్వయపట్ట
ణో_త్తమమునందు । నద్భుతంబైనయానందమందుచుండె ॥ ౨౮౪ ॥

మ॥ ఫణిరాడ్వ్యాపఘణి_త్తరాగలతికా ప్రత్యగ్రసేకక్రియా । చణనవ్యామృతసారపూరిత కటాక్షశ్రే
ణింబిత్ప్రసా । రణలీలాపరిలబ్ధసైభవ యూత్ర్బహ్మేంద్రముఖ్యామర । ప్రణుతారాధనిజప్రసా
దమహిమా భక్తావనై కోద్యమా ॥ ౨౮౫ ॥

కం॥ నిలలాటప్పాదయద్దైత్య । స్ఫటికగిరిద్రాణప్రసన్నముఖేందు । స్ఫుటకాంతిచంద్రికాంచ । చ
టులాలకనికర విజితసమరభ్రమరా ॥ ౨౮౬ ॥

పంచచామరము.

చారువినయాఢ్యపరిచారకానుచస్త్రీ । వారివృతచంద్రధరవామతనుహారీ । గౌరిబలసైరిపురక
ల్పతరువాటీ । భూరికుసుమప్రకరపూజితనిజాంఘ్రీ ॥ ౨౮౭ ॥

గద్య॥ ఇది శ్రీజయవాటికా కనకదుర్గామహాదేవి ప్రసాదలబ్ధ నిరర్గళకవితాచమత్కార, మాధవవర్మ
వంశాలంకార, శ్రీమన్మహామండలేశ్వర, మహీమండలరాయ, మన్నెసులుతాను, శ్రీపూసపాటి
గోపాలకృష్ణరాయ పుత్ర,వసిష్ఠగోత్రపవిత్ర, నిశ్శంకవితరణ క్రీడాసంతోషితాశేష విద్వత్కవి
జాల, తమ్మభూపాల ప్రణీతంబైన శ్రీకృష్ణవిజయంబను మహాప్రబంధంబునందు పంచమాశ్వాస
మను శ్రీ శివాభ్యాంనమః శ్రీ శ్రీ శ్రీ ॥ ౨౮౮ ॥

సంపూర్ణము.